సాహితీ గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం  : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 357, పేజీలు : 12 వెల : 6.50


వేయర్ ఎన్నికపై సుప్రీం కోర్టుకు ఆప్

ఛత్తీస్‌గఢ్‌లో నిరుద్యోగులకు భృతి

5లో



గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి, రాష్ట్రపతి దౌప్రది ముర్ము, ప్రధాని మోడీ, రక్షణమంత్రి రాజన్‌నాథ్ సింగ్ తదితరులు

## కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

2లో

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్‌ఫతా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు

# అభివృద్ధి బాటలో గ్రామాలు

రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం అమలు

వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.1.82లక్షల కోట్లు పంపిణీ

అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం

ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం

గణతంత్ర వేడుకల్లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

గృహ నిర్మాణం, పాఠశాల విద్య, సచివాలయ శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు



గురువారు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కేవలం 43 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. అన్ని రంగాల్లో సంక్షేమం సమతుల్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు.సమగ్ర భూమి సంరక్షణ సర్వే మంచి ఫలితాలను ఇస్తోందన్నారు.పారదర్శక పాలనా విధానాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిన సంక్షేమ ఫలాల ఫలితాలు పేద ప్రజలతో పాటు అందరికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు.ప్రతి ఒక్క లబ్ధిదారుడు సంక్షేమపథకాలు అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రం అన్ని వర్గాలు అభివృద్ధికి కార్యాచరణను చేపట్టిందన్నారు. గడప,గడపకు కార్యక్రమం ద్వారా నవరత్నాలు అమలు తీరు నేరుగా పర్య వేక్షిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరికి లబ్దిని కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలన్నింటిలో 95శాతం అమలు చేసింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సుస్థిరంగా జరుగుతుందన్నారు,రాష్ట్ర వ్యవసాయరంగంలో దేశంలోనే అ గ్రగామిగా నిలిచిందన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 74వ గణతంత్ర ఉత్స వాలను రాష్ట్రప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వ హించింది. ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు

>>2



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న జనసేనాని పవన్

## వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు:పవన్

జాతీయ పతాకావిష్కరణ అనంతరం కార్యకర్తలతో సమావేశం

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ దురుద్దేశ్యంతో రాష్ట్రాన్ని విడగొట్టాలని చూస్తే నాకంటే తీవ్రవాదిని మీరు చూసి ఉండరని జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పదవులు కాపాడుకోవడం కోసం రాష్ట్రాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తే తోలుతీసి విరగ్గొడతానని అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని పవన్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆవేశంగా మాట్లా

>>2




## భారత్ బయోటెక్ చుక్కల మందు ఇన్‌కొవాక్ విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 26:** కొవిడ్ నివారణకు భారత్ బయోటెక్ తయారు చేసిన నాసికా టీకా ఇన్‌కొవాక్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర శాస్త్రసాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. ముక్కుద్వారా వేసే ఈ చుక్కల మందును వాషింగ్టన్ యూనివర్సిటీ

>>2

## 'యువగళం' విజయవంతం కావాలి



గురువారం ఆలయ క్యూలైన్‌లో వస్తున్న లోకేశ్

తిరుమలేశుని ప్రార్థించిన నారా లోకేశ్

సాంప్రదాయ దుస్తుల్లో స్వామివారి దర్శనం

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులను అధ్యయం చేస్తూ, రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా చేపడుతున్న 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు టిడిపి జాతీయకార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర 400 రోజులు 4వేల కిలోమీటర్లు సాగుతుందన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నానన్నారు. గురువారం ఉదయం తెలుగుదేశంపార్టీ నాయకులు చిన్న రాజప్ప, బిటెక్ రవి, అనగాని

>>2












గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక శకటంలో పర్యటిస్తున్న హరిచందన్, గవర్నర్‌కు స్వాగతం చెబుతున్న సీఎం జగన్, ప్రసంగ పాఠాన్ని శ్రద్ధగా చదువుతున్న సీఎం జగన్

# అభివృద్ధి బాటలో గ్రామాలు

>> అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది. తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సీఎం జగన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్, ఇతర ఉన్నతాధికారులు రేవు ముత్యాలరాజు, శంకర బాత్రాబాగి, జిల్లా కలెక్టరు ఢిల్లీరావు. విజయవాడ పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా. ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులతో కలిసి ఘన సా ్వగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. గవర్నర్ బిశ్వభూషణ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు. ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు. జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత ్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, విద్యా రంగం, సాంఘిక సంక్షేమం, వైద్యఆరోగ్యశాఖ, కోవిడ్ నియంత్రణ, గృహనిర్మాణం, నవరత్నాలు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ, గ్రామ/ వార్డుసచివాలయ వ్యవస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన, మహిళా, శిశు సంక్షేమశాఖ, పరిశ్రమలు, విద్యాశాఖ, ఆరోగ ్యశాఖ, గృహనిర్మాణ శాఖ, సమృద్ధికర వనరులు, పరిశ్రమల అభివృద్ధికి చోదకాలు, అటవిశాఖ, సత్ఫలితాలను ఇస్తున్న పలు అభివృద్ధి అంశాలతో కూడిన వివిధశాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. ప్రత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరెడ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అం దుతున్నాయన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నేరవేరుస్తున్నామన్నారు. డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ.1.82లక్షల కోట్లుకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటి వరకు్ల రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు, రూ.3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార ్బర్‌ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది మా సిద్ధాంతమనా ్నరు. ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం కొందరు ఉద్దే ్దశపూర్వకంగా సున్నిత పరిస్థితులను సృష్టించినప్పుడు, తక్షణం స్పందించి పరిస్థితులను చక్కదిద్దుతున్నామనా ్నరు. రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ళ పట్టాల కార్యక్రమం 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడుతలో15లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామనా ్నరు. ప్రతి నెలా ఒకటో తేదినే అరు ్వలందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు, రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామర్నారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విద్యను భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా

జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలు స్తొందన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు, తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా1 నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు.

విద్యాశాఖ శకటం



ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇప్పటి వరకు రూ.34,619 కోట్లు వ్యయం చేసిందన్నారు. మనబడి నాడు, నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు.

రాష్ట్రం పెట్టుబడిదారులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు. భారత రాజ్యాంగకర్త డా. బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు కాబోతుందన్నారు. ఇక్కడ వారి స్మారక ఉద్యానం కుడా వస్తుందన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా, జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ, పెన్షన్‌కానుక, కంటివెలుగు, నాడు, నేడు, వైఎస్సాఆర్ చేయూత, ఆసరా, మత్స్యకార భరోసా, వైఎస్సాఆర్ బీమా. జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం

మనబడి., నాడు, నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, 55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్‌ను ఇస్తున్నామన్నారు. రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా, ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. 7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారుభావనపురం, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి, దర్యాప్తు చేసి, శిక్షను విధించడం జరుగుతుందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు. బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. విభిన్నజాతులు, భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు. పటిష్టమైన రాజ్యాంగం, తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు. ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను, హక్కులను, స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజ్జనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తొందన్నారు. వైఎస్సాఆర్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సాఆర్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. హైదారాబాద్, బెంగుళూరు, చైన్నయిలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 3.2 కోట్ల నిర్ధారణ పరీక్షలు చేసిందన్నారు. రాష్ట్రంలోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. పడకలు, ఐసీయూ సౌకర్యం, ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. జనవరి21 నాటికి 100శాతం మొదటి డోస్ వ్యాక్సిన్ పూర్తి అయ్యింది. 15- 18 ఏళ్ళ వయస్సు ఉన్నవారికి 93శాతం హమీలను నెరవేరా ్చమన్నారు. వ్యవసాయరంగంలో అనుహ్య అభివృద్ధి చేసామని, ధాన్యం కొనుగోళ్ళు చేపట్టామని తెలిపారు. భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించమన్నారు. 104,108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పెన్షనుర్లు సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దాదాపు 64లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు.

గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు, ఉద్యోగులకు, పోలీసులకు, ఇతర శాఖ అధికారులకు గవర్నర్ హరిచందన్ సత్కరించారు. ఈ ఉత్సవాల్లో శాసనమండలి స్పీకరు మోసేరాజు, శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ ,ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు, రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో గృహనిర్మాణశాఖ, పాఠశాల విద్యాశాఖ, సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

# వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు : పవన్

>> డారు. కులాలను, ప్రాంతాలను విభజించి లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కోనసీమలో కులకుంపట్లు రగల్చుతున్నారని ఆయన అన్నారు. స్వంత మంత్రి విశ్వరూప్ ఇంటిని తగులబెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూశారని ఆయన అన్నారు. తగులబెట్టిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇప్పటివరకు కోనసీమలో పర్యటించలేదని, బాధితుడైన విశ్వరూప్‌ను ఎందుకు పరామర్శించలేదని పవన్ ప్రశ్నించారు. ప్రధాన మంత్రిని కలిసినప్పుడు తిరుమల వెంకటేశ్వరుడి విగ్రహాలు ప్రసాదాలు ఇస్తున్నారని. ఈసారి తాను ప్రధానిని కలిసినప్పుడే రాష్ట్రంలో హిందూ దేవాలయాలను కూల్చుతున్న విషయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఒక కులంతోనే పాలన సాగుతుందని అధికార పార్టీకి చెందిన మహిళా నేత ప్రకటిస్తే ముఖ్యమంత్రి ఖండించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. తన పార్టీలో ఎవరైనా కులాలకు సంబంధించి ప్రకటనలు చేస్తే తాను ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. యువతలో మార్పు రావాలని, కులాలకు అతీతంగా ముందుకు వచ్చి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ యువత స్ఫూర్తి ఆంధ్రా యువతలో రావాలని ఆయన అన్నారు. తాను ప్రచారరథం వారాహిని కొనుగోలు చేస్తే ఆంధ్రరాష్ట్రంలో తిరగనివ్వమని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు తాను అదేవాహనంలో పర్యటిస్తున్నానని ఏం చేస్తారో చూస్తానని ఆయన అన్నారు. దమ్ముంటే తనతో పెట్టుకోవాలని అప్పుడే తన తడాఖా చూపిస్తానని అన్నారు. వైసీపీ నాయకుడికి ఉన్నది అణగారిన కులాలపై ఆధిపత్యం, అహంకారం మాత్రమే, ఎస్సీ ఎస్టీ నిధులు మళ్లింపు దీనికి ఉదాహరణ అని పవన్ అన్నారు. యువతకు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకోసం జనసేన పార్టీ రాజకీయ వ్యూహాలు ఉంటాయని, అవి కేవలం అభివృద్ధికి మాత్రమే పరిమితం అయి ఉంటాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం జీవితాతం కూలీగా పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి కావాలని పార్టీని పెట్టలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు. జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# 'యువగళం' విజయవంతం కావాలి

>> సత్యప్రసాద్, రామకృష్ణ, ఎంఎస్‌రాజు, రవిచంద్రయాదవ్, అమిలినేని మధు, అనిత, ఎం. సుగుణమ్మ, నరసింహయాదవ్, వట్టికుంట శంకరనారాయణ, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులుతో కలసి పట్టుపంచ, తెల్లనిచొక్క, కండువా ధరించి నారాలోకేశ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంతమ్ 1 క్యూకాంప్లెక్స్ద్వారా సామాన్యభక్తుల తరహాలోనే ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనంతరం ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన లోకేశ్ భక్తులకు రెండు చేతులెత్తి దన్నం పెడుతూ అభివాదం చేశారు. అక్కడ నుంచి జిఎంఆర్ విశ్రాంతి గృహం చేరుకున్నారు. కొంతసమయం విశ్రాంతి తీసుకుని తిరుమలలోని కర్నాటకసత్రాల్లో జరిగిన మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు కుమారుడు భరత్ వివాహానికి హాజరయ్యారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తిరుమల నుంచి కుప్పంకు రోడ్డుమార్గంలో పయనమయ్యారు. పోలీసుయంత్రాంం తిరుమలలో లోకేశ్ పర్యటనలో సాధారణ భద్రత కల్పించారు. తిరుమలలో లోకేశ్‌కు రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరా మయ్యశ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.



**ప్రత్యేక ఆకర్షణగా లోకేష్ చిత్రపటం:** తిరుమల పర్యటనలో భాగంగా యువగళంకు ముందు జాతీయకార్యదర్శి నారాలోకేశ్‌కు తిరుపతి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్పొరేటర్ ఆర్‌సి ముని కృష్ణ, సదాశివం, ఊట్లసురేంద్రనాయుడు లోకేశ్ ప్రతిమతో అద్దుచేసిన పటాన్ని బహుకరించారు. ఇది ఆయనను ఎంతగానో ఆకట్టుకుంది.

# భారత్ బయోటెక్ చుక్కలమందు ఇన్‌కొవాక్ విడుదల

>> సెయింట్ లూయిస్ సహకారంతో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసింది. కరోనాకు ఇది ప్రపంచంలోనే తొలి నాసికా టీకా. 18 ఏళ్ల దాటిన వారికి దీన్ని రెండు ప్రాథమిక డోసులుగా, బూస్టర్ డోసుగాను వినియోగించవచ్చు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల తదితరులు పాల్గొన్నారు. ఇన్‌కొవాక్ ఇప్పటికే కొవిన్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రైవేట్‌కు ఒక డోసు ధర రూ.800 కాగా, ప్రభుత్వాలకు రూ.325కు అందించనున్నట్లు భారత్ బయోటెక్ ఇటీవల వెల్లడించింది. ఈ వారం నుంచే ఈ టీకా మార్కెట్లో అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఇన్‌కొవాక్ వల్ల టీకా ఇవ్వడం, రవాణా, నిల్వ ఎంతో సులువవుతుంది. ఈ టీకాను అధికంగా ఉత్పత్తి చేసే అవకాశమూ ఉంటుంది. తద్వారా మహమ్మారిపై పోరాటానికి మరొక పదునైన అస్త్రం లభించినట్లయింది అని డాక్టర్ కృష్ణ ఎల్ల గత వెల్లడించిన విషయం తెలిసిందే.



ఇన్‌కొవాక్ చుక్కల మందును విడుదల చేస్తున్న కేంద్రమంత్రులు మన్సుక్ మాండవీయ, జితేంద్ర, సంస్థ చైర్మన్ కృష్ణా ఎల్లా, జెఎండి సుచిత్ర ఎల్లా

# కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశ రాజధాని ఢిల్లీలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో మొదటిసారి నిర్వహించిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆవిష్కరించారు. సైనిక దళాల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసీ హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఆర్మీకి చెందిన త్రివిధ దళాలు కవాతు నిర్వహించాయి. ఈజిప్ట్ నుంచి వచ్చిన 120మంది సైనికుల ప్రత్యేక బృందం కూడా కవాతులో పాల్గొన్నది. ఉదయం పదిన్నరకు విజయ్‌చౌక్ వద్ద మొదలైన కవాతు ఎర్రకోట వరకూ సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే కవాతుకు ముందు ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ విజిటర్స్ బుక్‌లో సందేశాన్ని నమోదు చేశారు. వేడుకల కోసం ప్రధాని ప్రత్యేక వస్త్రధారణతో వచ్చారు. తెల్లని కుర్తా, ప్యాంట్, నల్లని కోటు, తలపై రాజస్థానీ తలపాగా ధరించారు. ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఓ ప్రత్యేకత ఉంది. ఆత్మనిర్భర్ కింద పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ ట్యాంకులను ఈ వేడుకలో ప్రదర్శించారు. కర్తవ్యపథ్ పరేడ్‌లో భారత వైమానిక దళం, నౌకాదళం శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

861 బ్రహ్మోస్ రెజిమెంట్ ఈ కవాతులో పాల్గొన్నది. అర్జున్ ట్యాంకులు, నాగ్ క్షిపణులు, కె..9 వజ్ర టి ట్యాంకులు, 64 అసాల్ట్ ఇంజినీర్ రెజిమెంట్‌కు చెందిన 10 మీటర్ల షార్ట్ స్పాన్ బ్రిడ్జి వాహనాలు, అమృత్‌సర్ ఎయిర్ ఫీల్డ్‌కు చెందిన ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బిఎంపి..2 వాహనాలను ఈ వేడుకల్లో ప్రదర్శించారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వారికి అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ



గణతంత్ర వేడుకల్లో బైక్ ర్యాలీ





గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ శకటం

## వారం - వర్జ్యం

**27-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
షష్ఠి మ.03-14; రేవతి రా.12-22
వర్జ్యం మ.12-42 ల 02-16
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ యోగం.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది. వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు లాభం.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. శుభ వర్తమానం అందుకుంటారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. చిరు వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఫిబ్రవరిలో ఎస్ఎస్ఎల్వి రాకెట్ ప్రయోగం

### కనీసం 10 ప్రయోగాలు
### 20కి పైగా వివిధ పరీక్షలు
### ఏడాది మొత్తం గగన్‌యాన్ పరిశోధనలే
### షార్ డైరెక్టర్ అర్ముగం రాజరాజన్



షార్‌లో మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ రాజరాజన్, గోపీకృష్ణ

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 2023లో షార్ కేంద్రంగా ఎన్నో విభిన్న ప్రయోగాలు, పరీక్షలు, పరిశోధనలు నిర్వహిస్తుందని షార్ డైరెక్టర్ అర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీహరికోటలోని భాస్కర అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నామన్నారు. గత ఏడాది ఆగస్టులో జరిగిన ఎస్ఎస్ఎల్వి డి-1 ప్రయోగం వైఫల్యం చెం దడంతో అందుకు గల కారణాలను అన్వేషించి మళ్లీ ఈ తరహా రాకెట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. 2023 మొత్తం ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించిన ముందస్తు పరీక్షలు, పరిశోధనలు షార్‌లోనే జరుగుతాయని రాజరాజన్ చెప్పారు. 2022లో వివిధ రాకెట్లకు సంబంధించి 9 ఘన ఇంధన బూస్టర్ పరీక్షలు షార్‌లో విజయవంతంగా నిర్వహించామన్నారు. 2023 లోపు ఈ ఒరవడి కొనసాగుతుందని, ఇందులో ఎక్కువగా గగన్‌యాన్‌కు సంబంధించి పరీక్షలు ఉంటాయని చెప్పారు. మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం కూడా 2023లోనే జరిగే అవకాశం ఉందన్నారు. అన్నీ అనుకూలిస్తే వచ్చే ఏడాది ఆఖరు నుండి మానవ సహిత గగన్‌యాన్‌ను షార్ నుంచి జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

2023లో ఎస్ఎస్ఎల్వితో పాటు ఐదు పిఎస్ఎల్వీలు, రెండు జిఎస్ఎల్వి ఎఫ్2 రాకెట్లు, మరో రెండు ఎల్వి ఎం-3 భారీ రాకెట్లు శ్రీహరికోట నుంచి జరుపుతున్నట్లు షార్ డైరెక్టర్ వివరించారు. ప్రస్తుతం మొదటి, రెండవ ప్రయోగ వేదికలతో పాటు సరికొత్తగా రాకెట్ అను సంధాన భవనాల వంటివి అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రాకెట్ నిర్మాణ దశలు జరిగే ప్రాంతాలు అందు బాటులోకి వచ్చిన కారణంగా భవిష్యత్ ప్రయోగాలు చకచకా జరుపుకునే అవకాశం దొరికిందన్నారు. పిఎస్ఎల్వి రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సూర్య పరిశోధనల కోసం షార్ నుంచి ప్రయోగిస్తామని, చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఎల్విఎం-3 రాకెట్ ద్వారా ప్రయోగిస్తామన్నారు. ఇవి కాకుండా నావిగేషన్ సేవల కోసం మన స్వదేశీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా షార్ నుంచి ప్రయోగించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే విభిన్న తరహా రాకెట్ల ప్రయోగించడానికి అనుకూల కేంద్రంగా షార్ విస్తరించిందని, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు మంజూరు కానున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు రాకెట్ల ప్రయోగం వంటివి 2022లో సాధించిన గొప్ప పరిణామంగా ఆయన చెప్పారు. ఎంఎస్‌జి గ్రూప్ డైరెక్టర్ వి.గోపీకృష్ణ, రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీజె జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## అట్టడుగు వర్గాలకు న్యాయ సేవలో ప్రాధాన్యం

### హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరికీ న్యాయం అందించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 74వ గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా వర్గాలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజన్-2047తో ప్రణాళిక బద్ధంగా ప్రయాణం సాగించాలి పేదరికం, అసమానతలు లేని సమాజం సాధించడం లక్ష్యం కావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే ప్రపంచంలో అత్యున్నత స్థాయికి భారత్ చేరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడే విజన్-2047 సిద్ధం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం ద్వారా భారత్ ప్రపంచంలోని అగ్రదేశాల్లో 1 లేదా 2వ స్థానాలకు చేరుతుందని వివరించారు. ఐటీ విప్లవాన్ని అవకాశంగా మార్చుకోవడం ద్వారా తెలుగువారు ప్రపంచస్థాయిలో ఉత్తమ విజయాలు సాధించారని గుర్తుచేశారు. 2029నాటికి ఏపిని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా మార్చేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రణాళికాబద్ధంగా పనిచేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వం విధ్వంసాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధ, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనతో రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోలేకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్యానించారు. తొలుత ఉండవల్లి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# వైభవంగా ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** సద్గురు శ్రీకందుకూరి శివానంద భగవాన్ల ఆనందవన ఆశ్రమంలో కొలువు తీరిన ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామివారి చేతుల మీదుగా గురువారం మహాకుంభాభిషేక మహోత్సవం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల, హోమ పూర్ణాహుతులతో శాస్త్రోక్తంగా శోభాయమానం అయ్యింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పూజాది కార్యక్రమాలను నిర్వర్తించి భక్తులకు దివ్యసందేశం ఇచ్చారు. విశాఖపట్నం సమీపంలోని భీమ్లిలోని ఆనందవనం ఆ శ్రమంలో జరిగిన ఈవేడుకకు పలురాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని బలుసుపాడు శ్రీగురుధామ్, పరిసర ప్రాంత గ్రామాల గురుకుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఈవేడుకకు తరలివెళ్ళారు. వేడుకల్లో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, సద్గురు మానసపుత్రులు గెంటేల వెంకటరమణ సద్గురు శిష్యునిగా భక్తుల హృదయాలను హత్తుకునే రీతిలో సభలో ప్రసంగించారు. కుంభరాశిలో శనిభగవానుడు, జ్ఞాన కారకుడు గురుడు బలంగావున్నారని నేడు మహాలక్ష్మి వారికి కుంభాభిషేకం నిర్వహించటం ద్వారా ఈతి బాధలు, ఆర్థిక సంబంధిత సమస్యలు తొలుగుతాయని, సద్గురు కటాక్షంలో శుభం కలుగుతుందన్నారు. సద్గురు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు రాఘవేంద్ర రావు, సత్యవతి, రాధాకుమారి, జయశ్రీ, ఎల్‌వి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ప్రభాకర్, సుబ్బారావు, గోపాలరెడ్డి, గోపీచంద్, రామయ్య అనేకమంది భక్త సభ్యులందరిని ప్రస్తావిస్తూ సద్గురు మూర్తికి సేవలు అందించిన ధన్యులని పేర్కొంటూ నమస్కరించారు. పేదలకు సేవచెయ్యటం సద్గురు మూర్తికి ఎంతో ఇష్టమైన విషయమని అలాగే కంచి మహాస్వామి శంకర విజయేంద్రసరస్వతి స్వామి వారు కూడా సమాజానికి ఏవిధంగా సేవ చెయ్యాలనే తపన పడుతుంటారన్నారు. కరుణా మూర్తులుగా వారి జీవన గమనం అంతా ప్రజా సంక్షేమ దృష్టితో కూడుకున్నదన్నారు. ఆర్థిక సంపదేకాదు హార్థిక సంపద కూడా అందరికి అందించాలని సద్గురు మూర్తి తపన పడుతుండేవారని, సంస్కృతి మరింతగా విస్తరించే రీతిలో వారి ప్రతికదలిక ఉండేదన్నారు. ధర్మమూర్తుల దర్శనం, స్పర్శనం, స్మరణం కూడా మోక్షదాయకమన్నారు. ఈతిబాధల నుండి తొలుత మోక్షం పొందాలని, కేవలం ధన సంపద కాకుం డా జ్ఞాన సంపద కావాలనేది వారి ఆకాంక్షగా విశదీకరించారు. ఆర్థిక సంపదే కాదు ఆధ్యాత్మిక సంపద కూడా దక్షిణ భారతదేశంలో విస్తరించాలనే వారి సంకల్పం మహోన్నతమైనదన్నారు. అందరి హృదయాల్లో ఈమహాత్ములను నిలుపుకోవటం, వారి బోధను ఆచరించటం కూడా కుంభాభిషేకమన్నారు.


ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవంలో కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామి. ప్రసంగిస్తున్న వెంకటరమణ



## సీఎం జగన్‌కు సిరివెన్నెల కుటుంబం కృతజ్ఞత

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర గీత రచయిత దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబం సభ్యులు సీఎం జగన్‌ను ఆయన నివాస గృహంలో కలుసుకున్నారు. సిరివెన్నెల చికిత్సకు అయిన మొత్తం వైద్య ఖర్చును ఏపీ ప్రభుత్వం భరించింది. ఇందుకు కృతజ్ఞతగా ఆయన కుటుంబ సభ్యులు సీఎం జగన్‌ను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్టణంలో ఇంటి స్థలాన్ని మంజూరు చేసినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సిరివెన్నెల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. తన తండ్రిగారితో సిరివెన్నెల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సిరివెన్నల సతీమణి పద్మావతి, కుమారులు యోగేశ్వరశర్మ, రాజా, కుమార్తె శ్రీలలితాదేవి సోదరుడు సీఎస్ శాస్త్రి ఉన్నారు.


జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్

## నవరత్నాల అమలులో కమిషనర్ సేవలు భేష్: కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల అమలులో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి. బాలాజినాయక్ అత్యుత్తమ సేవలందించి నిరుపేదలకు సహకరించినందుకు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి ఉత్తమ సేవా అవార్డును అందించారు. శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలో ముఖ్యమంత్రి అమలు చేసిన నవరత్నాల అమలుకు సంబంధించి కమిషనర్ బాలాజి నాయక్ చొరవ తీసుకున్నారు. ప్రతి ఇంటికి నవరత్నాల్లో లబ్ధి పొందే నిరుపేదలకు సహకరించారు. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించటంలో కీలకంగా వ్యవహరించారు. ప్రతి ఒక్కరికి గూడు సదుపాయంతో పాటు పెన్షన్లు అందని అర్హులకు గుర్తించి సహకారం అందించారు. ఈ మేరకు గురువారం అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్‌ను మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ వెంకటర మణారెడ్డి ద్వారా కమిషనర్‌తో పాటు కమ్యూనిటి ఆర్గనైజన్ శ్రీమతి అజీజ్‌కు అవార్డు లబించగా మున్సిపల్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వరరావు, డిఇఇ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మధుసూధన్, వెంకటరమణారెడ్డి ఆర్ఓ నారాయణ రెడ్డి, ఆర్ఐలు రవి కాంత్, బాలంచంద్ర, శ్రీనివాసులు తదితరులు సత్కరించి అభినందించారు.


గంగలకుర్రు అగ్రహారంలో సంబరాలు చేసుకుంటున్న శివకేశవ యూత్ సభ్యులు

### ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్‌లో 'ఏకాదశ రుద్రుల ప్రభ' శకటం ప్రదర్శన

## కోనసీమలో హర్షాతిరేకాలు,సంబరాలు

**అంబాజీపేట,జనవరి 26,ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన 74వ జాతీయ గణతంత్ర దినోత్సవంలో ఏపీ రాష్ట్ర శకటంగా జగ్గన్నతోట ఏకాదశరుద్రుల ప్రభల శకటంను ముందుగా ప్రదర్శనలో వచ్చిన దృశ్యాన్ని టీవీలలో చూసిన కోనసీమవాసులు హర్షాతిరేకం వ్యక్తం చేసారు. దేశంపైనా, భగవంతునిపైనా భక్తిని చాటుకుంటూ గౌరవ సూచికంగా కూర్చున్నవారు లేచి నిలబడి ఆనందం, భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్టతను ఢిల్లీ వరకూ చేరేందుకు ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం 'శివ కేశవ యూత్' సభ్యుల ఆద్వర్యంలో స్వగ్రామంలో సంబరాలు చేసుకున్నారు. గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి వారి రుద్రప్రభను అలంకరించే ప్రదేశంలో మిఠాయిలు పంచిపెట్టి, బాణాసంచాను కాల్చారు. ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్ఠతను గుర్తించిన భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, దేశ ప్రధాని నరేంద్రమోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్ర ప్రభుత్వానికి, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి శివకేశవ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శకటం రూపకల్పనకు కోనసీమలో పర్యటించి, ఏకాదశరుద్రులను దర్శించి, ప్రభల తయారీ విదానంను ఆమూలాగ్రం మెళుకువలను తెలుసుకుని, ప్రభ తయారి సామాగ్రిని సేకరించి, శకటం రూపకల్పనలో కీలకపాత్ర వహించిన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్‌కుమార్, ఛీఫ్ ఆర్ట్ డిమానుస్ట్రేషన్ ఘంటా మధు, సంబందిత అధికారులకు, సిబ్బందికి, శకటంను రూపొందించిన కళాకారులకు శివకేశవ యూత్ సభ్యులు, ఏకాదశ రుద్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# టిటిడి తీరుపై టిడిపి నేతల ఆగ్రహం

### వైకుంఠం కంపార్టుమెంట్‌లో 45నిమిషాలు
### లోకేష్‌ను కూర్చోబెట్టడంపై మండిపాటు
### ప్రొటోకాల్ మరిచారంటూ అసహనం



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శన సమయంలో టిటిడి అధికారులు ప్రోటోకాల్ కూడా మరిచారని, భద్రత ఉన్న నాయకుడికి కల్పించాల్సిన కనీసం దర్శన నిబంధనలు కూడా టిటిడి అధికారులు పాటించకుండా, ఏకంగా 45నిమిషాలుపాటు వైకుంఠమ్ 1 కంపార్టుమెంట్‌లో కూర్చోబెట్టి నిరీక్షింపజేశారని మండిపడ్డారు. అక్కడ నుంచి బయటకు పంపిన తరువాత కూడా క్యూలైన్‌లోంచి ఆలయంలోనికి చేరుకోవడానికి మరో 25నిమిషాలు సమయం పట్టిందని ,టిటిడి తీరుపై పలువురు టిడిపి నేతలు అసహనం,ఆగ్రహం వ్యక్తం చేశారు. 27(నేటి)వతేదీ నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర సందర్భంగా ముందుగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం నారా లోకేష్ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం ఉద యం పలువురు పార్టీ నాయకులతో కలసి విఐపి బ్రేక్ దర్శనాలకు అను మతి తీసుకుని టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాష్ట్ర పార్టీ నాయకులతో బాటు తిరు పతికి చెందిన పలువురు పార్టీ నాయకులు కూడా విచ్చేశారు. అందరినీ టిటిడి అధికారులు గురువారం ఉదయం 6.30గంటలకు ఆలయానికి చేరుకోవాలని సమాచారం అందించారు. ఆ సమాచారంతో లోకేష్‌తో బాటు పార్టీ నాయకులు టిటిడి సాంప్రదాయాన్ని పాటిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించారు. ఎమ్మెల్సీగా ఆయనకు ప్రోటోకాల్ ప్రాధాన్యతనివ్వాలని, అంతేగాక అత్యంత భద్రత ఉన్న నాయకుడు కూడా కావడంతో ఆలయంలోనికి వైకుంఠమ్ క్యూలైన్లద్వారా నేరుగా అనుమతించాల్సి ఉందని టిడిపి నేతలు పేర్కొన్నారు. అయితే లోకేష్ వెంకన్న దర్శనంలో వైసిపి నేతలు చీఫ్‌ట్రిక్స్ ప్లే చేసి, టిటిడి అధికారులపై ఒత్తిడి చేసి, కంపార్టుమెంట్‌లో 45నిమిషాలు కూర్చోబెట్టారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనమని బిటెక్ రవి విమర్శించారు. ఓటమి భయంతోనే నారా లోకేష్ పాదయాత్రపై వైసిపి విమర్శలు చేసి, లేనిపోని ఆంక్షలు పెడుతోందని అన్నారు. దీనిపై టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది టిటిడి అధికారులకు మంచిదికాదని, ప్రోటోకాల్ ఉన్న నాయకుడికి ఇలా చేయడం తగదని అసహనం చెందారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్‌డే ఉత్సవాలు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద గణతంత్ర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానినరేంద్రమోడీ నేతృత్వంలో దేశం ఎంతో ప్రగతిని సాధించిందన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధిచేసే దిశలో కేంద్రం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తమ ప్రభుత్వహయంలో పేదలకు అందిన ప్రయోజనం మరేప్పుడు జరుగలేదన్నారు. పలువురు బిజెపిరాష్ట్ర, జిల్లా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్‌జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

## ధార్మిక దివ్యక్షేత్రంలో 74వ గణతంత్ర దినోత్సవ ం

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** ధార్మిక దివ్యక్షేత్రం, పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 74వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది. వాడ వాడల్లో మువ్వనెల జెండా రెప రెప లాడింది. దేవాలయం, మసీదులు, చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ఇఓ విజెసాగంబాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్‌జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబెద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి ఖాజీ మున్నా, మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్, మహాబూబ్‌బాషా, హాఫీజే ఖుర్ ఆన్ ఉస్మాన్, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం, నాసిర్, ఇస్మాయిల్, షాహి తదితరుల సారధ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు. మసీదు ఎదురుగా మువ్వనెల జెండాల పందిరి వేసారు. కాగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద బిజెపి నాయకుడు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. భరతమాత పటానికి పుష్పాంజలి సమర్పించారు. ఔషధ తనిఖీ అధికారి కార్యాలయంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రుతు సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమాలను డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షుతు నంద నరసింహులు పాల్గొన్నారు. కాగా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసారు. సిబ్బంది పాల్గొన్నారు.




గవర్నర్ బిశ్వభూషణ్, సిఎం జగన్,జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎట్‌ది హోం కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ, రాజ్‌భవన్‌లో సీఎం జగన్‌తో పివి సింధు

# రాజభవన్‌లో ఎట్‌హోమ్ కార్యక్రమం

### హాజరైన సిఎం జగన్,చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, షట్లర్ పివి సింధు

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర న్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సీఎం జగన్‌తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార, తేనీటి విందును ఇచ్చారు. గురువారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నర్ దంపతులు బిశ్వభూషణ్, సుప్రవలు సాధారంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, మంత్రి, జోగిరమేష్,, వైకాంగ్రెస్ ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్‌మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్ గౌతమ్ సవాంగ్, సమాచారశాఖ కమీషనర్ టి.విజయకుమార్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార, అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు కీలకంగా ఒలంపిక్, ప్రపంచ బాడ్మింటిన్ పతకాల విజేత పీపీ సింధు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను, చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కొద్ది సేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందుకు హాజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకు వచ్చి పలుకరించారు.. అనంతరం సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్‌హోమ్ కార్యక్రమం జాతీయగీతాలాపనతోనే ముగిసింది.

ఎట్ హోమ్‌లో సీఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ. జనసేన, బిజెపి, వామపక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు ఎవ్వరు రాలేదు. ఈ పర్యాయం కార్యక్రమంలో కొందరు ఉన్నతాధికారులు రాలేదు.

## నరెడ్కో చొరవతో జీవో నెంబర్ 145 రద్దు

### ఊపిరి పీల్చుకున్న రియల్ ఎస్టేట్ రంగం

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చొరవతో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసేటువంటి ప్రైవేటు డెవలపర్స్ విధిగా అదనపు ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వవలసినదిగా గతంలో వచ్చినటువంటి జోవో 145ను ప్రభుత్వం కొత్త జీవో నెంబర్ 13 ద్వారా రద్దు చేయడం ఎంతో హర్షణీయం. ఈ జీవో అమలులో ఉన్న సమయంలో ఐదు శాతం ఉచితంగా ప్రభుత్వానికి ఇవ్వవలసినటువంటి నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 100 లేఅవుట్‌లకు అనుమతి మంజూరు జారీ చేసే విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథార్టీలో గడిచిన 2022 సంవత్సరాలలో కేవలం 9 లేఅవుట్లు అనుమతులకు పరిమితమైనటువంటి ఇబ్బందులను సబ్ రిజిస్టర్ ఆఫీస్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పడిపోతున్నటువంటి ఆదాయాన్ని దృష్టిలోకి తీసుకొని ఈ అన్ని విషయాలపై నరెడ్కో ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన రిపోర్ట తయారుచేయడం జరిగింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నరెడ్కో రాష్ట్ర కార్యవర్గం సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పురపాలక శాఖా మంత్రి ఆదిమూలం సురేష్, పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ వై.లక్ష్మీ, డిటిసిపి ముఖ్యలు విద్యుల్లతకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఆ విన్నపాన్ని సహృదయంతో మన్నించి సదరు జీవోను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

వార్త

సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# స్థానిక భాషల్లోనే తీర్పులు

భారతీయ భాషల్లోనే తీర్పులను అందుబాటులో ఉంచే సేవలకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ గురువారం గణతంత్ర దినోత్సవం నాడు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎలక్ట్రానిక్ సుప్రీంకోర్టు రిపోర్టులు (ఈఎస్‌సీఆర్) ప్రాజెక్టు గురువారం నుండి మొదలవుతుందని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం షెడ్యూల్ భాషల్లో తీర్పుల అనువాద ప్రతులను అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో గుర్తించిన అన్ని ప్రాంతీయ భాషల్లోనూ సుప్రీంకోర్టు తీర్పును అనువదించే కార్యక్రమం కొనసాగుతుందని కూడా ఆయన వెల్లడించారు. ఈఎస్‌సీఆర్ ప్రాజెక్టులో భాగంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ప్రస్తుతం ముప్పైనాలుగువేల తీర్పులు ఉన్నాయని ఇంగ్లీష్‌తోపాటు కోరుకున్నభాషలో అనువాద ప్రతులు కూడా లభించే విధంగా ఏర్పాటు చేసినట్లు సిజెఐ వివరించారు. అంతే కాదు కక్షిదారుల సౌకర్యార్థం అనువాద ప్రతులను అప్‌లోడ్ చేసే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. స్థానిక భాషల్లోనే దేశ సర్వోన్నతన్యాయ స్థానం తీర్పులను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో మేలు జరుగుతుందనే దాంట్లో సందేహం లేదు. ప్రస్తుతం న్యాయస్థానాలు వెలువరిస్తున్న తీర్పులు అన్నీ ఇంగ్లీష్‌లోనే ఉంటున్నాయి. ఆ తీర్పులు సామాన్యులు ముఖ్యంగా గ్రామీణులకు ఏమాత్రం అర్థమయ్యే అవకాశాలు లేకుండాపోతున్నాయి. ఎక్కడ లోపం జరిగింది? తీర్పు తమకు వ్యతిరేకంగా ఎందుకు వచ్చిందో తెలుసుకో లేని అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో వారు మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తున్నది. స్థానిక భాషల్లో తీర్పులు వస్తే ఒకటి, రెండుసార్లు చదివి అవగాహన చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక న్యాయస్థానాల నుంచి వెలువడే తీర్పులే కాదు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలపై జరిగే ఉత్తరప్రత్యుత్తరాలన్నీ స్థానిక భాషల్లోనే జరగాలనే నిర్ణయం ఏనాడో జరిగినా అది కాగితాలకే పరిమితమైపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 1964 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. అన్ని స్థాయిల్లోనూ తెలుగు అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. ఐదు దశాబ్దాలు దాటినా నేటికీ తెలుగు అధికారభాషగా అమలు కావడంలేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో చేస్తున్నామని మరొకపక్క గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు కూడా చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారభాషా సంఘాలను కూడా ఏర్పాటు చేశారు. ఆ సంఘాలకు నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం రాష్ట్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. తెలుగు భాష అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం సామాన్యులను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో జరిగే ప్రతి వంద హత్యల్లో అప్పట్లో ఆరున్నర శాతం కేసుల్లోనే శిక్షపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (చార్జ్‌షీట్) పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే అనే వాస్తవం ఆ సర్వేలో వెలుగుచూసింది. ఆ చార్జ్‌షీట్‌లలో అనేక పొరపాట్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇందుకు అసలైన కారణాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన, అధ్యయనం 'అప్పా' చేసింది. దాదాపు నాలుగువేల మందికిపైగా కిందిస్థాయి ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించారు. దాదాపు యేటా లక్షాయాభైవేలకుపైగా ఎఫ్ఐఆర్ నమోదు అవుతున్న తరుణంలో ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో ఆ అభియోగపత్రాలు తయారు చేయిస్తున్నారు. బాధితులు చెప్పున్న విషయాలను ఆంగ్లంలో తర్జుమా చేయడంలో ముఖ్య అంశాలను సమగ్రంగా ప్రస్తావించలేకపోతున్నారు. బాధితుల్లో తొంభైశాతంపైగా ఆంగ్ల భాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులు టైపిస్టులు కూడా హత్య కేసులకు ఒక నమూనా, అత్యాచారాలకు ఒక నమూనా, దోపిడీలకు మరో నమూనా ఇలా ఒక్కో నమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లు మార్చి చార్జ్‌షీట్ తయారు చేస్తున్నారే తప్ప కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలు అందులో పొందుపర్చలేకపోతున్నారు. కోర్టు ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగిన దానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడా ఉండడంతో బాధితులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నో కేసులు వీగిపోయాయి. ఇది కేవలం ఇంగ్లీష్‌లో అవసరం మేరకు ప్రావీణ్యం లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టం. ఇప్పుడు కంప్యూటర్లు వచ్చిన తర్వాత ఈ పేర్లు మార్చే కార్యక్రమం మరింత సులువుగా మారిపోయింది. పొరుగునున్న మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కిందిస్థాయి అధికారులందరూ తమ ఉత్తరప్రత్యుత్తరాలను స్థానిక భాషల్లోనే జరుపుతున్నారు. ఒక్క పోలీసు శాఖకే సంబంధించి కాదు. అన్నీ ప్రభుత్వ శాఖల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారు అవుతారు. ఆంగ్లమే కాదు మరో భాష నేర్చుకోవడంలో తప్పు లేదు. కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగును అమలు చేయాలి. ఆ కోణంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్ర తాంబూలం ఇచ్చి ప్రజలను ఇబ్బందిపాలు చేయడం మాత్రం క్షమించరాని నేరం.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### అర్హులకు మాత్రమే నిరుద్యోగ భృతి

తెలంగాణలో నిరుద్యోగులకు వరంలా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల ఖాళీలభర్తీ కోసం నోటిఫికేషన్లను వరుసగా విడుదల చేస్తున్నారు. మరిన్నినోటిఫికేషన్లు రాబోతున్నాయని ప్రకటనలు వస్తున్నాయి. ఇదే సందర్భంలో నిరుద్యోగ భృతిని కూడా నిరుద్యోగ అభ్యర్థులకు వెంటనే అందించే కార్యక్రమం ప్రారంభించాలి. టిఆర్ఎస్ ప్రభుత్వంగతఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని వాగ్దానం చేసి నాలుగేళ్లు దాటింది. నిరుద్యోగులు భృతి కోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు. మరో పదినెలల్లో తెలంగాణలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇకనైనా లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న భృతి అందించి వారినిఆర్థికంగా ఆదుకోవాలి. చాలా మంది నిరుద్యోగులుఅరకొర వేతనాలతో ప్రైవేట్‌విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారు. కనుక ప్రస్తుతం ఉద్యోగాల ప్రకటనల రాత పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మాత్రమే నిరుద్యోగ భృతికి అర్హులుగా నిర్ణయించి అమలు చేయాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాల

### సెల్‌ఫోన్‌తో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడ, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమాన విధించకపోవడం అలాగే రోడ్ల మీదనడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇతర దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-ఎస్. రామారావు, శ్రీకాకుళం జిల్లా

### పకడ్బందీగా టీచర్ల పదోన్నతులు

తెలంగాణ ప్రభుత్వం ఏడున్నర ఏళ్ల తర్వాతనైనా టీచర్ల పదోన్నతులు చేపట్టడంసంతోషం. ఈసారి ప్రభుత్వంటీచర్ల పదోన్నతులను ఎలాంటి అవకతవకలు జరగకుండా పక్కాగా నిబంధనలురూపొందించి అమలు చేయాలి. ఇంతకుముందు ఎవరైతే ప్రమోషన్‌ను నిరాకరించారోవారిని ప్రమోషన్‌ల జాబితా నుంచి తొలగించాలి. గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టుల సీనియారిటీ జాబితాను మార్కులు, ర్యాంకులు కాకుండా జాయినింగ్ తేదీని ప్రామాణికంగా తీసుకొని రూపొందిస్తున్నారు. ఇది అశాస్త్రీయమే కాక ప్రతిభగల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌ను నిరాకరించడమే అవుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన గడవులో చేరిన డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ స్కూల్ అసిస్టెంట్‌లందరినీ మార్కులు, ర్యాంకులు, పుట్టినతేదీ, జాయినింగ్ తేదీ వీటి ప్రాధాన్యత క్రమంలో సీనియారిటీ జాబితాలు రూపొందించాలి. అప్పుడు అందరికీ న్యాయం జరుగుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిల్లా

### భారీ ప్రకటనలు అవసరమా?

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో ఖాళీలభర్తీ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం దినపత్రికల్లో ఓ భారీ ప్రకటన ఇచ్చారు. ఇందుకో కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు అవుతుంది. ఇలా అనవసర ప్రకటనలకు గతమూడు సంవత్సరాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు! అదే విషయం సమాచార శాఖ ద్వారా ప్రసార మాధ్యమాల తెలియపరిస్తే వాళ్లే వార్త రూపంలో ప్రచురిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ నిత్య ప్రక్రియ. అందుకు ప్రత్యేకంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదు. వైద్యఆరోగ్యశాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఆ వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతారు? మరి ఆ కుటుంబాలు ఎలా బతకాలి? ఇలా వృధాగా ఖర్చుపెట్టే డబ్బు వారి వేతనాల చెల్లింపులకు వినియోగించవచ్చు కదా?

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

-ఎన్.శివరాం, నెల్లూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వర్గ సిద్ధాంతం..కృష్ణార్పణం!

**సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ ఆర్థిక వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవల్యూషన్ కేంద్రంఏర్పాటు చేయనున్నారు. ఆ వేదిక ఎండి జెర్గన్స్, తెలంగాణ జీవశాస్త్రాల శాఖ డైరెక్టర్ శక్తినాగప్ప ఇటీవల దావోస్‌లో తెలంగాణ ఐటి- పరిశ్రమల శాఖమంత్రి కెటిఆర్ సమక్షంలో ఈ మేరకు ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇలాంటి కేంద్రాలు ఇప్పటికే ప్రపంచంలో 17చోట్ల పనిచేస్తున్నాయి. ఆరోగ్య పరిరక్షణపై జీవశాస్త్రాల అధ్యయనాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసరాతో పరిశోధనలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో ఈ కేంద్రం అధ్యయనం-పరిశోధన శ్వాసగా పనిచేయనున్నది. ఇటు ఐటిరంగం, లాజిస్టిక్స్, అటు ఫార్మా రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడుల వరద హైదరాబాద్‌ను ముంచెత్తుతోంది. దేశీయ-విదేశీ పెట్టుబడులు భారీ ఎత్తున రావడమంటే అది ఆర్థిక ప్రగతికి చిహ్నమని అందరికి తెలుసు. సరికొత్త టెక్నాలజీతో, కృత్రిమ మేథ ఆసరాతో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్న వర్తమానంలో మరోవైపు మావోయిస్టులు కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ మావోయిస్టు పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ సౌత్ ఏసియా (కంపోసా)ను మళ్లీ తెరమీదకు తెచ్చారు. ఈసారి అమృత్ అనే కామ్రేడ్ పార్టీ తరపున సమన్వయ కర్తగా ఉంటారని కొంతకాలం క్రితం ఆ పార్టీ ప్రకటించింది. గతంలో ఈ పాత్రను కొంతకాలం కోబడ్‌గాంధీ, చెరుకూరి రాజకుమార్ అలియాస్ ఆజాద్, ముప్పాల లక్ష్మణరావు తదితరులు నిర్వహించారు. తాజాగా అమృత్ (అజ్ఞాత వ్యక్తి) రంగంలోకి వచ్చారు. ఒకప్పుడు ఫిలిప్పీన్స్, నేపాల్, మలేషియా మరికొన్ని దేశాల్లో మావోయిస్టులు క్రియాశీలంగా ఉన్నప్పుడు పరస్పర సహాయ-సహకారం సంఘీభావం కోసం ఈ వేదికకు శ్రీకారం చుట్టినా ఆశించినంత ఫలితమేమీ కనిపించలేదు. పొరుగున ఉన్న నేపాల్‌లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రచండ మావో మార్గం వీడి అధికార పీఠమెక్కారు. ఫిలిప్పీన్స్‌లో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన జోస్ మేరియా సిసాన్ ఇటీవల మరణించాడు. అక్కడి పీపుల్స్ ఆర్మీ పూర్తిగా పలచబడింది. కాంబోడియా, కొలంబియా సంగతి సరేసరి. లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా ఎటుచూసినా మావోవాదులు పూర్తిగా చతికిలబడ్డారు. చేతులెత్తేశారు. ఆ దృశ్యం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల్ని సిద్ధాంత మత్తులో పడి అంచనా వేయడంలో మావోయిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. వారి వ్యూహం, ఎత్తుగడలు ఈ విషయాన్ని తెలియచేస్తోంది. ఇప్పటికీ పాత పారిభాషిక పదాలు (జార్గాన్) విశ్లేషణలు వారు వినిపించడం విడ్డూరం. నలభై ఏళ్లకుముందే కమ్యూనిస్టు చైనాలో అనూహ్యమైన మార్పుల్ని అప్పటి నాయకుడు డెంగ్ జియావో పింగ్ ప్రవేశపెట్టాక ఆర్థిక సంస్కరణలు




పెద్ద ఎత్తు చేపట్టాక, మరోపక్క సోవియట్ యూనియన్ కుప్పకూలినాక, భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో మూడు దశాబ్దాల క్రితమే ఆర్థికసరళీకరణ, సంస్కరణలు ప్రారంభమయ్యాక, ఆ ఒరవడి బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో మావో కాలం నాటి విశ్లేషణలు, సూక్తులు, సిద్ధాంతాలు, ఎత్తుగడలు ఎలా చెల్లుబాటవుతాయి? అన్న ప్రశ్న వేసుకోకుండానే భారత మావోయిస్టులు ఇంకా కంపోసా' పునరుద్ధరణ గూర్చి కలలుగనడం అందుకోసం అమృత్ పేరును ప్రకటించడం పసలేని వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఒకప్పుడు 'కంపోసా'లో నామమాత్రంగానైనా ఉన్న పార్టీల సంస్థల,వ్యక్తుల ఇప్పుడున్న పరిస్థితి ఏమిటి? వారి దేశాలు ఆర్థిక సంక్షోభాలు, సమస్యలు సుడిగుండాల్లో చిక్కుకుని సతమతమవుతుంటే వీరెలా విప్లవశక్తులకు ఊపిరి లూదుతారు? ఇలాంటి ప్రయోగాలు గతంలో ఎన్నో జరిగినా అవి గొప్ప ఫలితాలనివ్వలేదు. మఖలో పుట్టి పుబ్బలో మాడిన చందంగానే అయ్యాయి. కాలయాప, ఉన్నకొద్దిపాటి వనరులు, శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం కావడం తప్ప ఒరిగిందేమీలేదు. ఇది నగ్నసత్యం. అయినా ఇంకా ఇంకా ప్రయోగాలు చేస్తామంటే అదెలా ప్రజానుకూల ప్రయత్నమవుతుందని తమని తాము మావోలు ప్రశ్నించుకోవలసిన సందర్భమిది. ఇది బహుళ ధృవ ప్రపంచం. గతంలో మాదిరి ఏకధృవ ప్రపంచ కాన్సెప్ట్ కనుమరుగైంది. దాంతో ఇప్పుడు శత్రువు ఎవరో తేల్చుకోలేని, పోల్చుకోలేని పరిస్థితితో సాయుధ పోరాటం, గెరిల్లాదండు, లాంగ్‌మార్చ్, విముక్తి ప్రాంతాల ఏర్పాటు అన్న వ్యూహం, ఎత్తుగడ నిరర్థకం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్న సందర్భంలో అలాంటి ఆలోచనలు పూర్తిగా అపరిపక్వమైనవి. నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలు శిఖరాయమానంగా ప్రపంచ ప్రజలకు సామాన్యులకు అందుతున్న విషయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా ఇంకా ఇది అర్ధవలస, అర్ధ భూస్వామ్య, సామ్రాజ్యవాద ధోరణిగల దేశమని విశ్లేషించి, వాస్తవ దూరమైన అంశాలను ప్రజల ముందుపెడితే దానివల్ల జన చైతన్యం వెల్లివిరుస్తోందా? సమకాలీన జ్ఞానం వికసిస్తోందా? సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయా? గొప్ప కాంతి పుంజం ఏదైనా దారి చూపుతుందా? లేదు. కళ్లెదుటి జీవనానికి, సిద్ధాంత కళ్లద్ధాంతాలతో మావోలు చెబుతున్న దానికి పొంతన కుదరక ప్రజలు, కార్యకర్తలు, సానుభూతిపరులు గందరగోళపడుతున్నారు తప్ప అద్భుతమేదీ చోటు చేసుకోవడం లేదు. సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు. వర్గసిద్ధాంతం అంతటా లుప్తమైన వైనం స్పష్టంగా అగుపిస్తోంది. కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించే కృష్ణానదిలో ఆ సిద్ధాంత వాసనలు కొట్టుకుపోయాయి. కృష్ణార్పణం. ●

# ఎన్నికల చుట్టూ పార్టీల కూటములు!

బొల్లిముంత సాంబశివరావు

సాధారణ ఎన్నికలకు ఇంకా 15 నెలలు ఉండగానే పాలక రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ఎత్తుగడలు, కలసివచ్చే పార్టీలతో కూటమి ఏర్పాటు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. పరస్పర విమర్శలు, వాదోపవాదాలు కొనసాగిస్తున్నాయి. జాతీయ స్థాయిలో,రాష్ట్రాల స్థాయిలో కూటముల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్డీయే కూటమి, యూపిఏ కూటములు ఉండగా వీటికి వ్యతిరేకంగా కెసిఆర్,కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కలిసి కూటమి ఏర్పాటు ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నారు.సిపిఐ, సిపిఐ(యం) పార్టీలు ఇందులో చేరేందుకు సిద్ధమవుతూ, మరోవైపు యూపిఏ భాగస్వామ్య ప్రాంతీయ పార్టీలైన డియంకె, ఆర్‌జేడి, పార్టీలతో ఎన్నికల పొత్తులో కొనసాగుతున్నాయి. ఈ పార్టీల కూటముల రాజకీయ లక్ష్యంఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం. అందుకు ఎన్‌డిఏ, యూనిఏ కూటములను ఓడించడం. అంటే అధికారమే వీరి ప్రధానలక్ష్యం. ఆర్థిక విధానాల అమలు గురించి సామ్రాజ్యవాదం, బడా పెట్టుబడిదారుల బహుళజాతి సంస్థల దోపిడీ గురించి దేశ వనరుల వినియోగం గురించి భూసంస్కరణల,పారిశ్రామిక విధానం గురించి ఈ పార్టీలకు ఒకే విధానం ఉంది. ఆచరణలో ఈ పార్టీలన్నీ సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల, భూస్వాముల అనుకూల విధానాలనే అనుసరిస్తున్నాయి. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రస్థాయిలో ప్రాంతీయ పార్టీలై డిఎంకె, టియంసి. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలైన ఆమ్‌ఆద్మీ, టి.ఆర్.ఎస్ పార్టీ ఇప్పుడు జాతీయ పార్టీలుగా పరిణామం చెందాయి. ఈ పార్టీలు రాష్ట్రంపై కేంద్రం పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కెసిఆర్ నాయకత్వాన బిఆర్ఎస్‌పార్టీ రాజ్యాంగాన్ని తిరిగిరాయాలంటున్నది. పరిపాలనా విధానంలో మాత్రం ఈ పార్టీలన్నీ ప్రజావ్యతిరేక విధానాలే అనుసరిస్తున్నాయి. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. మోడీ విధానాలపై విమర్శలు గుప్పిస్తున్నారు.మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని పిలుపు ఇస్తున్నారు. రాహుల్‌గాంధీ ఈ సందర్భం



గా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న యూపిఏ ప్రభుత్వం, మతాలను, కులాలను ఉపయోగించలేదా, ప్రజా ఉద్యమాలను, గిరిజన ఉద్యమాలను రక్తపుటేర్లలో ముంచలేదా? ఉద్యమకారులను నిర్బంధించే ప్రమాదకర చట్టాలు చేయలేదా? రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించే విధానాలు అమలు జరపలేదా? కాంగ్రెస్ పాలనలోనే బాబ్రీమసీద్ కూల్చివేయబడలేదా? ప్రభుత్వరంగ సంస్థల్లోకి ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించలేదా? బహుళజాతి సంస్థలకు ద్వారాలు బార్లా తెరవలేదా?ప్రపంచ బ్యాంక్, ఐయంఎఫ్ విధానాలను అమలు జరపలేదా? సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు కాపాడలేదా? కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే మోడీ ప్రభుత్వం మరింతదూకుడుగా అమలు జరుపుతున్నది. అందువలన రాహుల్‌గాంధీ జోడో యాత్ర ప్రజల ప్రయోజనాల కోసం కాదు, యూపిఏ కూటమిని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కోసమే. బిజెపిని వ్యతిరేకించే అన్నిపార్టీల లక్ష్యం ఎన్డీయే కూటమిని రానున్న ఎన్నికల్లో ఓడించి, మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించడమైనప్పుడు ఈ పార్టీలన్నీ కలిసి ఎందుకు ఐక్యంగా కార్యాచరణ చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీతో ఫ్రంట్ కట్టమని, దాన్ని ఓడిస్తామని బిఆర్ఎస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలు ఎందుకు చెబుతున్నాయి. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకే బిఆర్ఎస్ ఏర్పాటయిందని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రచారం చేస్తున్నారు. ఆయన విధానాలు, మోడీ విధానాలకు భిన్నంగా ఉన్నాయా? ఈ అధికార కూటముల్లో సిపిఐ, సిపిఐ(యం) పార్టీలది విచిత్రమైన విధానం.జాతీయ స్థాయిలో ఎన్డీయేకు వ్యతిరేకంగా ఏర్పడే కూటమిలో కాంగ్రెస్ ఉండాలని సిపిఐ అంటుంది. రాహుల్ జోడోయాత్రకు మద్దతు తెలిపి ముగింపు సభలో పాల్గొంటున్నది. మరొకపక్క కాంగ్రెస్‌ను వ్యతిరేకించే బిఆర్‌యస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలతో కూటమి అంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి వ్యతిరేకంగా తాము వ్యతిరేకించే బిజెపితోపొత్తు కోసం ఆరాటపడుతున్న టిడిపి,జనసేనతో ఎన్నికల పొత్తుకు సిద్ధమైయ్యాయి. దీన్ని అవకాశవాద రాజకీయమనరా! దేశంలో ఇందిరాగాంధీ సంస్కరణలను సమర్థించడం, ఆంధ్రప్రదేశ్ 1985 టిడిపితో పొత్తు, ఇతర రాష్ట్రాల్లో పొత్తుల వలన సిపిఐ, సిపిఐయం పార్టీలు తమ శ్రేణులను ఎలా కోల్పోయి బలహీనపడింది, పేదలు పార్టీకి దూరమై పాలక పార్టీలవైపు వెళ్లింది చూశాం. అదే తప్పిదాన్ని నేడు కొనసాగిస్తున్నాయి. విశాల ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీలతో సిపిఐ, సిపిఎం పార్టీలు ముందుకు రావాలి. ●

# రైతు రాజ్యం బిఆర్ఎస్‌తో సాధ్యమేనా?

మోటె చిరంజీవి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని భుజాలు ఎత్తుకొని తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తర్వాత 9ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ,సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా అవతరించి ఖమ్మంలో అనుకున్న దానికంటే ఎక్కువ మందితో సభ నిర్వహించి, దేశంలో అధికారంలోకి వస్తే ఏమి చేస్తాం అన్న భావనను దేశ ప్రజలందరికీ తెలిసేలా, దేశం గర్వించేలా చేశారు ముఖ్యమంత్రి కెసిఆర్. బిఆర్ఎస్ పార్టీ ఏకైక అజెండా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం ముందుకువస్తుంది అనే విషయాన్ని చెప్పకనేచెప్పారు. 'అప్ కి బార్ కిసాన్ సర్కార్' అనే రణ నినాదంతో కేంద్రంలో ఉన్న అధికార పార్టీపై కొరుకు శంఖారావడం పూరించారు.రైతును రాజు చేయాలన్న సంకల్పంతో, అనేక సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతుబీమా వంటి అత్యద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తూ, వాటిని దేశంలో అమలు చేయాలని, కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండకట్టి, రైతులకు, రైతుకుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. రైతు కేంద్రంగా అనేక చారిత్రక ఉద్యమాలు జరిగాయి. ఆంగ్లేయుల పాలనలోనే దేశంలో భూసంస్కరణల కోసం రైతులు ఉద్యమించారు. సిస్తులు చెల్లించని రైతుల నుంచి భూములను లాక్కున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నినాదించారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో రైతన్నలు 1768 నుంచి 1800 వరకు ఆంగ్లేయులతో పోరాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జై జవాన్, జైకిసాన్ లాంటి ఎన్నో నినాదాలు రాజకీయాల్లో రైతుల ప్రాధాన్యాన్ని చాటిచెప్పాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ విధానాలకు వ్యతిరేకంగా 1994లో దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు సాగాయి. అప్పటి నాయకులు నిరంతరం రైతు సమస్యలను పరిష్కరించడం కోసం అనేక రైతు ఉద్యమాలు చేశారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ 60వేల కోట్ల పంట రుణాలను రద్దు చేయించడం జరిగింది. మొన్నటికి మొన్న ఇప్పుడున్న కేంద్రప్రభుత్వంపైన కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తొలగించడం కోసం రాకేష్ టికాయత్ లాంటి వారు, అనేక మంది రైతులను కలుపుకొని దేశ రాజధానిని వేదికగా చేసుకొని ఉద్యమాలు చేసి, అనేక పార్టీల మద్దతును కూడగట్టి, చట్టాలను తొలగించడం కోసం కేంద్రం వెనక్కి తీసుకునేలా చేసి విజయం సాధించాడు. అందులో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి మద్దతు తెలిపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు సంవత్సరానికి



ఒక్కపంటే తీసేవారు. కానీ ప్రాజెక్టులు నిర్మించి, భూగర్భజలాలు పెంచి సంవత్సరానికి మూడ పంటలు తీస్తున్నారు రైతులు. దిగుబడి పెరిగింది, రాబడి పెరిగింది. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా,సబ్సిడీ ద్వారా అందించేటువంటి వివిధ రకాల పనిముట్లు, విత్తనాలు, మొక్కలు ఇలా చాలా రకాలుగా ఇస్తున్న ప్రభుత్వం గొప్పదని కితాబునిస్తున్నారు. అసలైన రైతు రాజ్యం తెలంగాణలో ఉందని అన్ని రాష్ట్రాల రైతులు చూస్తున్నారు. కారణం ఇక్కడ రైతే రాజు, రైతు సంక్షేమ ప్రభుత్వమే నడుస్తుంది. ఏటా కొన్ని వేలకోట్ల ఖర్చుతో వ్యవసాయ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతు బాగుకోసం పరితపిస్తుంది బిఆర్ఎస్ ప్రభుత్వం. రాష్ట్రం ఏర్పడగానే రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయరంగంపైన దృష్టి కేంద్రీకరించిన ముఖ్యమంత్రి ఆలోచన దృక్పథంతో విద్యుత్ నుంచి సాగునీటి వరకు ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ సాధ్యంకానీ రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎరువులు, విత్తనాల సరఫరా, రైతువేదికలు, కల్లాలు, చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్నారు. రైతుల కోసం ఇన్పుట్ సబ్సిడీతోపాటు, డ్రిప్పు పథకానికి సబ్సిడీ ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. ఒకప్పుడు పంట పొలాల దగ్గరికి రైతులు వెళ్లి నీళ్లు కట్టాలంటే కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదు. ఎప్పుడొస్తుందో తెలియదు. రాత్రిపూట బాయిల దగ్గరికి, పొలాల దగ్గరికి పోయిన రైతుకు కరెంటు కష్టాలు, దారినపోతుంటే ఏమైతదో తెలియదు. ఇంటికి క్షేమంగా వస్తాడో రాడో తెలియదు. మరి ఇప్పుడు 24గంటల కరెంట్‌తో, రోజు మొత్తంలో ఎప్పుడైనా బాయికాడికి పోయి నీళ్లు కట్టుకునే పరిస్థితి. బోర్లు ఎండిపోయి బీడుపడ్డ పొలాలు, నెర్రలు బారిన పొలాలు, ఇదివరకు కనబడేవి. ఇప్పుడు ఎటు చూసినా పచ్చటి తివాచీ పరిచినట్టు తెలంగాణ నేల కనబడుతుంది. కులవృత్తులు వారిని ప్రోత్సహించేందుకుగాను శ్వేతవిప్లవం, నీలి విప్లవంతో వినూత్న మార్పులు వచ్చాయి. మాంసాన్ని ఉత్పత్తి చేయడానికి కోళ్లపెంపకం, గొర్రెల,మేకల పెంపకాన్ని సైతం ప్రోత్సహిస్తుంది. వ్యవసాయం అంటే పంటలు పండించడమే కాకుండా, పెంపుడు జంతువుల పెంపకంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి, అనేక నూతన సంస్కరణలు చేసి అన్ని రకాలుగా తోడ్పాటును అందిస్తున్నారు. అన్నదాతకు ఆసరాగా అన్నితానై పెట్టుబడి సహాయం నుంచి మొదలుకొని, పంట పెట్టడం కోసం విత్తనాలు ఇచ్చి, తక్కువ ధరలో ఎరువులు ఇచ్చి, పంట చేతికి వచ్చినాక రైతు వేదికల ద్వారా, ఐకెపిల ద్వారా పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు బంధువు ఆసరా అవుతూ రైతుల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న మనోధైర్యాన్ని రైతు గుండెల్లో నింపింది ప్రభుత్వం. ●

# సరస్వతీ శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసములు

## పలకబలపం పెన్సిల్ కిట్లు అందించిన తుని జెసిఐ



**అన్నవరం జనవరి26(ప్రభాతవార్త)** తుని సరస్వతి శిశు మందిర్ లో జెసిఐ జ్యూయలర్స్ సౌజన్యంతో సామూహిక అక్షర అభ్యాసనలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం వసంతపంచమి పురస్కరించుకుని స్ధానిక సరస్వతీ శిశుమందిర్ లో బాల బాలికలకు అక్షరాభ్యసనలు జరిపారు. ముందుగా ఘనపాఠీ ఆద్వర్యంలో గణపతి పూజా , సరస్వతీ పూజలు నిర్వహించి అనంతరం అక్షరాభ్యాసం చేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న 120 మంది చిన్నారులకు తుని జెసిఐ పలక,బలబం,పెన్సిల్ కిట్టు,పూజా సామాగ్రి అందజేసారు.ఈ సందర్భంగా సరస్వతీ శిశు మందిర్ కమిటీ జెసిఐ ను అభినందించింది.ప్రాధాన ఉపాధ్యాయుడు స్వామి మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిర్ విద్యార్ధులకు భారతీయ విలువలతో కూడిన ఆధునిక విద్యను అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో జేసిఐ ప్రెసిడెంట్ చక్కా వినయ్ కుమార్, వర ప్రసాద్,కార్తీక్,హేమ చంద్ర,సంతోష్ ,ఉపాద్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దాం : జిల్లా కలెక్టర్



**కాకినాడ జనవరి 26, ప్రభాతవార్త బ్యూరో**

భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతల పరిరక్షణకు అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేసేందుకు సమష్టిగా కృషిచేద్దామంటూ కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ముఖ్య అతిధిగా హాజరై సంప్రదాయ గార్డ్ ఆఫ్ ఆనర్, మార్చ్‌పాస్ట్ అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి.. జాతి, కుల, మత, ప్రాంత భావనలు లేకుండా దేశ పౌరులుగా విధులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ అంకితభావంతో నిర్వర్తించడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. అదే విధంగా ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, వివిధ రంగాల ప్రగతిని ప్రజలకు వివరించారు. జిల్లాలో ఈ సంవత్సరం వైఎస్ఆర్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాల ద్వారా 1,57,914 మంది రైతులకు రూ. 186.71 కోట్ల పెట్టుబడి సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయిన 21,394 మంది మెరైన్ మత్స్యకారులకు రూ. 21.40 కోట్లు వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయం పంపిణీ చేశామన్నారు. జిల్లాలో రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటుచేసిన 263 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు గత ఖరీఫ్ సీజనులో పండించిన 2.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. 51,337 మంది రైతుల నుంచి రూ. 506 కోట్లు విలువైన ధాన్యం సేకరించి, ఇప్పటివరకు రూ. 467 కోట్ల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామని వివరించారు. - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు 5.98 లక్షల మందికి వేతన ఉపాధి కల్పించాం. వీరికి రూ. 234.11 సగటు దినసరి వేతనంతో 54 లక్షల పనిదినాలు కల్పించాం. ఈ పథకం అనుసంధానంతో ఇప్పటివరకు 263 గ్రామ సచివాలయాలు, 114 రైతు భరోసా కేంద్రాలు, 63 వెల్‌నెస్ సెంటర్లు నిర్మించాం. - వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం ద్వారా జిల్లాలో 16 కేటగిరీల పింఛనుదారులు 2,76,417 మందికి రూ. 76 కోట్ల మొత్తాన్ని ప్రతి నెలా 1వ తేదీన వారి ఇంటి వద్దే పంపిణీ చేస్తున్నాం. - స్వయం సహాయక సంఘాల మహిళలను పెట్టుబడిదారులుగా ప్రోత్సహించి, యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ, తొండంగి మండలం ఎ.కొత్తపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన చేయూత మహిళా మార్టులు విజయపథంలో పయనిస్తున్నాయి. కుట్టు శిక్షణ పొందిన మహిళా సంఘాల సభ్యులు దుస్తుల తయారీ రంగంలో ఆర్థికంగా ఎదిగేందుకు సామర్లకోట టీటీడీసీలో "వస్త్ర" బ్రాండ్‌తో టైలరింగ్ యూనిట్‌ను ఇటీవలే ప్రారంభించాం. - వైఎస్సార్ చేయూత పథకం కింద 1,02,335 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మహిళలకు మూడో విడతగా 194 కోట్లు ఆర్థిక సహాయాన్ని వారి ఖాతాలకు జమ చేశాం. - నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలో 64,276 గృహాల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. వీటిలో 10,587 గృహాలు పూర్తికాగా.. మరో 53,689 గృహాలు వివిధ నిర్మాణ దశల ప్రగతిలో ఉన్నాయి. - పేదలకు ఇంటి వద్దే వైద్య సేవలు అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నాం. గడచిన 3 నెలల కాలంలో 1.33 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారు. - ఈ సంవత్సరం జగనన్న విద్యా దీవెన పథకం కింద 48,251 మంది ఎస్సీ, బీసీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు

తరువాయి 6లో..







రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకుంటున్న అధికారులు

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజానగరం జనవరి 26 ( ప్రభాత వార్త )** ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.యూనివర్సిటీ స్పోర్ట్స్ విభాగం, ఎన్ఎస్ఎస్,బీఈడీ,ఇంజనీరింగ్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ స్వతంత్ర భారతాన్ని గణతంత్ర దేశంగా మార్చిన భారత రాజ్యాంగం మహోన్నతమైన రాజ్యాంగమని కొనియాడారు. తరువాత విశ్వవిద్యాలయ విద్యార్థులు దేశభక్తితో



నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తూర్పుగోనగుడెం ఎలిమెంటరీ స్కూల్ నందు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆటలపోటీలు,పాటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి అందజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయరాలు మేరీ, చల్లాశ్రీను,ప్రత్తి నాగేశ్వరావు, తోట బాబురావు,అబ్బిరెడ్డి వెంకటేశ్వరావు,పెదిరెడ్డి వెంకటేశ్వరావు,చోల్లంగి శ్రీను,కురెళ్ళ చినబాబు, అబ్బిరెడ్డి బొజ్జియ్య విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.





# స్వేచ్ఛాయుత జీవనానికే రాజ్యాంగ రచన- కలెక్టర్ శుక్లా.

## గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ శుక్లా సందేశం.

**అమలాపురం కలెక్టరేట్, జనవరి 26, ప్రభాతవార్త.**

స్వేచ్ఛా భారతంలోని ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుతమైన జీవనాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగ రచన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురం స్థానిక జి ఎం సి బాలయోగి క్రీడా ప్రాంగణం నందు గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రం ఘనంగా నిర్వహించి%శీ%ది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్రానికి పూర్వం ఉన్న బ్రిటీషు రాజ్యాంగం అసంపూర్తిగా ఉందన్న నేతల అభిప్రాయంతో పటిష్టమైన రాజ్యాంగ%శీ% ఉండాలని సంకల్పంతో నూతన రాజ్యాంగ రచనకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు.



ఎందరో మేధావులు సభ్యులుగా వున్న ఈ కమిటీ వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, వాటిలో మనదేశానికి అనుకూలమైన అంశాలను పొందుపరచి రాజ్యాంగం రూపొం దించారన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిగా, 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. అలాగే మన కొనసీమ జిల్లా ప్రబల తీర్ధ కళలకు చెందిన ప్రదర్శనలు దేశ రాజధాని ఢిల్లీ జరిగే గణతంత్ర వేడుకల్లో ప్రదర్శించడం కోనసీమ జిల్లాకు గర్వకారణమన్నారు కలెక్టర్ శుక్లా అన్నారు. ముందుగా బాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పోలీస్ ,ఎన్. సి.సి క్యాడెట్ల సాంప్రదాయ కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమాన్ని కలెక్టర్ వివరించారు. తరువాత ప్రభుత్వ శాఖలకు సంబంధించి 10 శకటాలను ప్రద ర్శించగా, ఇందులో గృహ నిర్మాణ సంస్థ కు ప్రథమ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వితీయ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటంలు తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 419 మందికి కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, జిల్లా ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి, అదనపు ఎస్పీ కె లతా మాధురి, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు ఆర్డీవోలు వసంతరాయుడు, ఎం ముక్కంటి, జిల్లా స్థాయి అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

## -రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్



**కాకినాడ సిటీ, జనవరి 26,(ప్రభాతవార్త)**

గిరిజన, ఆదివాసీల ప్రజల అభివృద్ధికి, ఉన్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల యొక్క స్ఫూర్తిని భావితరాలకు అందించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. గురువారం ఉదయం కాకినాడ గ్రామీణ మండలం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ లో ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం సహకారంతో ఏర్పాటుచేసిన భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరులు అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.కమల కుమారి ఇతర అధ్యాపకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి, గిరిజన పోరాట వీరుల చరిత్రతో కూడిన పుస్తకాన్ని ఎస్టీ కమిషన్ సభ్యులు ఇతర అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశం కోసం స్వతంత్రం కోసం జీవితాలను త్యాగం చేసిన ఎందరో మహానుభావులు జీవితాలను స్మరించుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరులు అనే అంశంపై ఆదివాసీ విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన చేపట్టిన నాటి నుంచి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఉన్న 30 లక్షల ఆదివాసీల, గిరిజనుల జీవితంలో వెలుగులు నింపారన్నారు. అల్లూరి సీతారామరాజు, మల్లు దొర వంటి ఎందరో మహానుభావులు అడవులలో జీవిస్తున్న గిరిజన ఆదివాసీల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు గిరిజన, ఆదివాసీల ప్రజల అభివృద్ధికి ఉన్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మరెందరో మహోన్నత వ్యక్తుల యొక్క స్ఫూర్తిని భావితరాలకు అందించడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలను అందించడంతోపాటు విద్యా, ఉపాధి, ఉద్యోగ, వైద్య రంగాలకు పెద్ద పేట వేసినట్లు ఆయన వివరించారు. ఆదివాసీ ప్రజలకు నాణ్యమైన వైద్యం విద్య అందించడంలో భాగంగా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడేరులో మెడికల్ కళాశాల, ఏజెన్సీ ప్రాంతాల్లో మెడికల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గిరిజన విద్యార్థులకు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలో చదువుకునే విధంగా అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో గిరిజన ఆదివాసీ ప్రాంతాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చెప్పినట్టు ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన 200 యూనివర్సిటీలలో మంచిర్యాంకు సాధించిన గిరిజన విద్యార్థులకు రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు జగనన్న విదేశీ విద్యా కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గొప్ప అవకాశాన్ని కల్పించిందన్నారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ ఇతర పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు గిరిజన విద్యార్థులకు కల్పించడం జరుగుతుందని శంకర్ నాయక్ తెలిపారు. గతంలో కేంద్రంలో మాత్రమే ఎస్టీ కమిషన్ మాత్రమే ఉండేదని 75 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన చేపట్టిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇతర వర్గాలతో సమానంగా గిరిజను, ఆదివాసీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రథమంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు తనను ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన, ఆదివాసీ ప్రజలకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా ఎస్టీ కమిషన్ వారందరికీ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ తెలిపారు. తొలుత ఆదివాసి విద్యార్థులు గిరిజన సాంప్రదాయ నృత్యమైన థింసా నృత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎల్ మధు కుమార్, ప్రొఫెసర్ రమేష్, వనవాసి కళ్యాణ ఆశ్రమం ఉపాధ్యక్షులు ఎన్ వి కే గుప్తా, హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యనారాయణ, మాణిక్ రెడ్డి, డీటీడబ్ల్యూఓ ఎ.విజయ శాంతి, ఆదివాసి విద్యార్థులు బోధనతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వలసపాకలలో అభివృద్ధి పనులకు శ్రీకారం...

## కోరమాండల్ సహకారం తో 75 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

**కాకినాడ రూరల్, జనవరి 26,(ప్రభాత వార్త) :** రూరల్ మండలం వలసపాకల గ్రామంలో జెడ్పీటీసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ అధ్వర్యంలో మాజీ మంత్రి, గ్రామీణ శాసనసభ్యులు కన్నబాబు చే రెండు సచివాలయలకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక కోరమండల్ ఎరువులు కర్మాగారం వారి సహకారంతో సుమారు 75 లక్షల రూపాయల వ్యయంతోవాడపేటలో తలపెట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కురసాల కన్నబాబు, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ (కిట్టు), కోరమండల్ యూనిట్ హెడ్ సి హెచ్ శ్రీనివాసారావుతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా డియల్ డిఓ పాఠంశెట్టి నారయణ మూర్తి అధ్యక్షత జరిగిన సభలో జెడ్పీటీసీ నురుకుర్తి కిట్టు మాట్లాడారు. కోరమండల్ కాకినాడ యూనిట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక



శాసన సభ్యులు కురసాల కోరిక మేరకు, కంపెనీ సిఎస్ఆర్ నిధులు రూ75 లక్షల రూపాయలతో ఈ కమ్యూనిటీ బిల్డింగ్ తమ సొంత ఇంజినీరింగ్ సిబ్బందితో కేవలం మూడు నెలల్లో నిర్మిస్తామనీ అన్నారు. ఎమ్మెల్యే కన్నబాబు కోరమాండల్ యాజమాన్యం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఏమ్ సి చైర్మన్ జి.శ్రీనివాస్, ఎం పి పి గోపీసెట్టి పద్మజ బాబ్జి, రూరల్ యాదవ సంఘం అధ్యక్షులు నమ్మి రామ లక్ష్మణ యాదవ్, మాజీ ఎంపీపీ గుబ్బల వెంకటేశ్వర రావు, కోరమండల్ ఏ వి పి జి.రాజా, జనరల్ మనేజర్ పి. పద్మనాభం,హెచ్ ఆర్ వంశీ,వైసీపీ మహిళా నేత జమ్మలమడక నాగమణి, నల్ల రాణి, కృష్ణం రాజు పంచాయితీ కార్యదర్శి ఉన్నిసా బీబీ సచివాలయ సిబ్బంది, మండల కార్యాలయ ఇంజినీరింగ్ సిబ్బంది, వాలంటీర్ లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు

# జెయన్టీయుకెలో యుసిఇకె ప్లాటినం జూబ్లీ పైలాన్ ప్రారభం

**కాకినాడ సిటీ, జనవరి 26,(ప్రభాతవార్త)** యుసిఇకె కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని 1970వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్మించిన పైలాన్ను జెఎన్టీయుకె ప్రాంగణంలో గురువారం శాంతా బయోటెక్ ఫౌండర్ ఛైర్మన్,జెఎన్ టియుకె పూర్వ విద్యార్థి పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి, ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు ప్రారంభించారు. అలూమ్ని రిలేషన్స్ స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఎన్.మోహన్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కె.



ఐ.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యుసిఇకె 1970వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పైలాన్ ను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. యుసిఇకె కళాశాలలో ఈ జ్ఞాపికను ఏర్పాటుచేయడం ద్వారా భవిష్యత్తు తరాల విద్యార్థులు దీన్ని స్ఫూర్తిగా తీసుకుని కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. యుసిఇకె పూర్వ విద్యార్థులు గట్టి సత్యనారాయణ, శంకరరావు, ప్రొ.పి. సుబ్బారావు, ప్రొ.ఎన్.మోహన్ రావు తదితరుల ఆధ్వర్యంలో పైలాన్ నిర్మాణం చేపట్టడం అభినంద నీయమన్నారు. ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పైలాన్ ను ఆవిష్కరించడం శుభపరిణామమన్నారు. జెఎన్టియుకె విశ్వవిద్యాలయంలో ఇటీవల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో పూర్వ విద్యార్థుల సహకారంతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రౌతులపూడి, జనవరి 26 (ప్రభాతవార్త):** మండలంలో 74వ గణతంత్ర దినోత్సవం ను వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఆయా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎల్.శివ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ ఎం గోవిందు, జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం. గాడి కొండబాబు, గ్రామ సచివాలయంలో ఇన్చార్జి ఓ పి ఆర్ డి. జె వెంకట్రావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా గణతంత్ర దినోత్సవం ఏర్పడిందన్నారు. 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల అనంతరం మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. 1950 జనవరి 26 న గణతంత్ర దినోత్సవంగా ప్రకటించారన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ గొల్లు చిన వీరాజు, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ సూ రెడ్డి శ్రీను, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వానిరెడ్డి భాస్కర్ బాబు, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, మండల వైఎస్ఆర్పి పార్టీ కన్వీనర్ జగిరెడ్డి శీను, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ క్రైస్తవ సత్యనారాయణ, సర్పంచ్ కటారి అప్పమ్మ, సచివాలయ కన్వీనర్ ఇట్లంశెట్టి రమేష్, డిప్యూటీ తాసిల్దార్ పి వి సత్యనారాయణ, ఎంఈఓ ఎస్వి నాయుడు తదితరులు హాజరయ్యారు.

## రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ పని చేయాలి. జ్యోతుల



**జగ్గంపేట జనవరి 26: (ప్రభాతవార్త):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ పనిచేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గురువారం రిపబ్లిక్ డే పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం వచ్చినప్పటికీ జనవరి 26న రాజ్యాంగాన్ని అమల పరచలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ గా రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అదే రోజును రిపబ్లిక్ డే గా ప్రకటించడం జరిగిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశం ముందుకు వెళుతుందని ప్రతి ఒక్కరూ దేశ ప్రతిష్ఠకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ జగ్గంపేట జనవరి26 ప్రభాతవార్త స్థానిక గవర్నమెంట్ పదో తరగతి విద్యార్థులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని విద్యార్థులు ఉన్నత స్థితిలో వెళ్ళాలనే ముఖ్య ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతునన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**జగ్గంపేట జనవరి26 ప్రభాతవార్త** స్థానిక గవర్నమెంట్ పదో తరగతి విద్యార్థులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని విద్యార్థులు ఉన్నత స్థితిలో వెళ్ళాలనే ముఖ్య ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతునన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎస్ఐగా విద్యాసాగర్



**జగ్గంపేట జనవరి 26 ప్రభాతవార్త** జగ్గంపేట ఎస్సైగా సిహెచ్ విద్యాసాగర్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ గతంలో ఏలేశ్వరం ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై జగ్గంపేటకు వచ్చానన్నారు. జగ్గంపేటలో శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తూ, ట్రాఫిక్ సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల రక్షణ కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ యాప్ ప్రతి ఒక్కరూ మీయొక్క సెల్ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళలకు ఎక్కడైనా ఆపద సంభవిస్తే తక్షణం దిశ యాప్ ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు రావడం జరుగుతుందని తద్వారా తక్షణం ఆ మహిళలను ఆపద నుంచి రక్షించవచ్చని తెలిపారు. అదేవిధంగా జగ్గంపేట మండల పరిధిలో నాటుసారా తయారుచేసిన,అమ్మిన, పేకాట కోడిపందాలు వంటి జూధాలు నిర్వహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్సై విద్యాసాగర్ హెచ్చరించారు.

## బలరాంపురం గ్రామ సచివాలయంలో జెండా ఎగరవేసిన సర్పంచ్



**రౌతులపూడి, జనవరి 26( ప్రభాతవార్త ):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అధికారులు జాతీయ జెండా ఎగరవేయాల్సి ఉన్నప్పటికీ, బలరాంపురం గ్రామ సచివాలయంలో సర్పంచ్ చేత పంచాయతీ కార్యదర్శి జెండా ఎగర వేయించారు. సచివాలయం ఉద్యోగులు, గ్రామ పెద్దలు, వాలంటీర్లుసమక్షంలోనే సర్పంచ్ జెండా ఎగరవేయడంపై ముక్కున వేలేసుకున్నారు. ఈ విధంగా చేయించిన పంచాయతీ కార్యదర్శి కి ప్రభుత్వ ఉత్తర్వులపై అవగాహన ఉందా? లేదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా...



**రాజానగరం జనవరి 26 (ప్రభాత వార్త)** పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయమని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మల్లంపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సంబంధిత అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఈ మూడున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపండి... తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ అవ్వ తాతలకు ప్రతి నెల ఒకటవ తారీఖున 2,750 రూపాయలు అందిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని దీనిని 3 వేల వరకు పెంచుతామని గతంలోనే జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన బొర్రా భాస్కర్ మెయిన్ రోడ్డు నందు వీధి దీపాలు వెలగడం లేదని రాత్రి సమయంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు వినిపించగా అక్కడ ఉన్న సంబంధిత అధికారులు పిలిపించి సమస్యను త్వరగా పరిష్కరించాలని సమస్య పరిష్కరించిన తర్వాత తనకు రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు చూసించారు. గత టిడిపి ప్రభుత్వం ఈ గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసింది ఏమీ లేదని గత మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ గ్రామ అభివృద్ధి కోసం 2.74 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వాసంశెట్టి పెద్ద వెంకన్న, మందారపు వీర్రాజు,గండి నాని బాబు,వేమగిరి కృష్ణ, కొలపాటి వెంకన్న,అన్నదాసు సాయిరాం, సర్పంచ్ ముప్పిరిశెట్టి చక్రధర్, వైస్ సర్పంచ్ పెంకి దుర్గారావు నొక్కు అబ్బాయి శ్రీమంతుల రాంబాబు పేపకాయల శ్రీను,పడాల బాబు,సంగుల బూరయ్య,సంగుల రామకృష్ణ,బోర్ర ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భారతిలో వేడుకగా వసంత పంచమి



**ప్రత్తిపాడు జనవరి 26 ప్రభాతవార్త:** ప్రత్తిపాడు మండలం వొమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ ప్రాంగణంలో వసంత పంచమి మరియు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. జెండా వందనంతో పాటు వసంత పంచమి చిన్నారుల అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వసంత పంచమిపర్వదినాన్ని చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమముతో వేడుకగా నిర్వహించారు.. వసంత పంచమి సందర్భంగా మండలంలో చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు హిందూ,ముస్లిం క్రైస్తవ మత సాంప్రదాయ పద్ధతులలో సుమారుగా 500 మంది పైగా విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.వేద పండితుల చే నిర్వహించిన పూజా కార్యక్రమాలలో కరస్పాండెంట్ సుంకర వీరబాబు దంపతులు పాల్గొని గణపతి పూజతో ప్రారంభించి, యజ్ఞ యాగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చ దువుల తల్లి సరస్వతి మాత కరుణ కటాక్షాలు విద్యార్థులందరికీ ఉత్తమ చదువులు అందించాలని, విద్యార్థులందరికీ దీవెనలు ఇవ్వాలని సరస్వతి దేవిని ప్రార్థించారు. విద్యార్థులందరూ విద్యలో అంచలంచెలుగా ఎదిగి తమ తల్లిదండ్రులకు, మన స్కూలుకు గౌరవం తీసుకురావాలని విద్యార్థులను కోరారు.. వసంత పంచమి ప్రత్యేక పర్వదినం విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞాన కాంతులు అందించాలని ఆశీర్వదించారు.శ్రీ భారతి విద్యాసంస్థ ఆధునిక టెక్నాలజీ ద్వారా మెరుగైన విద్యాబోధన అందిస్తుందని,విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మెరుగైన ఫలితాలే లక్ష్యంగా పనిచేస్తుందని కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలియచేసారు.ఈ అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## జనసేన విజయమే మన లక్ష్యం

### గంటా స్వరూపాదేవి



**సీతానగరం జనవరి 26 ప్రభాతవార్త** రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయమే మనందరి లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి అన్నారు. మండలంలో సింగవరం గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మేడ గురుదత్త ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన జన జాగృతి యాత్ర 44వ రోజును నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంటా స్వరూపదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నుంచి ప్రజలను రాష్ట్రాన్ని కాపాడడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారని అందువల్ల ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు జనసేన పార్టీతో కలిసి నడవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ నియోజకవర్గాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఇంచార్జ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నామని పార్టి సిద్ధాంతాలు నచ్చి పెద్ద ఎత్తున జనసేన ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. పార్టీ గుర్తు అయిన గాజు గ్లాసును నియోజకవర్గ వ్యాప్తంగా 42,500 గాజు గ్లాసుల పంపిణీ లో భాగంగా ఈరోజు 500 గ్లాసులను కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కారి చర్ల విజయశంకర్, కోకన్వీనర్ ఖాతా సత్యనారాయణ, తెలగంసెట్టి శివ, అప్పయమ్మ, కొమ్మిరెడ్డి తులసీరామ్ భీ మణికుమార్, గంగిశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## గర్భిణీలకు పండ్లు పంచిన సిద్దార్థా విద్యార్థులు

**అన్నవరం జనవరి 26(ప్రభాతవార్త):** తుని ఏరియా ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేసిన సిద్దార్థా విద్యాసంస్థల విద్యార్థులు .గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తుని సిద్దార్థా విద్యాసంస్థలలో గురువారం ఉదయం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ అనుబాబు ,కరస్పాండెంట్ అనురాధ ప్రోత్సాహంతో స్థానిక ఏరియా ఆసుపత్రి లో గర్భిణీ లకు పండ్లు పంచిన విద్యార్థులు. ఆసుపత్రి సూపర్నడెంట్ డాక్టర్ స్వప్న విద్యార్థుల సేవా దృక్పథాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎచ్ ఎమ్ శ్రీనువాస్,పలువురు ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా భాస్కరరావు



**యు.కొత్తపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త) :** కొత్తపల్లి మండల ఎంపిడిఓగా ఎంఎస్ భాస్కరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంపీడీఓ గా పనిచేసిన నండూరి ప్రభాకర రామారావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఉన్నతాధికారులు ఈఓపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న భాస్కరరావుకు ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## 1986-87 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



**అనపర్తి జనవరి 26 ప్రభాతవార్త :-** అనపర్తి మండలం కుతుకులూరు జిల్లా పరిషత్ హై స్కూలుకు చెందిన 86-87 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ,చెక్కా బాబూ రావు లక్ష్మీ ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. 36 సంవత్సరముల తర్వాత కలిసిన విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సుకతకు, సంభ్ర మాశ్చర్యాలకు లోనయ్యారు. పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని, భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువులను గౌరవించే నేల ఎల్లప్పుడూ సస్యశ్యామలంగా, ఉన్నతమైన స్థితిలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్బులు , తాడి వెంకట రెడ్డి , ప్రసాద రావు , రామ్మోహన్ రావు , కాళ్లకూరి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. యలమంచిలి రాజరాజేశ్వరి, నల్లమిల్లి గోపాలరెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులుఉపాధ్యాయులను సత్కరించి, గౌరవించి జ్ఞాపికలు బహుకరించి ఉపాధ్యాయుల ఆశీస్సులు స్వీకరించారు. ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్ నల్లమిల్లి శ్రీహరి నారాయణరెడ్డి మాట్లాడుతూఎన్నో జీవిత పాఠాలను నేర్చుకున్న మనం పరస్పరం సహకరించుకుంటూ, సమాజానికి ఉపయోగపడుతూ, తోటి వారిని ప్రేమిస్తూ, క్షమించలేని విషయాలను మర్చిపోయి మర్చిపోలేని విషయాలను క్షమిస్తూ ఉంటే జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు పరిచయ కార్యక్రమాలు పూర్తిచేసుకుని, గత స్మృతులను నెమరు వేసుకుని, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందించారు. విద్యార్థి తాపేశ్వరపు వెంకన్న తన నృత్య ప్రదర్శనతో అందరిని అలరించారు. జీనియస్ వరల్డ్ రికార్డ్ గెలుచుకున్న విద్యార్థిని జి లక్ష్మి, సూర్యనారాయణ రెడ్డి వినోద కార్యక్రమాలు గేమ్స్ నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన పులగం వెంకట్రామ కృష్ణారెడ్డి ని విద్యార్థులు అభినందించారు.

# జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దాం : జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ నుంచి) రూ. 90.14 కోట్ల మొత్తాన్ని వారి తల్లుల ఖాతాలకు జమ చేశాం. - జిల్లాలో ఈ సంవత్సరం వికాస సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయాల ద్వారా 48 జాబ్ మేళాలు, ప్లేస్ మెంట్ డ్రైవ్ లు నిర్వహించి 10,124 మంది యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ నియావ కాలు కల్పించాం. - ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా అక్రమ సారా తయారీ, రవాణా, అమ్మకాలకు పాల్పడుతున్న కుటుంబాలను కౌన్సిలింగ్ ద్వారా మంచి మార్గంలోకి తెచ్చి పునరావాసం కల్పిస్తున్నాం. - జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకం ద్వారా రోవర్లు, డ్రోన్లు వంటి అత్యాధునిక టెక్నాలజీ సహాయంతో జిల్లాలో 11 మండలాల్లోని 128 గ్రామాల్లో సమగ్ర సర్వే పూర్తిచేసి, ఇప్పటివరకు 46,380 భూ హక్కు పత్రాలు రైతులకు అందించాం. - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద గుర్తించిన 924 ప్రజావసర పనులను రూ. 31.40 కోట్ల నిధులతో నిర్వహిస్తున్నాం. అదేవిధంగా శాంతి భద్రతలు, మహిళల భద్రతకు పోలీస్ శాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలను వివరించారు. జిల్లా ప్రగతికి, ప్రజా సంక్షేమానికి కృషిచేస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్యాంకులు, సేవా సంస్థలు, మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ధన్యవాదాలు తెలిపి, అందరి భాగస్వామ్యంతో జిల్లాను ప్రగతి పథంలో మరింత ముందుకు నడిపిద్దామని కోరారు. కాకినాడ ఎంపీ వంగా గీతబీ కాకినాడ రూరల్, అర్బన్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అడిషనల్ ఎస్పీలు పి.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, పెద్దాపురం ఆర్డీవొ జె.సీతారామారావు తదితరులు హాజరయ్యారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రభుత్వ శాఖలకు, విద్యార్థులకు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సంస్థలకు, వివిధ రంగాల ప్రగతికి కృషిచేస్తున్న ప్రముఖులకు కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు ప్రసంశాపత్రాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా మొత్తం 173 మందికి ఈ పురస్కారాలను అందజేయడం జరిగింది. - ఉత్తమ కవాతుకు గాను ప్రథమ బహుమతిని 18 ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్, ద్వితీయ బహుమతిని 6 ఆంధ్రా నావెల్, తృతీయ బహుమతిని రెడ్‌క్రాస్‌లకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. - గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 11 శకటాలు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని ప్రదర్శించాయి. తొలుత దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అన్నవరం సత్యన్నారాయణ స్వామి ఆలయ అభివృద్ధిపై శకట ప్రదర్శన చేయగా తదుపరి వరుసగా పోలీస్ శాఖ (దిశ గస్తీ, దిశ బస్, ఉమెన్ డ్రాప్ ఎట్ హెూమ్), డీఆర్‌డీఏ (చేయూత మహిళా మార్టు), నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వైఎస్సార్ జలకళ), వ్యవసాయ, అనుబంధ రంగాలు (అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం), పౌర సరఫరాలు (ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు), విద్య (ఇంగ్లిష్ మీడియంలో బోధన, రైజ్ కార్యక్రమం), కాకినాడ నగరపాలక సంస్థ (స్వచ్ఛ కాకినాడ), వైద్య-ఆరోగ్య శాఖ (108, 104 సేవలు..), రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని మాపక సేవలు శకటాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాల ప్రతిభ వేడుకల సందర్భంగా ఆకట్టుకుంది. శకటాల ప్రదర్శనలో విద్యాశాఖ, పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను కైవసం చేసుకున్నాయి. - విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు/రక్షణ దళాల అమరవీరుల కుటుంబ సభ్యులకు 15 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను కలెక్టర్, ఎస్పీ.. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మత్స్య, మెప్మా, సర్వశిక్షా అభియాన్, ఉద్యాన, సెరీ కల్చర్, మహిళా, శిశు సంక్షేమం, జిల్లా ప్రజాపరిషత్, గ్రామీణ నీటి సరఫరా, సర్వే, పశు సంవర్ధక, అటవీ తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు జాతీయ స్ఫూర్తిని చాటిచెప్పాయి. సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్ (కాకినాడ), జెడ్‌పీహెచ్ స్కూల్ (పండూరు), ఉమా మనోవికాస కేంద్రం (రాయుడుపాకలు), సామా పబ్లిక్ స్కూల్, మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (గాంధీనగర్), భాష్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ (అశోక్‌నగర్) విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ప్రథమ బహుమతిని మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (గాంధీనగర్) విద్యార్థులకు అందించారు. అదే విధంగా ద్వితీయ బహుమతిని జెడ్‌పీహెచ్ స్కూల్ (పండూరు), ఉమా మనోవికాస కేంద్రం, సామా పబ్లిక్ స్కూల్‌బీ తృతీయ బహుమతిని సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్, భాష్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ప్రదానం చేశారు. సంకురాత్రి ఫౌండేషన్ ద్వారా విశేష సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రికి ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంతో ఆయన్నుగణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సత్కరించారు.

## గణతంత్ర దినోత్సవంలో మెరిసిన మండల ఉద్యోగులు



**సీతానగరం జనవరి 26 ప్రభాతవార్త** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉద్యోగులు విధి నిర్వహణలో చూపిన అంకితభావానికి గుర్తుగా ఉత్తమసేవా అవార్డులు అందుకున్నారు. మండలం నుంచి ఎనిమిది మంది అధికారులు మండల అభివృద్ధి అధికారి కే రమేష్ , మండల విద్యాశాఖ అధికారి కే స్వామి నాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మి దేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి పి రాధాకృష్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు కే హరే రామ కృష్ణ, సబ్ రిజిస్టర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బి సునీల్ కిరణ్, పశుసంవర్ధక శాఖ ఆర్ అశోక చక్రవర్తిలు జిల్లా కలెక్టర్ మాధవీలత నుంచి ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. సీతానగరం మండలంలో మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుర్రాల జోష్న, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద, హైస్కూల్ ఆవరణలోనూ ,డిగ్రీ కళాశాల ఆవరణలోనూ, స్థానిక కస్తూర్బా గాంధీ ఆశ్రమం వద్ద వివిధ కార్యాలయాలు సచివాలయాలు, పాఠశాలలు వద్ద 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యు.కొత్తపల్లి, జనవరి 26 ( ప్రభాతవార్త) :** మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్చార్జి ఎంపీడీవో ఎమ్ ఎస్ భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారే సుదా, జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, వాకతిప్ప, కుతుకుడు మిల్లి సర్పంచులు పాలాని దొరబాబు, కర్రి చిన్నారావు, ఎంపీటీసీలు దాకే నాగమహేశ్వరి, రాయుడు విష్ణు, తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ జి వి ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు, కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో ఇన్చార్జి ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ సచివాలయాల వద్ద సిబ్బంది జాతీయ జెండాని ఎగరవేశారు

## హౌసింగ్ ఏఇ నాయుడుకి ఉత్తమ సేవా పురస్కారం



**తుని, జనవరి 26, ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రభుత్వం అందించే సేవా పురస్కారం తుని రూరల్ హౌసింగ్ ఏఈ ముద్రగడ నాయుడు పొందారు. కాకినాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారుల సమక్షంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికశుక్లా చేతుల మీదుగా నాయుడు ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్ళ నిర్మాణ కార్యక్రమాని కి అందిస్తున్న సేవలకు కాను సేవ పురస్కారం లభించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ సేవా పురస్కారం పొందిన హౌసింగ్ ఏఈ ముద్రగడ నాయుడుకు గృహ నిర్మాణ శాఖ సిబ్బందితోపాటు, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగింది



**ఏలేశ్వరం జనవరి 26 (ప్రభాతవార్త):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా అందించే ఉత్తమ సేవ అవార్డులను ఏలేశ్వరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ పొన్నాల, ఈ ఓ పి ఆర్ ఆర్ డి కెవి సూర్యనారాయణ లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు రావడంతో తమకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. వృత్తి పట్ల అంకితభావంతో పని చేసిననాడు అవార్డులు వాటికవే వస్తాయని వారు పేర్కొన్నారు. అవార్డు గ్రహీతలను పలువురు అభినందించారు.

## సరస్వతి శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసాలు

### -జెసిఐ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ



**తుని, జనవరి 26, ప్రభాతవార్త** తుని పట్టణంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యా కేంద్రంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. విద్యాప్రదాయని శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఉపాధ్యాయులు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. జూనియర్స్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ ) తుని శాఖ ఆర్థిక సహకారంతో సమకూర్చిన విద్యాసామాగ్రిని జెసిఐ ప్రతినిధులు చక్కా వినయ్ కుమార్, చక్కా వరప్రసాద్,ఇమ్మిడిశెట్టి కార్తీక్ చిన్నారులకు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో చోడిశెట్టి హేమశంకర్, శ్రీ సరస్వతి శిశు మందిర్ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**ఏలేశ్వరం జనవరి 26 (ప్రభాతవార్త):** 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎం ఈ ఓ బి. అబ్బాయి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) జండా వందనం చేశారు. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, కమిషనర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు

## విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ రాజువొమ్మంగి మండలం, చెరుకుంపాలెం ఎంపీపీ స్కూల్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యా కమిటీ చైర్మన్ అనుపోజు రాజా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను ఏర్పాటు చేయగా, సర్పంచ్ దాసరి. నాగేశ్వరరావు, ఎంపిటిసి మీనవల్లి. సుబ్బారావు, పంచాయతీ కన్వీనర్ మడకం కమలాదేవి, చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పిప్పల వెంకట్రావు, తుమ్మల వెంకట్రావు, నక్కా. గోవిందు, గుర్రం కృష్ణ, నెల్లిపూడి ప్రసాద్, దాసరి అబ్బు, వలంటీరు భూముల లోవరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భాష్యంలో రిపబ్లిక్ డే, శ్రీ పంచమి వేడుకలు



**కొత్తపేట జనవరి26 ప్రభాతవార్త:** కొత్తపేట భాష్యం పాఠశాలలో రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, అదే రోజు శ్రీ పంచమి అవ్వడంతో ముందుగా బాల బాలికలతో జ్ఞానాన్ని ప్రసాదించే సరస్వతి మాతకు పూజలు నిర్వహించి, అనంతరం ప్రిన్సిపాల్ లోకేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, బాల బాలికలతో జాతీయ గీతములు దేశభక్తి గీతములు ఆలపించారు, ముఖ్యంగా విద్యార్థులు దేశానాయకుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి, అనంతరం అధ్యాపకులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ఎందువల్ల జరుపుకుంటున్నాం అనే విషయాన్ని పిల్లలకు బోధించి, డా బి ఆర్ అంబెద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ లాంటి మహనీయుల చరిత్రను విద్యార్థులకు వివరించారు, ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ కె దేవి, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సత్యసాగర్‌కు 3.93 లక్షల ఆర్థిక సాయం



**కొత్తపేట జనవరి26 ప్రభాతవార్త :** ఇటీవల సంక్రాంతి ఉత్సవాల్లో గాయపడ్డ కొత్తపేట సంతోష్ నగర్ కు చెందిన సత్యసాగర్ కు పలువురు దాతలు 3.93 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్యసాగర్ కు ఈరోజు దాతలు సహాయం అందజేశారు. సౌది రియాద్ దేశానికీ సంబంధించి తెలుగు పీపుల్ హెల్ప్ సంఘ సభ్యులు తాటికాయల మురారి, స్వర్ణ తిరుపతి స్వామి ఆధ్వర్యంలో 2 లక్షల 50 వేలు, పేపకాయల సత్యనారాయణ కుటుంబం 1 లక్ష రూపాయలు, చోడపనీడి శిరీష భాస్కరరావు 33 వేల రూపాయలు, కొత్తపేటకు చెందిన మట్టపర్తి శాంతకుమారి సత్యనారాయణ లు 10,000 రూపాయలు బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విళ్ళ మారుతీ ప్రసాద్, పేపకాయల సుబ్బారావు, మట్టపర్తి జితేంద్ర, చోడపనీడి బాబు, చోడపనీడి రామకృష్ణ, పేపకాయల సతీష్, చోడపనీడి మందరాజు, కె. కృష్ణ, రాంబాల కిరణ్, పెద్దిరెడ్డి కాళీ, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యాత్రకు మద్దతు కోరుతూ కరపత్రాలు....




**అమలాపురం, జనవరి 26, (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హద్ సేహద్ జోడి అభిమాన్ యాత్రకు మద్దతు తెలపాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఒంటెద్దు బాబి ఆధ్వర్యంల గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి చేతుల మీదుగా కరపత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంటెద్దు బాబి మాట్లాడుతూ ఇటు కేంద్రం అటు రాష్ట్రంలోను దుష్ట పరిపాలన సాగుతోందని, ఆ పాలన అంతమయ్యి రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. అందుకు కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం అమలాపురంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుగ్గు ప్రసాద్, నాయకులు యార్లగడ్డ రవీంద్ర, పేరి శర్మ, రాయుడు రమణ, త్యాగంటి రవి శంకర్, కట్టోజు శ్రీను, మొల్లేటి వెంకటేశ్వరరావు, సాధనాల చిన సత్యనారాయణ, పెద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పరిష్కారం...



**అమలాపురం రూరల్, జనవరి 26, (ప్రభాతవార్త):** గ్రామాభివృద్దే ధ్యేయంగా ఉత్తమ సేవలందిస్తున్న కామనగరువు గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ఉత్తమ అవార్డును గ్రామ సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ అందుకున్నారు. ఈమెకు అవార్డు రావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, డీపీవో కృష్ణకుమారి, ఆర్డీవో వసంతరాయుడు, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మిబాబు, డిఎల్ పిఓ మల్లిఖార్జునరావు, తహసీల్దార్ పరమట శ్రీ పల్లవి, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, కార్యదర్శి రాజా, జేఏబిసి ఆదినారాయణ, కృష్ణ, సూరిబాబు, సచివాలయ ఉద్యోగులు తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం




**ముమ్మిడివరం జనవరి 26 ప్రభాతవార్త** రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ప్రజలు స్వేచ్ఛ సమానత్వం వంటి ఫలాలు అనుభవిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు ముమ్మిడివరం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ సచివాలయాలు పాఠశాల వద్ద 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఎడ్ల రాంబాబు నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ జి లోవరాజు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఏఎన్ శ్రీనివాస్ ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ బొజ్జ రమణశ్రీ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ ఆర్ రాంబాబు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ దయానా పోలీస్ స్టేషన్ వద్ద సురేష్ బాబు ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు అలాగే అన్ని గ్రామ సచివాలయాల వద్ద కార్యదర్శులు పాఠశాల వద్ద హెచ్ఎంలు జాతీయ పతాకలు ఆవిష్కరించారు

## తాసిల్దార్ కు ఉత్తమ సేవా పురస్కారం



**ముమ్మిడివరం జనవరి 26 ప్రభాతవార్త** విధులు సమర్థవంతంగా నిర్వహించిన ముమ్మిడివరం మండలానికి చెందిన పలువురు అధికారులకు జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అవార్డు లభించింది ఈ అవార్డులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో వారి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఎంపీ చెంత అనురాగ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు ముమ్మిడివరం తాసిల్దార్ ఎడ్ల రాంబాబు ఉత్తమ తాసిల్దార్ గాను కొమానపల్లి విఆర్ఓ వి సత్య కిరణ్ కు ఉత్తమ విఆర్ఓ గాను ముమ్మిడివరం తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఏ మన్యం ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ అవార్డులు లభించాయి అవార్డులు అందుకున్న వీరిని పలువురు అభినందించారు అలాగే ముమ్మిడివరం సబ్ రిజిస్టర్ ఆర్ రాంబాబు కు ఉత్తమ సేవా పురస్కారం అవార్డుల లభించింది అవార్డు అందుకున్న ఆయనను పలువురు అభినందించారు

## వశిష్టాశ్రమంలో సకల దేవతా ప్రతిష్ట మహొత్సవం



**సఖినేటిపల్లి, జనవరి 26, ప్రభాత వార్త:** అంతర్వేది వశిష్ట ఆశ్రమంలో మూడు రోజులపాటు సకల దేవత ప్రాణ ప్రతిష్ట మహోత్సవములు జరగనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రసాదరాజు తెలిపారు. 108 దేవతామూర్తులకు ప్రాణ ప్రతిష్ట చేసి విగ్రహాలను ప్రతిష్టించనున్నట్లు ఆయన తెలిపారు. దేశం నలుమూలల నుండి వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ లు తో చర్చా గోష్టి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో నెలకొన్న చెడు అలవాట్లను క్రమేపీ దూరం చేసేందుకు ప్రతి గ్రామంలోనూ పౌరులకు కౌన్సిలింగ్ తరగతులు ఆశ్రమం ద్వారా నిర్వహించనున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

# విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన కలెక్టర్ శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, జనవరి 26, ప్రభాతవార్త.** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విశేష ప్రతిభ కనబర్చిన వివిధ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు అప్పటికప్పుడు నగదు బహుమతులను కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రకటించారు. ఇందులో ఆదిత్య స్కూల్ అమలాపురం మొదటి స్థానంలో నిలిచి రూ 30,000 నగదు, అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సూర్యనగర్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచి రూ 20,000 నగదు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలంక విద్యార్థులు మూడో స్థానంతో రూ 10,000 నగదు బహుమతిని గెలుచుకున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతీ పాఠశాలలకు రూ 5000 ప్రోత్సాహక నగదు బహుమతులను కలెక్టర్ శుక్లా అందించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మల్ల కంభం ప్రదర్శన. గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది మల్ల కంభం ప్రదర్శన. మల్కిపురం మండలం విశ్వేశ్వ రాయపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి జిల్లా కలెక్టర్ రూ. 10, 000ల నగదు బహుమతిని అందించారు. అలాగే ప్రతీ నెల విశేష ప్రతిభ కనబరిచే ఇద్దరు విద్యార్థులకు ప్రతీ నెల 10వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. వ్యాయామ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రముఖ క్రీడాకారుడు రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్ ను ప్రత్యేకంగా సన్మానించారు.

## వేడుకగా గణతంత్ర దినోత్సవ వేడుక



**అల్లవరం, జనవరి 26, ప్రభాతవార్త** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకను అల్లవరం మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మొగళ్లమూరు లోని అమలాపురం ఎంపీ చింతా అనురాధ క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు ఎంపీ అనురాధ. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, సమా నత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రసాదించిన భారత రాజ్యాంగం ద్వారా మనకు లభించాయని అన్నారు. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో..**

అల్లవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలో జాతీయ జెండాను ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపీడీవో జి.సరోవర్ రావు, కార్యాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొపనాతి కృష్ణమ్మ విగ్రహ ఆవిష్కరణ



**సఖినేటిపల్లి, జనవరి 26, ప్రభాత వార్త:** అంతర్వేది పల్లిపాలెం గ్రామంలో సుమారు 35 లక్షల వ్యయంతో అగ్నుకుల క్షత్రియుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ కాంస్య విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. తొలుత చింతా ముత్యాల రాజు దంపతులు వాడపల్లి బుచ్చిబాబు ఆధ్వర్యంలో విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒడుగు శ్రీను, ఎంపిటిసి పోతాబత్తుల భాస్కర రావు, తిరుమాని ఆచార్యులు, పెద్ద ఎత్తున అగ్నికుల క్షత్రియ నాయకులు పాల్గొన్నారు.

## జివో వన్ రద్ధు కోరుతూ టిడిపి నిరశన



**అమలాపురం, జనవరి26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విధించిన జీవో నెంబర్ వన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిపబ్లిక్ డే సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అమలాపురం లో నిరసన ర్యాలీ చేశారు. పార్టీ నేత మెట్ల ఇంటి వద్ద నుండి ఎన్టీఆర్ మార్గంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు చీకటి జీవో నెంబర్ వన్ ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపించారు. అనంతరం తమ డిమాండ్లపై డాక్టర్ అంబేద్కర్ వినతిపత్రం సమర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, నాయకులు బొర్రా వెంకటేశ్వరరావు, కర్రి రామస్వామి, బత్తుల ప్రసాద్, భాస్కర్ల రామకృష్ణ, వలవల శివరావు, ఒంటెద్దు బాబు, బోనం సత్తిబాబు, పట్టణ ఐటీడీపి అధ్యక్షులు శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు.

## పి.గన్నవరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పి.గన్నవరం జనవరి 26 (ప్రభాతవార్త)** మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఎంపీపీ అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలల విద్యార్థులు సచివాలయ సిబ్బంది జాతీయ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూలక్ష్మి మాట్లాడుతూ దేశ పౌరులు అందరూ దేశభక్తిని కలిగి ఉండి ఐక్యతతో దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పురస్కారం ప్రశంసా పత్రం అందుకున్న పి గన్నవరం ఎస్ఐ పి గంగాభవాని



**పి గన్నవరం జనవరి 26 (ప్రభాతవార్త)** విధి నిర్వహణలో ఉత్తమ సేవా అందించినందుకు గాను పి, గన్నవరం ఎస్ఐ పి, గంగాభవాని గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా మరియు అమలాపురం పార్లమెంటరీ సభ్యురాలు చింతా అనురాధ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తన కర్తవ్యాన్ని శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానన్నారు

## ఉత్తమ వైద్యాధికారి మిగతా మంగాదేవి



**అయినవిల్లి, జనవరి 26 ( ప్రభాత వార్త ) :** ఉత్తమ వైద్యాధికారిణిగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల కేంద్రమైన అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.మంగాదేవికు జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు లభించింది. అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి మంగాదేవి ఉత్తమ సేవలు అందించినందుకు ,అధిక సుఖప్రసవాలు నిర్వహించినందుకు గానూ ,కరోనాకు ఎదురొడ్డి ప్రజల ప్రాణాలను కాపాడడంలో చూపిన మానవత్వానికి జిల్లా స్థాయి ఉత్తమ సేవా వైద్యాధికారిణిగా అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ సేవా పురస్కారాలతో సత్కరించడం వారిలో సంతోషాన్ని నింపింది. ఈ క్రమంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రమైన అమలాపురం జిఎం సి బాలయోగి స్టేడియంలో కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఎంపీ చింతా అనురాధ మంగాదేవిని అభినందిస్తూ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందజేశారు.

### ఉత్తమ జూనియర్ ఇంజనీర్ గా ప్రశంస పత్రాన్ని అందుకున్న సురేష్ కుమార్



**రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త.** గణతంత్ర దినోత్సవ సందర్భంగా విశాఖపట్నం సీతమ్మధార సమీప ఏ.పి.ఈ.పి డి.సి.యల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం సర్కిల్ నుండి ఉత్తమ జూనియర్ ఇంజనీర్ గా రాజవొమ్మంగి సబ్ స్టేషన్ జే.ఇ సురేష్ కుమార్ ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని సి.ఎం. డి సంతోషరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న సురేష్ కుమార్ ను రాజవొమ్మంగి ఎంపీపీ గోము. వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి. రామకృష్ణ, జడ్పిటిసి వడుగుల. జ్యోతి, దాట్ల. వెంకటేష్ రాజు, సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర. మురళీకృష్ణ, రాజేశ్వరి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి. పెద్దిరాజు, జనసేన అధ్యక్షులు బొద్దిరెడ్డి. త్రిమూర్తులు, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు పలువురు అభినందించారు.

# మండల పరిధిలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రావులపాలెం, జనవరి 26 (ప్రభాతవార్త) :** గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం రావులపాలెం మండల పరిధిలోని ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తాసిల్దార్ వివివి సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కర్రి లక్ష్మీ నాగ దేవి, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వెంకట రమణ, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద సర్పంచులు, పిఎంసి చైర్మన్ ల ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. రావులపాలెం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్నత శ్రేణి



కార్యదర్శి వి. యశ్వంత్ రావు, ఆర్టీసి డిపో వద్ద డిపో మేనేజర్ కెడిఎమ్మెస్ కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేడు స్వతంత్ర భారతదేశంలో గణతంత్ర రాజ్యాంగ మార్చిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజని జనవరి 26 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలైన దినోత్సవంగా వివరించారు, 1950 జనవరి 26న భారతదేశము రిపబ్లిక్ గా అవతరించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకొని నివాళు లర్పించుకోవాలన్నారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు ఎందరో సమరయోధుల ఆత్మార్పణ ఫలమన్నారు. ఈ స్వేచ్ఛ, స్వాతంత్రాలు ఉపయోగించుకుని ప్రజలందరూ, శాంతి, సౌభ్రాతృత్వాలుతో జీవిస్తూ, దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ట్రాక్టర్లతో ర్యాలీ

**అమలాపురం రూరల్, జనవరి 26, (ప్రభాత వార్త):** రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త రైతుల ట్రాక్టర్ల ర్యాలీలో భాగంగా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో గురువారం అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి టిటిడి కళ్యాణ మండపం నుండి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్ల ర్యాలీ చెప్పట్టారు. ర్యాలీని ఉద్దేశించి రైతు సంఘాల సమన్వయ సమితి చైర్మన్ యాళ్ళ బ్రహ్మానందం, రైతు పరిరక్షణ సమితి కన్వీనర్ కె సత్తిబాబు, కోకన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, కోనసీమ రైతు పరిరక్షణ సమితి ప్రదాన కార్యదర్శి అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావులు మాట్లాడారు. రైతాంగ నల్ల చట్టాలు రద్దు చేయాలని, సంవత్సర కాలం పాటు జరిగినటువంటి రైతు ఉద్యమంలో కేంద్ర



ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న హామీలను పరిష్కరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధర కేంద్ర ప్రభుత్వమే ప్రకటించాలని పట్టుపట్టారు. రాష్ట్రంలో విద్యుత్ మీటర్లను పెట్టే ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేసారు. జిల్లాలో రైతుల వద్ద నున్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వాటికి తక్షణం డబ్బులు చెల్లించాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా రైతులకు కనీస మద్దతు ధర గ్యారంటీ కల్పించేందుకు చట్టం చేయాలన్నారు. కౌలు రైతుల రుణాలన్నిటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన తప్పుడు కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంతకుమార్, వేగిరాజు వెంకట్రావు, రాయుడు రమణ, సుగ్గు ప్రసాద్, కుడిపూడి శ్రీనివాసరావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు జంపన ప్రసాదరావు, రైతుసంఘం నాయకులు చెల్లిబోయిన తాతారావు, గోపాలకృష్ణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, బుంగ సత్యనారాయణ, ఆకుల లక్ష్మణరావు, పోలిశెట్టి భాస్కరరావు, చిక్కం పెద్దబ్బులు, విత్తనాల రాంబాబూ, దీపాటి గంగాజలం, ఆకన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నగరం ఎస్ఐకు ఉత్తమ సేవా పురస్కారం



**మామిడికుదురు.జనవరి26 ప్రభాతవార్త.** నగరం పోలీసు స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న షేక్ జానీబాషా కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గురువారం డా.బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, గుండాటలు, పేకాటలు నిర్వహించకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గాను ఈ అవార్డు లభించింది. అదేవిధంగా ఎస్.ఐ. ఆదేశానుసారం వెంటనే స్పందించి విధులు నిర్వహించినందుకు పి.అరుణ్ కుమార్ (పి.సి.3508)కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎం.పి.చింతా అనూరాధ, జిల్లా ఎస్.పి.సుధీర్ కుమార్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**మామిడికుదురు. జనవరి26 ప్రభాతవార్త.** మామిడి కుదురు మండల రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం మాజీ సంఘ అధ్యక్షుడు నగరపు సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రజకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సంఘం నూతన అధ్యక్షుడుగా కోటిపల్లి సాయిబాబు, ఉపాధ్యక్షుడుగా గుడిమెల్లంక కాశీ, కార్యదర్శిగా పసుపులేటి వెంకట కుమార్, కోశాధికారిగా పసుపులేటి ధర్మయ్య కమిటీ సభ్యులుగా ఒక్కొక్క గ్రామం నుండి ఒక్కొక్కరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## కిమ్స్ సేవలు ఆదర్శనీయం...

**అమలాపురం రూరల్, జనవరి 26, (ప్రభాత వార్త):** వైద్య రంగంలో కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం అందిస్తున్న వైద్య సేవలు ఎంతో ఆదర్శనీయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కొనియాడారు. కిమ్స్ ఆసుపత్రి అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ జిల్లా స్థాయి పురస్కారాన్ని ప్రకటించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ అవార్డును కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరి కిరణ్ వర్మ , కిమ్స్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ రాజులు అందుకున్నారు. ఈ అవార్డు రావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, కిమ్స్ అధినేత చైతన్య రాజు, ఎండి రవికిరణ్ వర్మ, సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## మండల అధికారులకు సేవా పురస్కారాలు



**సఖినేటిపల్లి, జనవరి 26, ప్రభాత వార్త:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. అమలాపురంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం ఎంపీ అనురాధ చేతుల మీదుగా సఖినేటిపల్లి ఎస్ ఐ అడపా ఫణి మోహన్, డిప్యూటీ తసిల్దార్ సి హెచ్ భాస్కర్, హెల్త్ సూపర్ వైజర్ పి ఎల్ ఎన్ స్వామి, వి ఆర్ ఓ ల సంఘం అధ్యక్షుడు రామ రాజు, ఏ ఎన్ ఎమ్ లు జీ హారతి, కే అనితా కుమారిలు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. సేవా పురస్కారాలు అందుకున్న అధికారులను ఆయా శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిదులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందించారు.

## బాలిక అదృశ్యంపై నానమ్మ ఫిర్యాదు



**ముమ్మిడివరం జనవరి 26 ప్రభాతవార్త** తన మనవరాలు ఇంటి నుండి స్కూల్ కి వెళ్లి కనిపించకుండా పోయిందని ఆ బాలిక నానమ్మ గురువారం ఫిర్యాదు చేసింది ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లెపాలెం శివారు వంగలపూడి వారి పేటకు చెందిన సవరపు అక్కమ్మ మనవరాలు అంజలి 13 ఈ నెల 23వ తేదీన ఇంటి నుండి స్కూలుకు వెళ్లి తిరిగి రాలేదని అక్కమ్మ ఫిర్యాదులో పేర్కొంది అంజలి తల్లిదండ్రులు మరణించడంతో నానమ్మ ఇంటి వద్ద నుండి చదువుకుంటుంది 23వ తేదీన అక్కమ్మ పనికి వెళ్ళిన తర్వాత అంజలి స్కూల్ కి వెళ్లి తిరిగి రాలేదని బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో గురువారం అక్కమ్మ ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కాంగ్రెస్ యాత్ర విజయవంతానికి పూజలు



**అమలాపురం, జనవరి26, ప్రభాతవార్త.** అమలాపురం పట్టణ కాంగె)స్ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఇన్ చార్జ్ అయితాబత్తుల సుభాషిణి పర్యవేక్షణలో విశాఖలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రారాజు ప్రారంభించిన కాంగె)స్ హద్సేహథ్ జోడీ అభిమాన్ యాత్ర విజయవంతం కావాలని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద పూజలు జరిపించారు. ఇన్ చార్జ్ అయితాబత్తుల సుభాషిణి యాత్ర కి సంబంధించిన పాంప్లేట్ విడుదల చేసారు. ముందు గా రూరల్ మండల అధ్యక్షులు కుడుపూడి శీ)నివాసు, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్గ ప)సాద్, యార్లగడ్డ రవీంద్ర, పేరి శర్మ, రాయుడు రమణ, త్యాగంటి రవి శంకర్, కట్టోజు శీ)ను, మెల్లేటి వెంకటేశ్వరావు, సాదనాల చిన సత్యనారాయణ, పెద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గణతంత) వేడుకలు ఘనంగా నిర్వర్తించారు.

## ఉత్తమ సేవకులకు పురస్కారాలు..



**అంబాజీపేట, జనవరి 26, ప్రభాతవార్త..** 74 వ గణతంత్ర వేడుకల సందర్భంగా అంబాజీపేట మండలంలో సేవలందిస్తున్న అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా, అమలాపురం ఎంపీ చింతా అనురాధల చేతుల మీదుగా అంబాజీపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎ. చైతన్యకుమార్, డ్వామా పీడి మధుసూదన్ చేతుల మీదుగా డిబిటి మేనేజర్ (ఉపాధి హామీ పథకం) గా విధులు నిర్వహిస్తున్న అడపా శ్రీ వెంకట కృష్ణ లు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### 150 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ..



అంబాజీపేట, జనవరి 26, (ప్రభాతవార్త) అంబాజీపేట మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఐ.రత్నరాజు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయం, జెడ్పీ హైస్కూలు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎ.చైతన్యకుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలల వద్ద హెచ్‌ఎం, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. గంగలకుర్రు అగ్రహారం జెడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో 150 జాతీయ జెండాను విద్యార్థులు గ్రామ వీధుల్లో ప్రదర్శించారు. జెడ్పీటీసీ బాబిద వరలక్ష్మి, సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ విత్తనాల దుర్గాభవాని, రాయుడు షణ్ముక్, పులిదిండి ఏడుకొండలు, మట్టపర్తి సూర్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులతో పాటు గ్రామంలో ర్యాలీలో పాల్గొన్నారు. ఏ ఏ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన ఎంఎల్సీ



అమలాపురం, జనవరి26,(ప్రభాతవార్త). అమలాపురంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఎంఎల్సీ ఐవి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు పార్క్, బాలికోన్నత పాఠశాల లోను రిపబ్లిక్ డే సందర్భంగా జరిగిన జెండా వందనం లో పాల్గొని ప్రసంగించారు. అలాగే విద్యార్థులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మాజీ కౌన్సిలర్లు వంటెద్దు వెంకన్నాయుడు, ఆశెట్టి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే బిజెపి కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వెంపరాల భాస్కర్ శాస్త్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా వందన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజీ వేమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల వెంకట రామారావు, బిల్డింగ్ వర్క్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల వీరబాబు, ఎస్సీ మోర్చా జోనల్ ఇన్చార్జి దూరి రాజేష్, మహిళా మోర్చా జోనల్ ఇంచార్జ్ చిట్టూరి రాజేశ్వరి, బిజెపి కౌన్సిల్ మెంబర్ దేవదాసు నాగార్జున ప్రసాద్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి ఈశ్వర్ గౌడ్, బొంతు శివాజీ, దాకే వెంకటరావు, చిలకమర్రి సాగర్, అరిగెల తేజ వెంకటేష్ పాల్గొన్నారు.

## భారత్ జోడోయాత్రకు మద్దతుగా పాదయాత్ర..



అంబాజీపేట, జనవరి 26, (ప్రభాతవార్త).. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మద్దతుగా పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాజీపేటలో వాల్ పోస్టర్ ను విడుదల చేసి పాదయాత్ర గురువారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తొలుత అంబాజీపేట బస్ స్టేషన్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ముటపర్తి మోహన్ రావు మాట్లాడుతూ ఈ దేశం లో బీజేపీకి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని, గల్లి పార్టీలు ఎన్ని ఏకమైన కాంగ్రెస్ లేకుండా ఏమీ జరగదన్నారు. బీజేపీ చేస్తున్న అరాచక పరిపాలను ఈ పాదయాత్రలో ప్రజలకు వివరిస్తామని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టం లో ఉన్న హామీలన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తుందన్నారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వం చెప్పింది ఒకటి చేస్తున్నది ఇంకొకటి అన్నారు. ఈ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంను పక్కన పెట్టి రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసి అడగలేక వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ఈ విషయాలు అన్ని ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికలలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలని గద్దె దింపేలా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట, మామిడికుదురు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, గెద్దం వెంకటేశ్వరరావు, పీసీసీ మెంబర్ మాచవరపు శివన్నారాయణ, డీసీసీ కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, అప్పన శ్రీ రామకృష్ణ, ఆదుర్తి నారాయణమూర్తి, కొల్లి సరోజిని, వాకపల్లి రాంబాబు, రామకృష్ణ, పులిదిండి బాలయోగి, హెచ్‌బి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఘనంగా వసంత పంచమి పూజలు



-సామూహిక అక్షరాభ్యాసాలు

గండేపల్లి జనవరి 26 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణం లో గల సరస్వతి దేవి నిలయం నందు మాఘ శుద్ధ పంచమి గురువారం వసంత పంచమి సరస్వతి దేవి జన్మదినోత్సవం సందర్భంగా విశిష్ట పూజలు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. విఘ్నేశ్వర పూజ, అమ్మవారికి విశేష అభిషేకాలు, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు.. ఆదిత్య అధినేతలు డా. నల్లమిల్లి శేషారెడ్డి లక్ష్మీరాజ్యం దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమం లో అత్యధికంగా విచ్చేసిన చిన్నారులకు పలకలు పుస్తకాలు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీస్సులు అందజేశారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ %d% ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కన్ ట్రైన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, ఆదిత్య సిబ్బంది, హాస్టల్ విద్యార్థులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ పురోహితులు , శ్రీరామ్ శర్మ,ప్రసాద్ శర్మ వేద మంత్రోచ్చారణల తో పూజా విధులు నిర్వహించారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు



బిక్కవోలు ప్రభాత వార్త జనవరి 26 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ మాధవి లత చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందించి సత్కరించారు బిక్కవోలు మండలంలో జరిగిన హత్య కేసులు హత్య ప్రయత్నం కేసులు వెంట వెంటనే సాధించి పరిష్కార దిశగా ఉత్తమ సేవలందించిన ఎస్సై బుజ్జి బాబుకి మరియు రెవెన్యూ శాఖ కు సంబంధించి అందరితో మంచిగా ఉంటూ తన సాయం కోరి వచ్చిన వారికి ఉద్యోగ బాధ్యత నిర్వహణలో ఉన్న లేకున్నా సేవలందించిన మహమ్మద్ రజా కు మండల పరిషత్తుకు సంబంధించి ఉదయ్ కు వారి సేవలు గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేసారు. వీరు ప్రశంసా పత్రం లు అందుకోవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలు ,సామాజిక అవసరాలు తీర్చి ఎవరైతే అంకితభావంతో పనిచేస్తారో ఆ అధికారులను ప్రజలు ఎప్పుడూ గుండెలో ఉంచుకొంటారు. ప్రశంసపత్రాలు వారికి అవే వస్తాయి.

# లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

### -మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి



కాకినాడ రూరల్, జనవరి 26 (ప్రభాత వార్త): టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ కుప్పం నుంచి చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కాకినాడ రూరల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండల పరిధిలోని కార్పొరేషన్ ఒకటో డివిజన్ లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' 'ఇంటింటికి మీ అనంతలక్ష్మి' కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలన చేతకాని వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు అంతిమ గడియలు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థి, నిరుద్యోగులు, కార్మిక, ఉద్యోగులు, ప్రతీ ఒక్కరికి అండగా ఉండేందుకు నారా లోకేశ్ 400 రోజులపాటు 4వేల కిలోమీటర్లు చేపట్టబోతున్న పాదయాత్ర ప్రజల్లో ధైర్యాన్ని, చైతన్యాన్ని నింపుతుందన్నారు. ఈ పాదయాత్ర రాబోయే రోజుల్లో టీడీపీ విజయ యాత్రగా మారుతుందన్నారు. ఆయన పాదయాత్ర కాకినాడ జిల్లాలో కూడా చేపడతారని ఆ పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీధర్, పలి వెల త్రిమూర్తులు, బుంగా సింహాద్రి , పాలిక ఉషారాణి సూర్యప్రకాశ్ ,బొజ్జ భవాని, పంపన బుజ్జి ,పిల్లి విజయ్, గోపాల్ కొల్లిబోయిన సూరిబాబు, మాత లక్ష్మణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను స్థానికుడిని.. నా ప్రాంత అభివృద్ధికే నేను పనిచేస్తా : బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ జనవరి 26 (ప్రభాతవార్త) రాజానగరం నియోజకవర్గంలో నేను స్థానికుడిని నా ప్రాంత అభివృద్ధికి నేను శక్తి వంచన లేకుండాపని చేస్తానని జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ నాయకులు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో అన్ని హంగులతో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని వీర మహిళల చేతుల మీదుగా గురువారం ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవ ప్రదంగా చూడాలనే ముఖ్య ఉద్దేశంతో తమ అధినాయకుడుపవన్ కళ్యాణ్ ఆలోచనకి ఆచరణగా ఈ పార్టీ కార్యాలయాన్ని వీర మహిళలతోప్రారంభింపచేసామని,ఇక్కడి నుండి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ సర్వీస్ అయినా పార్టీ కార్యాలయం నుండి ప్రజలకు చేరువగా ఉంటామని, అలాగే ప్రజలకు ఉపయోగపడేలా అంబులెన్సు 24 గంటలు కూడా కార్యాలయం వద్ద అందుబాటులోఉంటాయని వాటినిప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగేఎన్నికల యుద్ధానికి ముందుగా మహా చండి అనే ఒక ప్రచార రథాన్ని ఎంపిక చేసామని దాని ద్వారా నియోజకవర్గంలో జరిగే అక్రమాలపై, ప్రజల శ్రేయస్సుకోరి ప్రజల అభివృద్ధేధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని ప్రచార రథంతో మహాపాదయాత్ర ప్రతి గ్రామం ప్రతి ఇంటికి తిరుగుతామన్నారు. రాజానగరం నియోజక వర్గంలో జనసేన పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి జనసేన పార్టీ జెండాను ఎగురవేసే దిశగా అందరం కృషి చేస్తామని అన్నారు. అధికార పార్టీ పెట్టే ఇబ్బందులను తెలుసుకుని తమ అధినాయకుని దృష్టికి వేదిక



అందిస్తామని అన్నారు. అలాగే నియోజ వర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారదిశగా కంప్యూటర్ సెంటర్లను, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను, ఏర్పాటు చేస్తామని తమనాయకుని ఆమోదంగూర్చి ఎదురుచూస్తున్నామని, ఆమోదం వచ్చిన వెంటనే సెంటర్లను ప్రారంభి స్తామని అన్నారు. తొలుతగాజనవరి 26 రిపబ్లిక్ డేనిపురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం నుండి స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి కొండ వరకు 150 అడుగుల జాతీయ జెండాను ర్యాలీగా బయలుదేరి జెండా ప్రదర్శించారు. నినాదాలు చేస్తూ ప్రజలకు ప్రదర్శింప చేశారు. అనంతరం మహా చండి ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో ప్రతిష్టలు



బిక్కవోలు ప్రభాత వార్త జనవరి26 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మరియు శ్రీ ఆదివరాహ సుదర్శన జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ శిఖర ప్రతిష్ఠా యజ్ఞ మహోత్సవం శ్రీ వైఖానస ఆగమోక్త శాస్త్రోక్తముగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఆలయధర్మకర్త ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి మరియు కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం దేవాలయ అర్చకులు వేణు గోపాలాచార్యులు ఎమ్మెల్యే దంపతులు చే ప్రత్యేక పూజలు గావించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మరో వైకుంఠంగా తీర్చిదిద్దిన మల్లిడి గంగారెడ్డి మరియు కమిటీ సభ్యులను అభినందించారు. అంతేకాకుండా ఈ దేవాలయంలో వరాహ స్వామి విగ్రహం కూడా ప్రతిష్ఠించి పూజలు అందుకునే విధంగా తీర్చిదిద్దారని ఇటువంటిది తిరుపతి తరువాత మన బలభద్రపురం గ్రామంలో మాత్రమే ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి,నల్లమిల్లి రామచంద్రా రెడ్డి,పడాలసుబ్బారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,ఓగిరెడ్డి వెంకట రెడ్డి,తదితర కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తండోపతండాలుగా వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు అనంతరం జరిగిన భారీ అన్న సమారాధన లో వేలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠ

### హాజరైన ఎమ్మెల్యే చంటిబాబు,నెహ్రూ,రాంజీ



గండేపల్లి జనవరి 26 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో కొత్తపేట కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠ జెడ్పిటిసి పోసిన వెంకటలక్ష్మి మంగతాయారు బాబు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులు గా పూజలు, హోమాలు నిర్వహిస్తూ గురువారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు రాంజీ వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి మాజీ సొసైటీ అధ్యక్షులు పరిమిశాలు ఎంతో సహాయ సహకారాలు అందించారని ఆయన చేతుల మీదుగా వినాయకుని విగ్రహ ప్రతిష్ఠ చేయడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు .అదేవిధంగా నియోజకవర్గ పెద్దలు ,గ్రామస్థుల సహాయ సహకారాలతో ఈ ఆలయ నిర్మాణం ప్రతిష్ఠ కార్యక్రమం ఎంతో ఆనందంగా నిర్వహించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ చలగళ్ల దొరబాబు జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ బాబు గ్రామ సర్పంచ్ లలిత ,ఎంపీటీసీ సభ్యులు వివిధ గ్రామ సర్పంచులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పండగ వాతావరణం నెలకొనే విధంగా ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది.

## గొర్రెలకు బొబ్బవ్యాధి సోకకుండా ఉచిత టీకాలు



రావులపాలెం, జనవరి 26 (ప్రభాతవార్త) : గొర్రెలకు బొబ్బ వ్యాధి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత టీకాలు వేస్తున్నట్లు రావులపాలెం పశు వైద్యాధికారి, ఎస్ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం రావులపాలెం పశు వైద్య శాలలో ఆయన మాట్లాడుతూ గొర్రెలకు ఫిబ్రవరి, మార్చి ,నెలల్లో ఎక్కువగా బొబ్బ వ్యాధి వచ్చే ప్రమాదం ఉన్నందున గొర్రె మందలు ఉన్న రైతులు గొర్రెలకు తప్పనిసరిగా పశువర్ధక శాఖ ఇస్తున్న ఉచిత టీకాలను గొర్రెలకు వేయించాలని సూచించారు, ఇప్పటివరకు రావులపాలెం ,ఆత్రేయపురం మండలాల పరిధిలో 15 వందల గొర్రెలకు, టీకాలు వేశామని తెలిపారు. ఇంకా టీకాలు వేయించని రైతులు తమ గొర్రెల వివరాలను స్థానిక పశు వైద్యశాలలో తెలియపరచినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న భీమాల వెంకటేశ్వరరావు



పి గన్నవరం జనవరి 26 (ప్రభాతవార్త) గణతంత్ర దినోత్సవ సందర్భంగా పి గన్నవరం మండలం నాగులంక గ్రామానికి చెందిన అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు భీమాల వెంకటేశ్వరరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు అమలాపురం పార్లమెంటరీ సభ్యులు చింతాఅనూరాధ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా భీమాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2017లో అబ్దుల్ కలాం ట్రస్ట్ స్థాపించి గత ఆరు సంవత్సరాలుగా ఆ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసామన్నారు పి గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికై ఎన్నో అంగులతో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా సుందరంగా తీర్చిదిద్ది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఉత్తమ ప్రభుత్వాసుపత్రిగా పేరు వచ్చేటందుకు కృషి చేశారు. అబ్దుల్ కలాం ట్రస్ట్ ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని నాగులంక ప్రభుత్వ ఆసుపత్రికి కూడా అభివృద్ధి చేసేందుకు తన ట్రస్ట్ ద్వారా కృషి చేస్తానన్నారు వెంకటేశ్వరావ్ కి ప్రశంస పత్రం రావడంతో పి గన్నవరం మండల ప్రజలు పలువురు ఆయనని అభినందించారు

## మండలంలో వాడవాడలఘనంగా 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కోరుకొండ జనవరి 26 (ప్రభాతవార్త) కోరుకొండ మండలంలో వాడవాడలా 74వగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొనిఘనంగా ప్రభుత్వ కార్యాలయాల్లోను, గ్రామాలలోను మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దానిలో భాగంగా తొలుతగా కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఉల్లి సూర్యకుమారి బుజ్జి బాబుల అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పిఎస్ నరేష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి పాపారావు,పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శారదా సతీష్, గ్రామ సచివాలయాల్లోనూ ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అలాగే ప్రైవేట్ వ్యాపార కేంద్రాల్లోనూ, జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు ఆనాటిదేశ నాయకులను, వారు చేసిన త్యాగాలను గుర్తు తెచ్చుకునివారి గురించి పలువురు ప్రసంగించి విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగం వాటి విలువలను గూర్చి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగామండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి ఉల్లి వీర వెంకటసత్య సూర్య కుమారివుల్లి బుజ్జి బాబు,మండల విద్యాశాఖ ధికారి కుశలవ దొర, (ఈవో పీ ఆర్ అండ్ ఆర్ డి) బి. మహేశ్వర ప్రసాద్, ఏపిఎమ్ వెలుగు జయంతి రాజు, ఎస్ఆర్ఈజీస్ ఏపిఓ భ్రమరాంబ, ఆయా కార్యాలయాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో గణతంత్ర వేడుకలు



కాకినాడ సిటీ,జనవరి 26,(ప్రభాతవార్త) నగరపాలక సంస్థ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ కమిషనర్ కే. రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన సుమారు 25 మంది నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. వివిధ విభాగాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ఈ సత్య కుమారి, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిసిపి హరిదాసు, డి ఈ వెంకట్రావు, ఏవో శిరీష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కు ఉత్తమ సేవా పురస్కారం.



మామిడికుదురు.జనవరి26 (ప్రభాతవార్త). రాజోలు డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న దేవళ్ల శ్రీనివాస్ కు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. ఈ మేరకు గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎం.పి.చింతా అనూరాధ చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న శ్రీనివాస్ కు పలువురు అభినందించారు.

## యానాంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన మునిస్వామి

### రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం జనవరి 26,ప్రభాత వార్త:యానాం నియోజకవర్గం యానాం 74వ రిపబ్లిక్ డే వేడుకలను గురువారం యానాం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక జీవిఏ బాలయోగి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం శాంతికి చిహ్నంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్, ఎస్పీ రఘునాయగం తో కలిసి శాంతికపోతాలను, త్రివర్ణ రంగుల బెలూన్లను గాలిలోకి వదిలారు. అనంతరం సాధారణపోలీసు విభాగం, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, హోమ్ గార్డులు, వివిధపాఠశాలల విద్యార్థులు చేసిన కవాతు అందరిని ఆకట్టుకుంది. అనంతరం వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా చేసిన నృత్య, డ్యాన్స్ ప్రదర్శనలు అద్భుతం అలరించాయి. అంతకుముందు టాపులేని జీపులో రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి వివిధ విభాగాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. మార్చ్ ఫాస్ట్ పోలీసు విభాగం ప్రథమస్థానం సాధించింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బాలబాలికలు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ప్రాంతీయపరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయగం నుంచి బహుమతులను స్వీకరించారు. .ఈ కార్యక్రమంలో సిఐ గూటం శివగణేష్, ఎస్ఎస్‌లు బదుగు కనకారావు, కట్ల సుబ్బారావు, శేరు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా జరిగాయి. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ , గాంధీజీ చిత్రపటాలకు ఎంపీపీ గోము వెంకటలక్ష్మి పూల మాలలు వేశారు. ఎంపీడీవో బాపన్న దొర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వంలో స్వాతంత్ర పోరాట యోధులను గుర్తిస్తూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును పెట్టడం జరిగిందన్నారు. హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వలనే నేడు అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం విశిష్ట గుర్తింపు పొందినదని సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. అనంతరం సచివాలయం ద్వారా విశిష్ట సేవలను అందిస్తున్న వారికి ప్రశంసా పత్రాలు, మెమొంటోలను ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీడీవో బాపన్నదొర, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ ఎంపీటీసీలు కనిగిరి గంగ దుర్గ, సుంద్రు లోవలక్ష్మి అందించి అభినందించారు. సెక్రటరీలు శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఎ. కోటేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ కె. రవికిరణ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, మత్స్యశాఖ సహాయకులు దండబూడి శివ సాయి, పశు వైద్య సహాయకులు సోమల కిషోర్ కుమార్, ఏఎన్ఎం జి.సత్యవతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.రాంప్రసాద్, మహిళా పోలీసు కీర్తన, విలేజ్ సర్వేయర్ శ్రీధర్, వీఆర్ఓ కనిగిరి ద్రాక్షాయణి రావు,ఎవర్డ్ అసిస్టెంట్ తమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఈతా సత్యనారాయణ, యం. దుర్గ శ్రీను, కంప్యూటర్ సిబ్బంది శ్రీనివాసరావు పురస్కారాలను అందుకున్నారు, ఈ కార్యక్రమంలో దాట్ల వెంకటేశ్వరరాజు, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కొంగర మురళీకృష్ణ, ఎంపీటీసీలు కనిగిరి గంగదుర్గ సుంద్రు లోవలక్ష్మి, ఐ సి డి యస్ ఏపీవో సురేష్ కుమార్, సీతార్లు విష్ణు, పంచాయితీ కార్యదర్శి మల్లేశ్వరరావు, సప్పా ప్రసాద్, నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, ఏపీఆర్ విద్యార్థులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వై వి సుబ్రమణ్యారావు, జిసిసి కార్యాలయంలో మేనేజర్ విజయలక్ష్మి, ఐ సి డి యస్. ఆఫీసులో సిడిపిఓ మణెమ్మ, బాలికల ఆశ్రమ హైస్కూల్ లో హెచ్ ఎం. నాగసుశీల, ఏపీఆర్ స్కూల్ లో సత్యవేణి, ఏపీఆర్ కాలేజిలో ప్రిన్సిపాల్ ఆర్. విజయ మోహన్ రావు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ తొర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్, అటవీరేంజ్ కార్యాలయంలో రేంజర్ అబ్బాయిదొర జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సింగంపల్లి బాలికల ఆశ్రమ హైస్కూల్ లో హెచ్‌ఎం నాగసుబ్రహ్మణ్యేశ్వరి, జడ్డంగి పోలీస్ స్టేషన్ లో ఎస్‌ఐ కె. షరీఫ్, పిహెచ్ సీలో డా. సుజి, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వారాతి శైలజ, బోర్నగూడెం ఆశ్రమ హైస్కూల్ లో హెచ్.ఎం. ఎఙ్జాశాస్త్రి గ్రామపంచాయితీలో కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# గణతంత్ర దినోత్సవ వేడుకలో మహిళలు



ఈ మట్టి మీద మమకారాన్ని చాటుకొనే అద్భుతమైన క్షణాలవి. దేశభక్తినిగుండెలనిండా నింపుకొని మువ్వన్నెల జెండాని గర్వంగా ఎగరేసే ఆ వేదికపై.. ఈ సారి నారీశక్తి తనని తాను సగర్వంగా చాటుకుంటోంది. ఈ దేశం కోసం మేమున్నాం అంటున్న మహిళాశక్తిలో మన తెలుగమ్మాయీ ఉంది.

**చిన్ననాటి స్ఫూర్తితో...** చిన్నతనంలో టివిలో చూసిన గణతంత్ర దినోత్సవ వేడుకలనే స్ఫూర్తిగా తీసుకుని నేడు భారత వైమానికి దళానికి సారథ్యం వహిస్తోంది తెలుగమ్మాయి. స్క్వాడ్రన్ లీడర్ సింధురెడ్డి. 'అమ్మ సహోద్యోగి భారత వాయుసేనలో ఉండేవారు. అలా అమ్మతో కలిసి బెంగళూరులో వైమానికదళం నిర్వహించే ప్రదర్శనలకు వెళ్లేదాన్ని ఆకాశంలో విమానాల విన్యాసాల చూసి నాకూ గాలిలో అలా విమానాలతో విన్యాసాలు చేయించాలనే ఆశ ఉండేది. ఆ కోరిక నేడిలా తీరుతోంది. వైమానికి దళంలో అడుగుపెట్టాక యుద్ధ హెలికాప్టర్‌లను నడపడం గర్వంగా ఉండేది. ఈ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే అర్హతను సాధించినప్పుడు చిన్నప్పట్నుంచీ నేను చూసిన గణతంత్ర దినోత్సవ వేడుకల వీడియోలు నా కళ్లముందు మెదిలాయి. 144 మంది ఉండే ఈ బృందంలో మరో ముగ్గురు మహిళా ఆఫీసర్లు కూడ ఉన్నారు. వీరందరినీ ముందుండి నడిపించే అవకాశాన్ని అందుకోవడం ఓ మహిళగా గర్వంగా భావిస్తున్నా. ఢిల్లీలో ఒక డిగ్రీ ఉష్ణోగ్రతలో వేకువజామున 3 గంటలకు రిహార్సల్ చేయడం మామూలు విషయం కాదు. అయితే పరేడ్‌ని నడిపించే బాధ్యత ముందు అవేవీ గుర్తుకు రాలేదు. బెస్ట్ మార్చ్ కంటింజెంట్ ట్రోఫీ తీసుకోవాలనే లక్ష్యంతో కష్టపడ్డా. ఈ రంగంలోకి నేను అడుగు పెట్టేటప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి మారింది. అమ్మాయిలకూ అవకాశం చిక్కుతోంది. వైమానిక దళంలో లింగ వివక్షతకు చోటు లేదు. సమాన అవకాశాలున్నాయి ఏ రంగంలోనైనా స్థానాన్ని సంపాదించగల సత్తా మనలో ఉంది. స్పష్టంగా ఓ లక్ష్యం దిశగా అడుగు లేయగలిగితే చాలు. అనుకున్నది సాధించగలం.

**శత్రు విమానాల భరతం పడుతూ..** వాయు క్షిపణి వ్యవస్థ గొప్పతనాన్ని చాటుతూ లెఫ్టినెంట్ చేతనాశర్మ నేతృత్వంలో జరగనున్న



ప్రదర్శన మరోసారి మహిళాశక్తిని చాటనుంది. 'శత్రు విమానాలు, డ్రోన్లను పసిగడుతూ, గగనతల రక్షణలో కీలకమైన బాధ్యతలను నిర్వరిస్తున్నా. క్షిపణి దళాలకు నేతృత్వం వహించే అవకాశం అందుకోవడం నా అదృష్టం' అంటున్న శర్మది ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ ఎజిమెంట్ యూనిట్. భోపాల్ నిట్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. చిన్నప్పటి నుంచి దేశరక్షణలో పాలుపంచుకోవాలను ఆశయాన్ని నెరవేర్చుకున్నారీమె.

**14 ఏళ్ల కల ....** 'నేను మహిళా లెఫ్టినెంట్ కమాండర్‌ను కాదు.. మగవారితో సమానంగా విధులు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ కమాండర్‌ను' అనే 29 ఏళ్ల దిశా అమృత్ ఈ గణతంత్ర దినోత్సవాల్లో 144 ముందున్న నౌకాదళ కవాతు బృందానికి నేతృత్వం నేతృత్వం వహిచ్చారు.. 'మాది మంగళూరు. సాయుధ దళాల్లో చేరి దేశసేవకు అంకితమవ్వాలన్నది నాన్న కల. అది తీరలేదు. కానీ ఆయన మాటలు వింటూ పెరిగిన నేను దేశసేవలో అడుగుపెట్టాలకున్నా. సాయుధ దళాల్లో చేరాలనే కలతో ఎన్‌సిసి క్యాడెట్‌గా చేరా. కర్ణాటకలో కంప్యూటర్ సైన్స్ పూర్తిచేశా. ఆ తర్వాత ప్రవేశ పరీక్ష రాసి నావికాదళంలో చేరి. అండమాన్ నికోబార్ నావిక, వైమానికి కార్యకలాపాల అధికారికా బాధ్యతలు నిర్వరిస్తున్నా. 2008లో నేషనల్ క్యాడెట్





కార్ప్స్ రిపబ్లిక్ టీంలో పాల్గొన్నా. అప్పట్నుంచీ నావికాదళానికి నాయకత్వం వహించాలన్నది నా కల. అదిలా 14 ఏళ్లకు నెరవేరుతోంది' అంటున్న దిశాతోపాటు ఈ ప్రదర్శనలో ప్లటూన్ కమాండర్స్‌గా మరో ఇద్దరు మహిళా లెఫ్టినెంట్‌లూ ఉన్నారు.

**గగుర్పొడిచే విన్యాసాలతో...** ఆయుధాలతో, ద్విచక్రవాహనాలపై విన్యాసాలు చేయడం తనకిష్టమంటారు లెఫ్టినెంట్ డింపుల్ భాటియా. 'డేర్ డెవిల్స్‌గా.. సాహసపూరితమైన ప్రదర్శనలతో మహిళాశక్తిని చాటడమే మా ధ్యేయం. విన్యాసాలు ప్రదర్శించడంలో మా బృందానికి చక్కని అనుభవం ఉంది. ఈ ఏడాదీ అవకాశం



దక్కడం మా అదృష్టం' అంటున్న డింపుల్ 2021 బ్యాచ్‌లో చెన్నై ఆఫీసర్ ట్రెనింగ్ అకాడమీ శిక్షణ ముగించుకు న్నారు. శిక్షణ సమయంలో చేసిన సాహసాలకు వెండిపతకాన్ని కూడా అందుకున్నారు.


**ఒంటెలపై కవాతు...** బిఎస్‌ఎఫ్‌కు చెందిన 12 మంది మహిళలు మొదటిసారి ఒంటెలపై కవాతు నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వీరంతా తమ రాష్ట్రాల సంస్కృతి, కళలు, ప్రతిబింబించేలా జర్దోసీ కళ అద్దిన ప్రత్యేకమైన యూనిఫాం. మేవాడ్ రాజసం ఉట్టిపడేలా తలపాగాలు ధరిస్తారు. ఈ పెరేడ్ కోసం మూడునెలలు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు వీరంతా. ❑

# గుండెను మారుస్తూనే ఉంటారు..



నా గుండె ఆగిపోతుందని అనుకున్నప్పుడల్లా గుండె మార్పిడి శస్త్రచికిత్స జరుగుతుంటుంది. మీరు చదివింది నిజమే. ఇప్పటికి రెండు సార్లు అలా మార్చారు. డైలేటెడ్ కార్డియోమయోపతీ అనే వ్యాధితో పుట్టిన నన్ను అమ్మానాన్న చాలా గారబంగా పెంచారు కండరాల్లో రక్తసరఫరాకు ఆటంకం కలిగి, గుండె పూర్తిగా ఆగిపోతుంది. అప్పుడు ఎవరైనా అవయవ దానం చేస్తే బతుకుతుంటా. ఈ రోజు నేనిలా మీ ముందుండటానికి కారణమైన అవయవ దానంపై అందరికీ అవగాహన కలిగించాలన్నదే నా లక్ష్యం. అలాగే దీనికయ్యే ఖర్చునూ పేదలు తట్టుకోలేరు. అటువంటివారికి తిరిగి జీవితాన్ని అందించడం కోసం 2011లో 'లైట్ ఏ లైఫ్' ఛారిటబుల్ ట్రస్టును స్థాపించా. దీని ద్వారా పేద రోగులకు అవయవ దానంతో పాటు ఆర్థికసాయమూ అందేలా కృషి చేస్తున్నా. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. దీంతో గుండెమార్పిడి జరిగిన కొన్ని నెలల్లోనే వైద్య నిపుణుల సలహాతో బ్యాడ్మింటన్, సైక్లింగ్ వంటి క్రీడలను సాధన చేస్తుంటా. ఏటా అవయవ మార్పిడి జరిగేవారు పాల్గొనే వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లోనూ ఉంటా. దేశ విదేశాల్లో పలుపోటీలు, మారథాన్‌లలోనూ పాల్గొని అవయవదానంపైనా.. గుండె మార్పిడి తర్వాత మంచి జీవనశైలితో ఆరోగ్యంగా ఉండొచ్చని అవగహన కలిగిస్తున్నా. మనకు దక్కిన విలువైన ఈ ఒకే ఒక్క జీవితాన్ని ఆపన్నులకు సాయం కోసమై ఉపయోగించాలన్నదే నా ఆశయం. చివరి శ్వాస వరకు పేద రోగులకు ఆర్థిక చేయూత నందించడానికి కృషి మాత్రం ఆపను. ❑

# మెడపై నెక్లెస్‌లా..



ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు.. మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు. ఇయర్ ఫోన్ ఏది మంచిది ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో మెడపై నెక్లెస్‌లా వాలిపోయి చెవుల్లో చక్కగా బదిగిపోతాయి. హెచ్‌డి క్వాలిటీతో.. ఫోన్ మాట్లాడటంతో పాటు హెచ్‌డి స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. వినసొంపైన బాస్, ట్రిబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీరు మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్టుచేసి 30 అడుగులు పరిధిలో వాడుకో వచ్చు. ఒక్కసారి చార్జ్‌చేస్తే 10 గంటలు పనిచేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అనుసంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్‌ఫోన్‌లు లోపల ఉన్న అయస్కాంతంతోరెండు అతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి అసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలా. ఫోన్‌తో జతకట్టేస్తుంది. ❑

# గ్లిజరిన్‌తో చర్మసొగసు




చలిగాలుల ప్రభావానికి చర్మం సహజత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. గ్లిజరిన్‌తో ముఖాన్ని మెరిసేలా చేయొచ్చు అంటున్నారు నిపుణులు. చర్మాన్ని గ్లిజరిన్ పొడారకుండా సంరక్షించగలదు. ముందుగా మాఖాన్ని మురికి లేకుండా శుభ్రపరచాలి. ఆ తర్వాత గ్లిజరిన్‌లో ముంచిన దూది ఉండతో ముఖాన్ని మృదువుగా తుడవాలి. కన్ను, నోటి వద్ద కాకుండా మిగతా భాగాన్ని మాత్రం తుడిచి పూర్తిగా ఇంకే మరకు ఆరనిస్తే చాలు. ఇది మాయిశ్చ రూజర్‌గా పనిచేయ డమే కాకుండా చర్మరంధ్రాల నుంచి చలిగాలులకు నీరు ఆవిరవ్వకుండా కాపాడి తేమగా ఉంచుతుంది.

**క్లెన్సర్‌గా....** మూడు చెంచాల పాలకు చెంచా గ్లిజరిన్ కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి రాత్రంతా వదిలేయాలి. ఉదయం చల్లని నీటితో కడిగితే ముఖ చర్మ రంధ్రాల్లో మురికి దూరమవుతుంది. బయటికెల్లొచ్చిన తర్వాత ముఖంపై పేరుకొన్న దుమ్ము, ధూళిని దూరం చేయడానికి, అలాగే మేకప్‌ను శుభ్రపనరచ దానికీ ఇది ఉపయోగపడుతుంది. అరకప్పు నీటిలో చెంచాన్నర గ్లిజరిన్, మూడు చెంచాల మొక్కజొన్న పిండి కలిపి చిక్కగా అయ్యేవరకు ఉడికించి చల్లార్చాలి. ఈ పేస్టును ముఖానికి రాసి తడీ పొడిగా ఉన్నప్పుడు గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. ముఖచర్మంపై మురికి పోయి అద్దంలా మెరుస్తుంది.

**టోనర్‌గా..** ముఖాన్ని శుభ్రపరచిన తర్వాత కప్పు నీటిలో రెండు చెంచాల గ్లిజరిన్ కలిపిన మిశ్రమంతో ముఖాన్ని కడిగితే చాలు. చర్మ రంధ్రాలను మూసుకొనేలా చేసి చర్మాని బిగుతుగా మారుస్తుంది. పావుకప్పు గ్లిజరిన్‌కు కప్పున్నర గులాబీ నీటిని కలిపి ముఖాన్ని కడిగినా చాలు. మంచి టోనర్‌గా మారుతుంది. అలాగే సమపాళ్లలో పెట్రోలియం జెల్లీ, గ్లిజరిన్, విటమిన్ ఈ ఆయిల్ కలిపి స్నానానికి ముందు ముఖానికి అప్లై చేసి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత స్నానం చేస్తే ముఖచర్మం పొడారకుండా మృదువుగా మెరుపులీనుతుంది.

**యాంటీఏజింగ్‌గానూ....** ముఖంపై వచ్చే వృద్ధాప్య ఛాయలు, ముడతలు, గీతలను గ్లిజరిన్ తగ్గించు కోవచ్చు. ఒక గుడ్డు తెల్లసొనను గిన్నెలో వేసి చెంచా చొప్పున తేనె, గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్ర మాన్ని మూఖానికి, మెడకు పుట్టించి 20 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగితే చాలు. ఇలా వారానికి రెండు లేదా మూడుసార్లు చేస్తే ముఖంపై గీతలను దూరం చేయొచ్చు. అలాగే చెంచా ముల్తానీ మట్టికి నాలుగుచెంచాల బాదం పొడి, రెండు చెంచాల గ్లిజరిన్ కలిపిన మిశ్ర మాన్ని ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే మొటిమల వల్ల వచ్చే మొండి మచ్చలను మాయం చేయొచ్చు. ❑

# బీట్‌రూట్ రైస్ బాల్స్



కావలసినవి : 1. బీట్‌రూట్ జ్యూస్–ముప్పావు కప్పు , రైస్ పౌడర్– అర కప్పు జొన్నపిండి–1 టేబుల్ స్పూన్, ఉప్పు–తగినంత

**తయారీ :** ముందుగా బీట్‌రూట్ జ్యూస్‌లో కొద్దిగా ఉప్పు వేసుకుని.. చిన్న మంట మీద మరిగించాలి. అనంతరం రైస్ పౌడర్ వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గర పడే సమయంలో మళ్లీ జొన్నపిండి వేసి తిప్పుతూ ఉండాలి. బాగా దగ్గర పడిన తర్వాత చల్లార్చి.. చేతులకు నూనె రాసుకుని.. చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. వాటిని ఆవిరిపై బాగా ఉడికిచుకుని.. కారంగా కావాలంటే పచ్చిమిర్చి, కొత్తిమీర పసుపు, జీలకర్ర , ఆవాలు, కారం, కొద్దిగా ఉప్పువేసుకుని తాలింపు పెట్టుకోవచ్చు. తీపిగా కావాలంటే కొబ్బరి కోరు, బెల్లంకోరు బాగా కలుపుకుని.. అందులో ఈ ఉండలను వేసుకుని సర్వ్ చేసుకోవచ్చు. ❑

# దీంతో మరకలు మాయం



వంటచేసే హడావుడిలో.. ఆహార పదార్థాలు చెల్లాచెదురు అవుతాయి. నూనె, పాలూ వంటి ద్రవ పదార్థాలు ఒలుకుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు వాటిని క్లాత్‌తో తుడవడం, తిరిగి దాన్ని శుభ్రపరచడం వంటి పనులు ఎక్కువ సమయం తీసుకుంటాయి. పైగా ఓ పట్టాన వాటి తాలూకు వ్యర్థాలూ, జిడ్డూ వదలవు. అయితే ఇప్పుడా బాధ అక్కర్లేదు మైక్రోఫైబర్‌తో తయారు చేసిన కిచెన్ క్లాత్‌లు ఈ సమస్యని తీరుస్తున్నాయి. ఇవి నీటిని ఇట్టే పీల్చుకుంటాయి. జిడ్డుని గ్రహించవు. కాబట్టి వీటిని వినియోగిం చడం చాలా సులువు. ❑

# ఆదరణే ఔషధమని గుర్తించండి!

వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మను చావు భయం వెంటాడుతున్నది. 55 ఏళ్ళ వయస్సు కే ఆమెలో చనిపోతానన్న భయం కలుగుతున్నది. దీంతో బాగా దిగులుపడి క్షీణించిపోతున్నది. రాత్రి పూట సరిగా నిద్రపట్టడం లేదు. పగలు ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు కొంత బాగుంటుంది. ఒంటరిగా వున్న సమయంలో చనిపోతానన్న ఆలోచనలు కలవరపరుస్తుంటాయి. రెండేళ్ళ క్రితం అమ్మ, నాన్న ఇద్దరికి కొవిడ్ వచ్చింది. నెల రోజులు చికిత్స చేసినా నాన్నను బ్రతికించుకోలేక పోయాం. అమ్మ అతి కష్టం మీద కోలుకున్నది. అన్నయ్య అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. కొవిడ్ నిబంధనల వల్ల నాన్న చనిపోయినపుడు అన్నయ్య రాలేకపోయారు. తరువాత ఒకసారి వచ్చి ఇక్కడే పదిరోజులు ఉండి అమ్మను ఓదార్చి అవసరానికి సరిపడా డబ్బు ఇచ్చి వెళ్ళారు. ఒంటరిగా ఉంటే మరింత దిగులు పడుతుందని చెప్పి మా ఇంటికి తీసుకొచ్చాం. నేను, నా భర్త ఉద్యోగాలు చేస్తున్నందును ఉదయం వెళ్ళి సాయత్రం వస్తాం. మా పదేళ్ల పాప కూడ ఉదయం స్కూలుకు వెళ్ళి సాయంత్రం వస్తుంది. మా ఇంట్లో అందరం ఉన్నా అమ్మ సాయంత్రం వరకు ఒంటరిగానే ఉంటుంది. మేము ఉన్నది పెద్ద అపార్ట్‌మెంట్ అయినా ఎవరి ఇంట్లో వారు ఉంటారు తప్ప, కలసి కబుర్లు చెప్పుకోవడం తక్కువ. దీంతో దాదాపుగా రోజంతా ఆమె ఒక్కతే ఇంట్లో ఉంటుంది. పల్లెలో ఉన్నా బాగుండేది, నలుగురు కలసి మాట్లాడుకునే వారం అంటూ బాధపడుతున్నది. ఆమె పుట్టింది పల్లెటూరే అయినా ఇప్పుడు అక్కడ మాకు ఎవరూ లేరు. మా అమ్మకు పెళ్లయిన తరువాత అమ్మమ్మ వాళ్ళు ఊరిలో ఉన్న పొలం, ఇల్లు అమ్మేసి పట్టణానికి వచ్చేశారు. ఆమె చనిపోతానన్న భయం వల్ల నీరసించి పోతున్నది. అప్పుడప్పుడు చనిపోతే ఈ మానసిక క్షోభ ఉండదు కదా అంటుంది. అలాగే ఆత్మహత్య చేసుకుంటే మంచిదంటుంది. ఆమె మాటలు విని ఒక్కోసారి మాపాపకూడ ఏడుస్తున్నది. ఇటీవల ఆమెకు నిద్రపట్టి, బాగా ఆకలి వేసేందుకు ఏదైనా మందులు ఇమ్మని డాక్టరు వద్దకు వెళ్ళాం. ఆయన అన్ని పరీక్షలు చేసి శారీరక లోపం ఏదీ లేదని ఆమె అనవసరంగా భయపడి డిప్రెషన్‌కు గురవుతున్నదని చెప్పారు. నాస్నేహితురాలు ఒకామె మాట్లాడుతూ సైకియాట్రిస్టు మందులు ఇస్తారని, సైకాలజిస్టు కౌన్సెలింగ్ ద్వారా తగ్గిస్తారని చెప్పారు. కౌన్సెలింగ్ అంటే మాటలు చెప్పడమే కదా? ఆ మాటలు మేము కూడా చెపుతున్నాం. అయినా ఆమెలో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పుడు ఆమెకు కౌన్సెలింగ్ చేయిస్తే చాలా? లేక చికిత్స తప్పని సరి అంటారా! తెలుపగలరు.

– రమణి, విజయవాడ

**జవాబు:** అమ్మా చాలా సందర్భాల్లో మాటే మంత్రంలా పని చేస్తుంది. ఆదరణ ఔషధంలా బాధల్ని తగ్గిస్తుంది. అయితే సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హార్మోను లేదా రసాయనాల అసమతుల్యత ఏర్పడినపుడు చికిత్స చేయాల్సి ఉంటుంది. అంటే మాటలకు తగ్గని రుగ్మతలకు మందులు తప్పనిసరి. ఇక మీ అమ్మగారి విషయానికి వస్తే ఆమె సమస్యకు ఒంటరి తనమే ప్రధాన కారణంగా భావించాల్సి వస్తుంది. మీ నాన్న చనిపోవడం ఆమె తీవ్రస్థాయి కొవిడ్ సమస్యను ఎదుర్కోవడం వల్ల ఆమె ఆలోచనల్లో మార్పులు వచ్చాయి. ఒక విధంగా చెప్పాలంటే ఆమె ప్రతికూల ఆలోచనలతో సతమతమవు తున్నది. దీర్ఘకాలిక సమస్యలు, ఒత్తిళ్ళు సహజంగా మనిషిని కృంగదీస్తాయి. దీనినే డిప్రెషన్ అంటాం. డిప్రెషన్ వల్ల కొందరిలో చనిపోతామన్న భయం, ఆత్మహత్య భావనకలుగుతుంది. సాధారణంగా డిప్రెషన్‌కు గురైన వారు నిద్ర, ఆహారాలకు దూరమవుతుంటారు. ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత కోల్పోతుంటారు. వ్యాకులత, ఆందోళనకు గురవుతుంటారు. ఆసక్తి ఉత్సాహం కోల్పోయి, అలసట, నీరసం, నిస్సత్తువకు గురవుతుంటారు. జ్ఞాపక శక్తి కూడా క్షీణిస్తుంటుం టుంది. బరువు తగ్గడం లేదా పెరగడం జరుగుతుంది.



కొందరు అతిగా తినడం, కొందరు సరిగా తినకపోవడం జరుగుతుంటుంది. ఆత్మన్యూనత, అపరాధభావం వ్యక్తపరుస్తుంటారు. దీనికి ప్రతికూల భావాలు, పరిసరాలు కారణం కావచ్చు. అలాగే భౌతిక మార్పులు, రసాయనాల అసమతుల్యత లాంటివి మూలాలుగా మారవచ్చు. ఇలాంటి దశలో వారితో మాట్లాడి వారి బాధలు పంచుకుంటే ఉపశమనం పొందుతారు. మీ సమస్యను అర్థం చేసుకున్నాను అన్న మాట అన్నింటికంటే శక్తివంతంగా పని చేస్తుందని పరిశోధనల్లో తేలింది. వారి భావాలను పంచుకుంటే బాధలనుంచి ఉపశమనం పొందుతారు. అర్థం చేసుకోకుండా అనవసరమైన హితోపదేశాలు, సూచనలు చేస్తే వారిలో విసుగు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి మీరు చెప్పేమాటలకు సైకాజిస్టు చేసే కౌన్సెలింగ్‌కు చాల తేడా ఉంటుంది. కాబట్టి ముందు ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. అలాగే ఆమెకు మంచి వ్యాపకం, అభిరుచులను కల్పించండి. రోజు కొద్దిసేపు నలుగురి మధ్య గడిపే అవకాశం కల్పించండి. సమతుల ఆహారం సమకూర్చండి. కుటుంబ సభ్యులు అందరు కలిసి కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేయండి. రోజు ఉదయం, సాయంత్రం కనీసం వాకింగ్ చేసేలా చూడండి. యోగ, ధ్యానం అలవరిస్తే మంచిది. వారంలో ఒక రోజైనా బయటికి తీసుకెళ్లండి. తప్పకుండా ఆమె డిప్రెషన్ నుంచి బయట పడుతుంది. ఇవేవీ పనిచేయకుంటే మాత్రం మందులు వాడండి. మీ అమ్మ విషయంలో ఆదరణే ఔషధం అని గుర్తించండి. ❑

# విద్యాసిద్ధిదాయిని

ఆధ్యాత్మికం





మానవ జీవన చైతన్య దిశానిర్దేశం చదువు, సంస్కారజ్ఞానాన్ని ప్రసాదించు చదవుల తల్లి జ్ఞాన సరస్వతి దేవి.


'శ్రీ' అనే శబ్దం శక్తి స్వరూపాన్ని వివరిస్తుంది. 'విద్' ధాతువునుండి విద్యశబ్దం ఏర్పడుతోంది మరియు దీని ముఖ్యార్థం జ్ఞానముగా చెప్పుకోవచ్చును. జ్ఞానాన్ని పరబ్రహ్మ రూపంగా కూడా చెప్పుకోవచ్చును. శుభ కార్యక్రమానికి ముందుగా వాక్కునకు నమస్కరిస్తారు. ఉచ్చారణా దోషాలు కలుగకుండా ప్రార్థన చేస్తారు ఉద్చారణా దోషాలు లేని వాక్కు అద్భుత ఫలితానిస్తుంది. జ్ఞాన సముపార్జనకు మానసిక ఏకాగ్రత ముఖ్యము మానసిక ఏకాగ్రతకు ధ్యానము ప్రధానము ధ్యానానికి విద్య మైలం. విద్య అంతర్ముఖ, బహిర్ముఖ ఉద్దీపన కలుగచేస్తుంది. సక కళలకు, విద్యకు అధిదేవత శ్రీ సరస్వతీదేవి. గాయత్రీ ఉపాసలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కనబడుతుంది. సరస్వతీదేవిని గాయత్రి మాతగా భావిస్తూ ప్రార్థన చేస్తారు. "సర్వవర్ణే మహాదేవి సన్ధ్యావిద్యే సరస్వతి', సరస్వతీ మాహయామి..' సరస్వత్యై నమ.. అంటూ నమస్కరిస్తారు. సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి, విద్యారంభం కరాష్యామి..' అంటూ విద్యా భ్యాసము ప్రారంభిస్తారు. అగ్ని కార్యక్రమాలలో కూడా సరస్వతీ దేవి ప్రార్థన కనిపిస్తుంది. ఋగ్వేదంలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కలదు. ఈ విధంగా సరస్వతీదేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముప్జాన కార్య క్రమాలలో, పితృకార్యములలో, దేవతాపూజా విధానాలలో కనిపిస్తుంది. ఋగ్వేదంలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కలదు. ఈ విధంగా సరస్వతీదేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముపార్జన కార్యక్రమాలలో, పితృకార్యములలో, దేవతాపూజా విధానాలలో కనిపిస్తుంది. సరస్వతీ కటాక్షం లేకుండా ఎటు వంటి జ్ఞాన సముపార్జన జరుగదు. జ్ఞానసముపార్జన లేని జీవితం వ్యర్థమౌతుంది. సరస్వతీదేవి పరమ సాత్విక మూర్తి. ఆమె వీణ ధరించి, పుస్తకం చేబూని, హంస వాహనముపై ధవళవస్త్రాలం కరణలో, నిర్మలంగా, ప్రశాంతంగా దర్శనమి స్తుంది. 'హంస'ను పరబ్రహ్మంగా కీర్తిస్తారు. పద కవితా పితామహుడైన అన్నమాచార్యుడు శ్రీవేకంటేశ్వరుని హంసగా అభివర్ణిడు. హంసకు పాల నుండి నీటిని వేరుపరచే అద్భుతమైన శక్తివుంది. అంటే మంచిని గ్రహించి, చెడును విస్మరించ టం అని దీని అర్థం. 'సరస్వతి' అనే పదం తనను తాను తెలుసుకు శక్తి అని కూడా చెప్ప వచ్చును. ఈ శక్తి జ్ఞానులకు మాత్ర మే సాధ్యం. అటువంటి జ్ఞానానికి, సర్వ కళలకు అధిదేవతైన శ్రీసరస్వతీదేవి మాఘ శుద్ధ పంచమినాడు జన్మించి నట్లుగా చెబుతారు. మాఘమాసం శిశర ఋతువులో వచ్చినప్పటికి, వసంతృతువుకు స్వాత సన్నాహాలు ప్రారంభ మవుతాయి. ఇదే రోజును శ్రీపంచమిగాను, మదన పంచమిగాను వసంతపంచమి గాను కూడా జరుపుకుంటారు. సరస్వతీదేవిని బ్రహ్మ తనకు తోడుగా ఉండటానికి సృజించాడని, విష్ణువు సృజిం చాడని విష్ణుపురాణంలోను, దుర్గా మాత సృజించినదని దేవీభాగవతంలోను కనబడుతుంది. సరస్వతీదేవికి శారదాదేవి, హంసవాహిని, బుద్ధిరాత్రి, వరదాయని, కౌమారి మొదలగు పేర్లు కలవు. సరస్వతీ పురాణంలో దక్షిణామూర్తి, బ్రహ్మ, విష్ణువు, పరమేశ్వ రుడు, శ్రీరాముడు, గణపతి, కుమారస్వామి, వాల్మీకి, వ్యాసుడు, ఇంద్రుడు, సూర్యుడు, శంకరాచార్యుడు మొదలైనవారు స్తుతించిన స్తోత్రాలు కనబడతాయి. సరస్వతీదేవి కరుణతో విశేషజ్ఞానము, వాక్సుద్ధి, మంత్ర సిద్ధి, జ్ఞానసిద్ధి, ధారణాసిద్ధి, మేధాసిద్ధి కలుగుతుంది.

– డా. దేవులపల్లి పద్మజ

# శర్వానంద్ నిశ్చితార్థ వేడుక



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ తాజాగా ఒకేఒక జీవితం మూవీ ద్వారా ఆడియెన్స్‌ను అలరించి మంచి సక్సెస్ అందుకున్నారు. త్వరలో శ్రీరామ్ ఆదిత్యతో మరో మూవీ చేయనున్నారు. ఇదిలా ఉండగా శర్వానంద్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్న సంగతి తెలిసిందే. తాజాగా గురువారం హైదరా బాద్‌లో శర్వానంద్, రక్షితరెడ్డిల ఎంగేజ్మెంట్ ఎంతో గ్రాండ్‌గా జరిగింది.. పలువురు సినీ ప్రముఖులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు పాల్గొన్నారు.త్వరలో శర్వానంద్ వివాహ వేడుక తేదీని



ప్రకటించనున్నారు.. తమ అభిమాన హీరో పెళ్లిపీటలు ఎక్కుబోతుండటంతో ఫ్యాన్స్ ఆయనకు సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు సంబంధించి హాజరైన సెలబ్రిటీల ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.

## హీరో రక్షిత్ 'ఆపరేషన్ రావణ్'

పలాస 1978 లాంటి పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌తో అఖండ విజయం సాధించటమే కాకుండా పలువురు చిత్ర ప్రముఖులు, విమ ర్శకుల ప్రశంసలు అందుకున్నారు. న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా కొత్త చిత్రం 'ఆపరేషన్ రావణ్'లో యువనటుడు రక్షిత్ అట్లూరి హీరోగా, సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిం చారు.. ఈచిత్రంలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్,నటుడు చరణ్‌రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ నటిస్తున్నారు.. ఈచిత్రం తో వెంకట సత్యదర్శకుడిగా పరిచయం






అవుతున్నారు.. నీ ఆలోచనలే నీ శత్రువులు అనే క్యాప్షన్‌తో రక్షిత ఉన్నఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేఘా అండ్ ఓమేఘా విద్యా సంస్థల వైస్‌చైర్‌పర్సన్ మాలతిరెడ్డి లాంచ్ చేశారు.. ఈ టైటిల్ పోస్టర్‌లో ఉత్కంఠంగా హైవే, సిటీ, ఇతర విజువల్స్ ఉండటం చిత్రంపై అంచనాలు కల్గిస్తోంది.. ద్యాన్ అట్లూరి నిర్మాణంలో షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో నిమగ్నమైన ఈచిత్రం యూనిట్ నుంచి మరిన్ని వివరాలు త్వరలో వెలువడనున్నాయి.

## ఫ్యామిలీ డ్రామా 'సోదర సోదరీమణులారా'


నూతన దర్శకుడు రఘుపతి రెడ్డి రచన, దర్శకత్వంలో కమల్ కామరాజు, అపర్ణాదేవి ప్రధాన పాత్రల్లో 9 ఇఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, ఐఆర్ మూవీస్ బ్యానర్లు సంయుక్తంగా విజయ్ కుమార్ పైండ్ల నిర్మిస్తున్న చిత్రం సోదర సోదరీమణులారా.. ఆకట్టుకునే టైటిల్‌తో రూపొందిన ఈచిత్రం ఇటీవల చిత్రీకరణ పూర్తిచేసుకుంది. పక్కా స్క్రిప్టుతో పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో 35రోజుల్లో



తెరకెక్కిన ఈచిత్రం హార్ట్ టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా ప్రేక్షకులను అలరించనుంది.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలుతెలుపుతూ యూనిట్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. సిస్టర్స్ అండ్ బ్రదర్స్ టాగ్‌లైన్‌తో కమల్ కామరాజు, అపర్ణాదేవి ఎమోషనల్ లుక్‌తో ఉన్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ చూడాగానే ఆకట్టుకుంది.. టైటిల్ పోస్టర్‌తోనే అందరూ అన్వయించుకునే పాత్రలతో రియాలిస్టిక్ డ్రామాగా ఈసినిమా ఉండనుంది అనే ఫీలింగ్ కల్గిస్తోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని సమ్మర్‌లో విడుదల చేయనున్నారు. సిట్యువేషన్ పరంగా వచ్చే 3 పాటలున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'విక్టరీ' వెంకటేష్ 'సైంధవ్' ప్రారంభం

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్‌మూవీ 'సైంధవ్'. గురువారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. హీరో నాని,రానా దగ్గుబాటి, నాగ






చైతన్య, నిర్మాత సురేష్‌బాబు, దిల్ రాజు, కె.రాఘవేంద్ర రావు, నిర్మాతలు మైత్రీ నవీన్, శిరీష్, వైరా మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల, 14రీల్స్ ప్లస్ గోపీ ఆచంట, దర్శకుడు విమల్‌కృష్ణ, షైన్‌స్క్రీన్ నిర్మాత సాహు గారపాటి, ఎస్‌ఎల్‌వి సినిమాస్ సుధాకర్ చెరుకూరి, బండ్ల గణేష్, సితార నాగవంశీ, డైరెక్టర్ బి.గోపాల్, ఎంఎస్ రాజు, నిర్మాత బెల్లంకొండ సురేష్, జెమినీ కిరణ్, జీసినిమాస్ ప్రసాద్ నిమ్మకాయల, రంజిత్ మూవీస్ దామోదర్ ప్రసాద్, క్లాసిక్ సుధీర్, నిజాం శశి ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రానా దగ్గుబాటి, నాగచైతన్య, సురేష్‌బాబు స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. కె.రాఘవేంద్రరావు క్లాప్ బోర్డ్ ఇవ్వగా, దిల్‌రాజు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. తొలి సన్నివేశానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. సైంధవ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.. తాజాగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉన్న వీడియో భారీ అంచనాలను నెలకొల్పిం ది..సైంధవ భారీ స్థాయిలో రూపొందనుంది.. ఇది వెంకటేష్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా నిలవనుంది,ఇతర నటీనటుల వివరాలను త్వరలో మేకర్స్ ప్రకటించనున్నారు. అన్ని దక్షిణాది భాషలతో పాటు హిందీలోను విడుదల కానుంది.




**టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్.. ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రైటర్‌పద్మభూషణ్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో సుహాస్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

## 'రైటర్ పద్మభూషణ్' అందరికీ కనెక్ట్ అవుతాడు



**ఈచిత్రం ప్రయాణం ఎలా మొదలైంది?**

ప్రశాంత్ కలర్ ఫొటో సినిమాకు సహాయ దర్శకుడు.. తర్వా త ఫ్యామిలీ డ్రామా అనే సినిమా చేశాను.. దానికి ప్రశాంత్ రైటర్.. తను అలా పరిచయం.. కలర్‌ఫొటో తర్వాత ఈ కథ చెప్పాడు.. చాలా ఎక్సయిట్ అయ్యాను.. నిర్మాతలు అనురాగ్, శరత్‌కి చెప్పాం..వారు ఎక్సయిట్ అయి వెంటనే తెరకెక్కించారు.

**అంత ఎక్సయిట్ అయిన పాయింట్ ఏంటి?**

సినిమా అంతా చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటుంది. ముఖ్యం గా క్లైమాక్స్‌కు అందరూ కనెక్ట్ అవుతారు.. రైటర్ పద్మభూషణ్ కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తాడు. ఇందులో అనుమానమే లేదు.

**ఈచిత్రంలో సస్పెన్స్ ట్విస్ట్ ఎలిమెంట్స్ ఉంటాయా?**

ఉంటాయి.. ఫస్ట్‌హాఫ్‌లో రెండు, సెకండాఫ్‌లో మూడు ట్విస్టులు వస్తాయి. క్లైమాక్స్‌లో ఇంకా మంచి ట్విస్ట్ ఉంటుంది. ప్రతి మలుపుని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు.

**కొత్త దర్శకులతో పనిచేయటం రిస్క్ కదా?**

నేను కొత్తవాడినే కదండీ.. ఛాయ్‌బిస్కెట్‌లో కొత్తవాళ్లు రాసిన స్క్రిప్టులతోనే నాకు పేరు, అవకాశాలు వచ్చాయి.. వాళ్ల కథలు బావుంటాయి.. ప్రేక్షకులకు నచ్చుతాయనే నమ్మకం ఆశతో మేం అంతా ఒక టీంగా ప్రయాణం చేస్తున్నాం.

**చెప్పిన టైం కంటే ముందే సెట్స్‌లో ఉంటారట కదా?**

కొంచెం ముందే వెళ్లిపోతే పనులు సరైన సమయంలో జరుగుతాయి.. హను రాఘవపూడి, శివ నిర్వాణ లాంటి దర్శకులతో పనిచేస్తున్నపుడు అది అలవాటైంది.. వాళ్లు ఉదయం 5 గంటలకే సెట్‌లో ఉంటారు. అలా ఉండటం వలన పనులు ఫాస్ట్‌గా నడుస్తాయి.. ఈసినిమాకు 60 రోజులు అనుకున్నాం.. కానీ 43రోజుల్లోనే పూర్తిచేశామంటే దానికి కారణం ఇదే..

**ఇది మీ మొదటి థియేటర్ రిలీజ్ మూవీ... ఇంకా విడుదల కాకముందే చాలా సినిమాలు లైన్‌లో పెట్టినట్టు ఉన్నారు?**

తర్వాత సినిమా గీతా ఆర్ట్స్ 2లో వస్తోంది. షూటింగ్ పూర్తయింది.. తర్వాత ఆనందరావు అడ్వెంచర్స్ అనే మరో సినిమా చేస్తున్నాను.. అన్ని మంచి కథలు.. త్వరగా పర్తిచేసి ప్రేక్షకులకు చూపించాలనే ఎక్సయిట్‌మెంట్ ఉంది.

**ఈ కథకునిర్మాతలను మీరు ఒప్పించారా? లేదా దర్శకుడా?**

కంటెంట్ తనదే కాబట్టి ఆ బాధ్యత తనపైనేఉంటుంది.. అయితే నేను ఒక సోర్స్‌గా మాత్రమే ఉన్నాను.. మా హోం బ్యానర్ కాబట్టి ఒకసారి కథ వినండని చెప్పాను.. ఈ కంటెంట్‌కి ఎవరైనా ఎక్సయిట్ అవుతారు.. చాలా మంచి కంటెంట్.. ట్రైలర్‌లో చెప్పనిది ఒకటి సినిమాలో వస్తుంది. సినిమా చూసిన తర్వాత అది అర్థమవుతుంది.

**మీ కథలను ఎలా జడ్జ్ చేస్తారు?**

దీని కోసం పెద్ద ఆలోచించి లెక్కలు వేసుకోవటం ఉండదు.. కథ వింటున్నపుడు నేను ఎలా ఎంజాయ్ , ఎక్సయిట్ అవుతున్నానో చూస్తాను. డబ్బులు పెట్టే నిర్మాతలకు కూడ అదే ఎక్సయిట్‌మెంట్ ఉందో లేదో చూసుకుంటాను.. ఇలా అందరూ ఉత్సాహంగా ఉంటేనే చేయొచ్చనే నమ్మకం వస్తుంది..

**మీరు చేసిన చిత్రాల్లో బాగా నచ్చిన చిత్రాలు?**

కలర్‌ఫొటో, నా కెరీర్‌కి ఒక టర్నింగ్ పాయింట్.ఆ సినిమా చాలా ఇష్టం. అలాగే తెరపై నన్ను నేను చూసుకున్న చిత్రం మిజిలీ.. అలా తెరపై చూసుకోవటంలో ఆ ఆనందమే వేరు

**ఈచిత్రం గురించి ప్రేక్షకులకు ఏం చెబుతారు?**

ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారు. హెవీ హార్ట్ ఫీలింగ్‌తో మంచి చిరునవ్వుతో బయటకు వస్తారు.. మంచి సినిమా చేశారని అభినందిస్తారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు.

## 'దర్శకేంద్రుడు' నిర్మాణంలో 'సర్కారు నౌకరి'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్‌కె టెలీషో ప్రై.లి. బ్యానర్‌పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో సర్కారు నౌకరి.. అనే నూతన చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నూతన నటి భావనా వళపండల్ హీరోయిన్‌గా ఈచిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్ నిర్మాత ప్రసాద్ నిమ్మకాయల, కెమెరా స్విచ్ఛాన్ చేశారు. మ్యాంగో మీడియా అధినేత,



గాయని సునీత భర్త రామ్ వీరపనేని గౌరవదర్శకత్వం వహించారు.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దేవుడిపటాలపై క్లాప్ ఇచ్చారు. అనంతరం హీరో, హీరోయిన్లపై తీసిన తొలిషాట్‌కు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా, గాయని సునీత కెమెరా స్విచ్ఛాన్ చేశారు.. ఫిబ్రవరి 6 నుంచి నిరవధికంగా షూటింగ్ జరుపుకోనున్న ఈచిత్రంలో ఆకాష్, భావనా వళపండల్ , తనికెళ్లభరణి, సూర్య సాయి శ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, రాజేశ్వరరి ముళ్లపూడి, రమ్య పొందూరి , త్రినాధ్ తదతరులు నటిస్తున్నారు.

## సత్యదేవ్ పాన్‌ఇండియా మూవీ 'జీబ్రా'

వెర్సటైల్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు.. సత్యదేవ్, డాలీ ధనంజయ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్టు.. కాగా రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం ఈచిత్రం టైటిల్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రానికి జీబ్రా అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారుచేశారు. టైటిల్ లోగోకు స్పీడోమీటర్ అమర్చబడి ఉంది.. దీనిలో చెస్ ఫీనస్ వైట్ నైట్, బ్లాక్ నైట్ లని కూడ గమనించవచ్చు.. చెస్ ఆటలో నైట్ ఒక తెలివైన మూవ్.. టైటిల్ మాదిరిగానే టైటిల్ పోస్టర్ కూడ ఆకట్టుకునేలా ఉంది.. ఇది తప్పకుండా సినిమాపై ఆసక్తిని కల్గిస్తోంది.. పద్మజ ఫిలింస్ ప్రై.లి. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్‌ఎన్‌రెడ్డి , బాల సుందరం, దినేషన్ సుందరం నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్, జెనిఫర్ పిచనెటో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వెటరన్ యాక్టర్ సత్యరాజ్ ఈసినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నారు.. సత్య ఆకల, సునీల్ ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. టీం 50 రోజుల మొదటి షెడ్యూల్‌ను పూర్తిచేసింది.. మిగిలిన షూటింగ్ హైదరాబాద్, కోల్‌కతా, ముంబై ప్రాంతాల్లో ప్లాన్ చేశారు.. ఈ పాన్‌ఇండియన్ మూవీ కోసం మేకర్స్ మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్‌ను ప్రాజెక్టులో పనిచేస్తున్నట్టు ప్రకటించారు.. రవి మ్యూజిక్ చిత్రాన్ని మరోస్థాయికి తీసుకెళ్తుందని, అతని మ్యూజిక్ సినిమా పోల్ అని ఎస్‌ఎన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బాలసుందరం, సహనిర్మాత సుమన్ ప్రసార బాగే ఉన్నారు. ఈపాన్ ఇండియా మూవీ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.



# సెన్సేషనల్ రికార్డు సొంతం



బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ హీరోగా దీపికా పడుకొనే హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం పఠాన్. .భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రంలో మరోబాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం ఇందులో విలన్‌పాత్రలో నటించారు. యష్ రాజ్ ఫిలింస్ అత్యంత భారీస్థాయిలో నిర్మించింది.. సిద్ధార్ధ ఆనంద్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. అందరిలో మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడిన ఈచిత్రం అత్యధికంగా 8వేల స్క్రీన్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానులకు చేరువైంది.. ఇక్కడ ఫస్ట్‌డే షో నుంచి సూపర్ డూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఈమూవీ ఈనెల 24 అర్ధరాత్రి 12.30కు స్పెషల్ షో అని కూడ అదనంగా ప్రదర్శించనున్నారు.. ఈ స్పెషల్ షోలను పఠాన్ బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది..

vaartha.com

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహూకరణ




**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంశా పత్రాలను చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర బహూకరించారు. తొలుత కమిషనర్ ఇన్‌ఛార్జి ఉలిసి శివకోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మెప్మా కార్యాలయం వద్ద సచివాలయ అడ్మిన్ ద్వారా చైర్మన్ రాఘవేంద్ర జాతీయ పతాకావిష్కరణ నిర్వర్తింపజేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పార్టీ కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజారోగ్యం-కార్మికుల సంక్షేమం పురపాలనలో రెండు కళ్ళు -మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రప్రజారోగ్యం-కార్మికుల సంక్షేమం పురపాలనలో రెండు కళ్ళుగా, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరింపజేయటం లక్ష్యంగా ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తోడ్పాటుతో కృషిచేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో లక్ష రూపాయల సాధారణ నిధుల వ్యయంతో ఏర్పాటుచేసిన రేడియం జాకెట్లును పారిశుద్ధ్య కార్మికులకు ఆయన పంపిణీచేశారు. అనంతరం ఊరచెర్వు ఆధునీకరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువును సుందరీకరించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేసి ప్రజలకు అందించేందుకు ప్రభుత్వవిప్ ఉదయభాను పట్టుదలతో కృషిచేస్తున్నారని రాఘవేంద్ర అన్నారు. కాగా చైర్మన్ పర్యటనలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, చిరంజీవి, వేముల విజయ్, కమిషనర్ ఇన్‌ఛార్జి శివకోటేశ్వరరావు, శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ దళాల్లో మళ్లీ హుషార్



**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సిఐఎస్ఎఫ్ దళాలు మళ్లీ హుషారయ్యాయి. ఇటీవల వరుసగా జరిగిన ఆత్మహత్యల సంఘటనలతో నిరుత్సాహానికి గురైన భద్రత దళాలు గురువారం జరిగిన 74 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఖ్య తక్కువే అయినప్పటికీ షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో మూడు బృందాలుగా వీరు చేసిన సైనిక విన్యాసం ఆకట్టుకుంది. సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ రేఖానంబియార్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌కు గౌరవ వందనం చేశారు. డైరెక్టర్‌తో పాటు ఆమె సైనిక వాహనంలో తిరిగారు. దీనికి తగ్గట్లే భారత ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్‌ను రేఖా నంబియార్‌కు ప్రకటించారు. సిఐఎస్ఎఫ్ దళాలలో ఉత్తమ సేవలు అందించిన పలువురికి భారత ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. ఇందులో భాగంగా ఎన్నో కీలక ప్రాంతాల్లో పనిచేసి ప్రస్తుతం షార్‌లో భద్రత బలగాలకు నాయకత్వం వహిస్తున్న రేఖా నంబియార్‌కు ఈ అవార్డు ప్రకటించడంతో సిఐఎస్ఎఫ్ దళాల్లోనూ ఉత్సాహం కనిపించింది. ఆమెతో పాటు ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ లక్ష్మీనరసింహస్వామి కూడా అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం నాటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా మారారు. పలువురు షార్ అధికారులు వీరిని అభినందించారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**బొమ్మనహాల్, జనవరి 26 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండల కేంద్రంలోని బొమ్మనహాల్‌లో నివాసం గల అశోక్ (26) ఢిల్లీలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం నిర్వహించే వారని సంక్రాంతి పండుగకు స్వగ్రామం బొమ్మనహాళ్‌కు వచ్చి వర్క్ ఫ్రం హోం నిర్వహించే వారు. కంపెనీ విధుల్లో పని ఒత్తిడి పెరిగి మనస్తాపానికి గురై గ్రామానికి సమీపంలోగల హెచ్‌ఎల్‌సి కాలువ రెగ్యులేటర్ వద్ద పొలంలో క్రిమి సంహారక మందు తాగి సెల్ఫీ తీసుకుని స్నేహితులకు వాట్సాప్ పంపించారని సమాచారం. వాట్సాప్ చూసుకున్న స్నేహితులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తమై బళ్లారి నిమ్స్‌కు తరలించారని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పై విషయమై ఏఎస్‌ఐ రమణాను కోరగా తండ్రి క్రిష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# దేశభక్తి త్యాగనిరతి ప్రతి ఒక్కరికి శిరోధార్యం కావాలి

## -టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు.

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** దేశంపట్ల భక్తి, త్యాగనిరతి ప్రతి ఒక్కరికి శిరోధార్యం కావాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని బంగారం కొట్ల కూడలి, అన్నక్యాంటీన్‌ల వద్ద గురువారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో రాజగోపాల్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మంగళవారం శోభాయమానంగా జరిగాయి. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ దేశభక్తి, సేవా నిరతి, త్యాగం, ధార్మిక గుణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వం దేశ అభ్యున్నతికి సోపానం అవుతాయన్నారు. త్యాగధనులు అందించిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగం అమలు ద్వారా పొందిన సార్వభౌమత్వాన్ని ప్రతి ఒక్క పౌరుడు కలిగివున్నాడన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, గల్లా సంధ్యారాణి, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, కర్ల జోజి, నంబూరి శ్రీను, గెల్లా వైకుంఠరావు, మారేపల్లి శౌరి, చిలుకూరి కార్తీక్, కటికల అనిల్‌కుమార్, కొర్రకూటి సైదులు, మాదినేని పవన్, మచ్చా వాసు తదితరులు పాల్గొన్నారు. బంగారం కొట్ల వద్ద జరిగిన వేడుకలో షరాబు వర్తక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అలరించిన శకటాలు

**సచివాలయం. జనవరి 26. ప్రభాతవార్త.** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ల సమక్షంలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి 13 అలంకృత శకటాలు తమ తమ శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాయి. ఉత్తమ శకటాల ఎంపికకై ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మునిసిపల్ శాఖ విశ్రాంత డిఈ జెట్టి రామకృష్ణ మోహన్‌రావు, ఆంధ్రా లయోలా కళాశాల అధ్యాపకులు డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గృహ నిర్మాణ శాఖ, డిజిటల్ విద్యాబోధన, గ్రామ, వార్డు సచివాలయాల శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి.

రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులను అభినందిస్తూ అవార్డులు అందజేశారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో జాయింట్ డైరెక్టర్‌లు పోతుల కిరణ్ కుమార్, శ్రీమతి టి.కస్తూరిబాయ్ మరియు సిబ్బంది పర్యవేక్షించారు.

# మళ్లీ అధికారమే లక్ష్యంగా తెలుగుదేశం దళపతి యువత ఆశాజ్యోతి నారా లోకేష్

## - కుప్పంలో నేడు సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం !!

**కుప్పం, జనవరి 26 ప్రభాతవార్త** తాత ఇచ్చిన స్ఫూర్తి.. తండ్రి నుంచి నేర్చుకున్న పట్టుదల.. నలభై ఏళ్ల చిన్న వయసులోనే రాష్ట్రంలో యువగళంపేరిట సుదీర్ఘ పాదయాత్రకు నేడు శ్రీకారం చుట్టబోతున్నారు తెలుగుదేశం దళపతి, యువత ఆశాజ్యోతి నారా లోకేష్. తెలుగుదేశం పార్టీని మరలా 2024లో అధికారంలో తేవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ యువసేనాని జనం మధ్యలోనే నేటినుంచి 400 రోజుల పాటు ఉంటూ 4వేల కిలోమీటర్ల మేర కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ సుదీర్ఘ పాదయాత్రను కొనసాగించబోతున్నారు. గతంలో రాష్ట్రంలో ఎవరు పాదయాత్రలు చేపట్టినా అనంతరం వారే అధికారంలో రావడం జరిగింది. ఈ నేపథ్యంలో యువనేత నారా లోకేష్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలని భావిస్తూ పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలో ఇదివరకే నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉన్నాయి. రోజుకు 10కిలోమీటర్ల మేర పాదయాత్రను నారా లోకేష్ నిర్వహించనున్నారు. తొలుత ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో పాదయాత్ర అనంతరం అనంతపురం జిల్లా చేరుకుంటారు. అనంతపురం నుంచి కర్నూలు, కడప, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, బాపట్ల, కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 125 నియోజకవర్గాల్లో నారా లోకేష్ పాదయాత్ర చేపట్టనున్నారు.

యువతే లక్ష్యంగా : రాష్ట్రంలో ఉన్న యువతను ఆకట్టుకునే దిశగా దీంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యేలా నారా లోకేష్ పాదయాత్రలో వ్యూహారచన చేసుకున్నారు. ప్రధానంగా యువతకు వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగాలు రాలేదని తెదేపా అధికారంలో వస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నారా లోకేష్ యువతకు భరోసా కల్పించనున్నారు. మరో పక్క రైతులు, సామాన్య జనంను సైతం కలసి ప్రభుత్వ వైఫల్యాలను వారికి వివరించి వారి అభిప్రాయాలు సైతం తెలుసుకోబోతున్నట్లు సమాచారం. కాగా గతంతో పోల్చితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో యువతకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సైతం యువతను ప్రోత్సహించాలని నిర్ణయించారు. వీరంతా నారా లోకేష్ దిశానిర్దేశంలో ఇప్పటికే పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. మరో పక్క పాదయాత్రలో తెలుగుయువత విభాగం, టిఎన్ఎస్ఎఫ్ విభాగాలు నారా లోకేష్ వెంట నడవనున్నాయి.

పార్టీస్థితిగతులపై సైతం దృష్టి : 13నెలలపాటు రాష్ట్రంలో చేపట్టనున్న యువగళం పాదయాత్రతో యువనేత నారా లోకేష్ తాను పర్యటించే నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై సైతం స్థానిక నేతలతో కలసి చర్చించనున్నారు. దీంతో పాటు పార్టీకి సంబంధించి కీలక దిశానిర్దేశాలు సైతం చేయనున్నారు. ఇప్పటికే పాదయాత్ర విజయవంతానికి అధినేత చంద్రబాబునాయుడు సూచనలు ఇచ్చిన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీటు ఆశిస్తున్న వారు యువనేత పాదయాత్రను విజయవంతం చేసే బాధ్యతలను తీసుకున్నారు.

# జగన్ ప్రభుత్వంపై జనం తిరగబడాలి

## హిందూపురం పర్యటనలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం, జనవరి 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలంతా ఏకమై తిరగబడాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం వివిధ కార్యక్రమాల్లో విస్తృతంగా బాలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో బాలయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా పనిచేసిన మహానేత తన తండ్రి ఎన్‌టి రామారావు ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసి ఎన్నో సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదన్నారు. ఈ రోజు సుదినం వసంతపంచమి మహాసరస్వతి కటాక్షం విద్యార్థులందరికి వుండాలన్నారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అన్నారు. అయితే మన రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడంలేదని జగన్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు కియా కార్ల పరిశ్రమ, అనేక ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో జాబ్స్ లేవు, నోటిఫికేషన్లు లేవు, పరిశ్రమలు లేవు, రతనాల రాయలసీమలో జనం వలసబాట పట్టారని ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎక్కడా అభివృద్ధి లేదని కనీసం గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ప్రభుత్వం వుందన్నారు. మరో కార్యక్రమంలో మాట్లాడుతూ నాకు 60 ఏళ్లు వచ్చాయని ఎవడైనా అంటే వాడికి దబిడిదిబిడే అని వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా సరస్వతి విద్యామందిరంలో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, కస్తూరిబా పాఠశాలల్లో కంప్యూటర్లు, డెస్క్‌టాప్‌లు, మహిళా ప్రభుత్వ కళాశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు, లేపాక్షి మండలం గలిబిపల్లిలో టిడిపి రాజ్యసభ సభ్యుని 30 లక్షల నిధులతో తారురోడ్డు నిర్మాణం పనులను బాలయ్య ప్రారంభించారు. అంతకుమునుపు టిడిపి నేత అంబికా లక్ష్మినారాయణ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే బాలయ్య సతీసమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు తారకరత్న కూడా హాజరయ్యారు. కాగా మధ్యాహ్నం నూతనంగా నిర్మించిన శ్రీఉమానర్మదేశ్వర ఆలయానికి వెళ్లి శివలింగ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం మెయిన్‌బజార్‌లో రోడ్‌షో ద్వారా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనంపై నిల్చుని ఇదేం ఖర్మ బ్రోచర్‌ను చేతబట్టుకుని ముందుకు వెళుతున్న సమయంలో రెండుమార్లు అదుపుతప్పి పడబోగా కార్యకర్తలు పట్టుకున్నారు. ఈ కార్య క్రమాల్లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, జెవి అనిల్‌కుమార్, నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, కొల్లకుంట అంజనప్ప, అశ్వర్థరెడ్డి, కౌన్సిలర్లు, కన్వీనర్లు, నాయకులు, ఎన్‌బికె ఫ్యాన్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన శాసన సభాపతి తమ్మినేని సీతారాం

**సచివాలయం, జనవరి26, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం వెలగపూడిలోని అసెంబ్లీ భవనం ముందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు అనేక అడ్డంకులు, అవరోధాలను అధిగమించి దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందంటే అందుకు కారణం రాజ్యాంగ స్ఫూర్తేనని పేర్కొన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతలను కాపాడేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పేదరికం పూర్తిగా పోవాలని పేదవాడు సహాయం కోసం చేయిచాపే పరిస్థితులు లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి బాలకృష్ణమాచార్యులు, రాజకుమార్, జయరాజు, జగన్‌మోహన్‌రావు తదిరత ఉప కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, చీఫ్ మార్షల్ సహా పలువురు ఎస్పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ఇవోకు ఉత్తమ ప్రతిభ పురస్కారం

## ఘనంగా శ్రీ పంచమి వేడుకలు

## గణతంత్ర దినోత్సవ సంబరాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆజాదీకా అమృత మహోత్సవాల్లో భాగంగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులకు రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలో భాగంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబను రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధికారిణి, మరికొంత మంది ఆలయ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తిస్తూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, డిప్యూటీ పోలీస్ కమీషనర్ విశాల్ గున్ని, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ ప్రశంసా పత్రాలు పొందినవారిలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ లింగం రమాదేవి, ఎఈవో ఎన్.రమేష్, బి.వెంకటరెడ్డి, అబ్జర్వేటర్స్ అమృతరావు, సీనియర్ అసిస్టెంట్ సతీష్, జూనియర్ అసిస్టెట్ భవ్య వున్నారు.

- శ్రీ పంచమి వేడుకలు : శ్రీ దుర్గమల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో గురువారం శ్రీ శుభకృతు నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదినం"శ్రీపంచమి" రోజున వైదిక మండలి అర్చకులు శ్రీ దుర్గమ్మవారిని మరియు ప్రధాన ఉత్సవ మూర్తిని శ్రీ లక్ష్మి గణపతి మందిరం వద్ద ఉత్సవమూర్తిని సరస్వతి దేవిగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అమ్మవారి ముఖ మండప ఉచిత దర్శనము కల్పించడంతో పాటు ఆలయ ఈవో స్వయముగా పాల్గొని విద్యార్థులకు ఒక కలము, అమ్మవారి ఫొటో, రక్షాకంకణం, కుంకుమ ప్రసాదం విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. - గణతంత్ర దినోత్సవ వేడుకలు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఓంకారం టర్నింగ్ వద్ద ఉదయం 7.30 గంటలకు జెండా వదన కార్యక్రమం నిర్వహించారు. ఈ జెండా వందన కార్యక్రమములో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ స్వయముగా పాల్గొని జెండా వందనం అనంతరం చిన్నారులకు దేవస్థాన సిబ్బందికి, భక్తులకు చాక్లెట్లు, లడ్డు ప్రసాదం పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు, వేద పండితులు, వేద విద్యార్థులు, ఆలయ ఈఈ'లు, అసిస్టెంట్ ఈవో'లు, పోలీసు సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో దేవునికి నైవేద్యం

## సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం

## గణతంత్ర దినోత్సవంలో టిటిడి ఇఓ ధర్మారెడ్డి



**తిరుపతి,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంగోఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, ఆ దిశగా పంటలు పండించే ఉత్పత్తుల కొనుగోలు చేయడానికి ప్రాధాన్యతనిస్తుందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఇప్పటికే ఏడుకొండల వెంకన్నకు పూర్తిగా ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతోనే దేవునికి నైవేద్యం తయారుచేసి నివేదిస్తున్నట్లు చెప్పారు. టిటిడిలో గతంలో లేని విధంగా పలు రకాల సంస్కరణలు అమలుచేసి సామాన్యభక్తులకు మరింత సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు అమలుచేసి 6.06లక్షలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించామన్నారు. ఇంకా టిటిడిలో పలు అభివృద్ధి పనులు, విద్య,వైద్యం ప్రాధాన్యతను వివరించారు. ఆగమపండితుల సలహాల మేరకు నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు టిటిడిపరిపాలన భవనంలో 74వ గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. భద్రత సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కబరచిని 32మంది ఉద్యోగులకు పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి ,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విశాఖ డెయిరీ చైర్మన్‌గా నియమితులైన ఆడారి ఆనంద్‌కుమార్

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త** విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో కీర్తిశేషులు స్వర్గయ ఆడారి తులసిరావు జనవరి 4వ స్వర్గీయులయ్యారు. ఆడారి తులసిరావు, విశాఖ డెయిరీ చైర్మన్‌గా గత 36 సంవత్సరాలుగా పనిచేసే 13 జిల్లాలలో గల 2 లక్షల పాడి రైతులకు వారి కుటుంబాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వారి హాయంలో విశాఖ డెయిరి ప్రస్తుతం 8.5 లక్షల పాడి రైతులకు వారి కుటుంబాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వారి హాయాంలో విశాఖ డెయిరీ ప్రస్తుతం 8.5 లక్షలు లీటర్ల పాల విక్రయాలు చేస్తూ, 1500 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది ఆయన చేసిన సేవలను, కృషిని స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. బోర్డు మీటింగ్‌లో సీనియర్ బోర్డు డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ విశాఖ డెయిరీ తదుపరి చైర్మన్‌గా ఆడారి ఆనంద్ కుమార్‌ను ప్రతిపాదించగా, కోళ్ల కాటమయ్య బోర్డు డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం నుంచి ఆమోదించారు. నూతనంగా నియమితులైనటువంటి ఆడారి ఆనంద్‌కుమార్ చైర్మన్ విశాఖ డెయిరీ వారికి మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి ఎస్‌వి రమణ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత శిఖరానికి తీసుకెళ్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మేలైన పశుజాతిని పశుదాణా, పశువైద్యాన్ని అందించి పాడి రైతుల వారి అభివృద్ధికి కృషి చేస్తామని పాడి రైతులకు ఆరోగ్య సంక్షేమ పథకాలు సేవలు అందిస్తూ విశాఖ డెయిరీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని, ఎప్పటిలాగే వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు, పాల పదార్థాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు ఆనంద్‌కుమార్‌కి బోర్డు డైరెక్టర్లు మేనేజింగ్ డైరెక్టర్ వారు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్లు మేనేజింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాతంత్ర భారతావనికి వందనం- రైల్వేలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, జనవరి 26 ప్రభాతవార్త** భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా అవతరించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో ఘనంగా జరియగాయి. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆర్‌పిఎఫ్, రైల్వే హై స్కూల్ విద్యార్థులు, భారత స్కౌట్స్ గైడ్స్ కార్యకర్తలు సమర్పించిన కవాతును, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వే సిబ్బందికి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అలాగే గుంతకల్లు రైల్వే డివిజన్ సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూ, ప్రయాణికుల భద్రత, లక్షణాలను దృష్టిలో ఉంచుకుని డివిజన్ అధికారులు, సీనియర్ సబార్డినేటర్లతో నిత్యం రైలు మార్గాలు, సిగ్నలింగ్, రోలింగ్ స్టాక్ వ్యవస్థలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, భద్రతా సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్‌ల మధ్య గుంతకల్లు రైల్వే డివిజన్ రూ.1,366 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే 43 శాతం అధికం అన్నారు. అదే విధంగా 8.777 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా 616.9 కోట్ల రూపాయలరెవెన్యూను సాధించామన్నారు. రేణిగుంట నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు దూద్‌దురంతో ప్రత్యేక రైలు నిర్వహించడం ద్వారా 4.72 కోట్ల లీటర్ల పాలను దేశ రాజధాని న్యూఢిల్లీకి సరఫరా చేశామని, 25.95 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాకలు చేర్చడం ద్వారా 650.9 కోట్ల రూపాల ఆధాయం లభించిందన్నారు. రైలు భద్రత పటిష్ట పరిచే చర్యల్లో భాగంగా 5లెవెల్ క్రాసింగ్ గేట్లను తొలగించి ఆర్‌యుబి, ఆర్‌ఓబిలను నిర్ణయించామన్నారు. గుత్తి-ధర్మవరంల మధ్య యుద్ద ప్రాతిపదికన జరుగుతున్న డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. ధర్మవరం-పాకాల సెక్షన్‌లో కలికిరి-తుమ్మనగుంటల మధ్య 59.6 కిలోమీటర్ల విద్యుదీకరణ ప్రాజెక్టు పనుల పూర్తి చేయడం ద్వారా గుంతకల్లు రైల్వే డివిజన్, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోనే విద్యుదీకరణ పూర్తి చేసి తొలి డివిజన్‌గా రికార్డు నమోదు చేసిందన్నారు. డివిజన్ పరిధిలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచే క్రమంలో వేగ పరిమితిని పెంపుదల చర్యల్లో భాగంగా స్వర్ణ చతుర్భుజి, స్వర్ణ వికర్ణీ, రైళ్ల రద్దీ అధికంగా ఉండే ప్రధాన మార్గం అయిన ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గంలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైలు తిరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రేణిగుట నుంచి ధర్మవరం వెళ్లే రైళ్లకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఇటీవల గుత్తిలో బైపాస్ రైల్వే లైనును ప్రారంభించామని, ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే స్టేషన్లలో మూడు ఎస్కులేటర్లను, రాయచూరులో రెండు లిఫ్ట్ సదుపాయాలను కల్పించామన్నారు.

# ఐసిసి టెస్ట్‌కెప్టెన్ ఆఫ్‌ది ఇయర్‌గా బెన్‌స్టోక్స్



**దుబాయి:** ఐసిసి టెస్ట్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2022 అవార్డును ఇంగ్లండ్ టెస్ట్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ గెలిచాడు. 2022లో బెన్‌స్టోక్స్ టెస్టుల్లో ఆల్‌రౌండర్ ప్రదర్శనతో సత్తాచాటాడు. గత ఏడాది 15 టెస్టులు ఆడిన స్టోక్స్ 36.25 సగటుతో 870 పరుగులుచేసాడు. అందులోరెండు సెంచరీలు,నాలుగు అర్థసెంచరీలున్నాయి. బంతితోనను సత్తాచాటిన స్టోక్స్ 26 వికెట్లుతీసాడు. ఫీల్డర్‌గా పదిక్యాచ్‌లు పట్టాడు. గత ఏడాది ఏప్రిల్‌లోజోరూట్‌నుంచి ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ పగ్గాలు అందుకున్న స్టోక్స్ సుదీర్ఘఫార్మట్‌పట్ల ఆలోచన ధోరణినే మార్చేశాడు. ఇప్పటివరకూ స్టోక్స్ 10 టెస్టుల్లో ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించగా తొమ్మిది మ్యాచ్‌ల్లో ఆజట్టు గెలుపొందింది. ఆతడి సారథ్యంలోనే ఇంగ్లండ్‌జట్టు తొలిసారిగా పాకిస్థాన్ గడ్డపై టెస్టుసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసింది. దీనితో ఐసిసి టెస్ట్‌టీమ్ ఆఫది ఇయర్‌కు సైతం ఆతడినే కెప్టెన్‌గా ఎంపికచేసారు. కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ నియామకానికిముందు ఇంగ్లండ్ చివరి 17 టెస్టుల్లోకేవలం ఒక్క టెస్ట్‌లోనే గెలిచింది. వరుసగా 4 టెస్ట్‌సిరీస్‌ల్లోను ఓటమి చవిచూసింది.



# ఓపెనర్లుగా మళ్లీ ఆ ఇద్దరే!

## నేటినుంచి కివీస్‌తో భారత్ టి20 సిరీస్

**ముంబయి:** కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా ఇపుడు టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. హార్ధిక్ పాండ్యా నేతృత్వంలోని యంగ్ ఇండియా న్యూజిలాండ్‌కు సవాల్ విసురుతోంది. ఈ సిరీస్‌కు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, షమీ, సిరాజ్ వంటి స్టార్లు అందుబాటులోలేరు. వారికి విశ్రాంతినిచ్చి యువకులను బిసిసిఐ ప్రోత్సహిస్తోంది. కివీస్‌తో టి20 సిరీస్‌కుముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బతగిలింది. యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. హైదరాబాద్, మహారాష్ట్ర జట్లమధ్య రంజీమ్యాచ్ సందర్భంగా ఆతని మణికట్టుకు గాయంతో వైదొలిగాడు. ఈ ఏడాది మొదట్లో లంకతో జరిగిన టి20 సిరీస్‌లో గిల్, ఇషాన్‌కిషన్‌లు ఇద్దరూ ఓపెనర్లుగా బరిలోకి వచ్చారు. మరోసారి ఈ ఇద్దరే టీమిండియా ఓపెనర్లుగా బరిలోకి వస్తారని అంచనా. వన్డేల్లో పరుగులవరద పారిస్తున్న గిల్‌ధనాధన్‌ఫార్మాట్‌లో మాత్రం తడబడుతున్నాడు. ఒకవేళ గిల్‌బదులు వేరే ప్రయత్నామ్నాయం వెదికితే పృథ్వీషా ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. లేందంటే బెంచ్‌కేపరిమితం అవుతాడు. మూడోస్థానంలో రాహుల్‌త్రిపాఠి ఆడనున్నాడు.

శ్రీలంకతో మూడో టి20లో త్రిపాఠి మెరుపులు మెరిపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆతనికి మరో అవకాశం ఇవ్వనున్నారు. నాలుగోస్థానంలో టి20 నెంబర్‌వన్ బ్యాటర్‌సూర్య బరిలోకి దిగుతున్నాడు. వన్డేల్లో తుస్సుమనిపిస్తున్న సూర్యకు టి20ల్లో తిరుగులేదు. తనకు ఇష్టమైన ఫార్మాట్‌లోమరోసారి చెలరేగాలని భావిస్తున్నాడు. ఆల్‌రౌండర్లుగా హార్ధిక్ పాండ్యా, దీపక్ హుడా బరిలోకి వస్తారు. శ్రీలంకతో సిరీస్‌లో ఈ ఇద్దరూ లోయర్ ఆర్డర్‌లో అదరగొట్టారు. హార్ధిక్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. కెప్టెన్‌గా ఆతనడిపై అదనపు బాధ్యతలు ఉన్న నేపథ్యంలో ఆటు బంతి ఇటు బ్యాట్‌తోరాణించాలి. ఇక దీపక్‌హుడా సైతం బ్యాట్, బాల్‌రెండింటా రాణించాలి. పృథ్వీషా జట్టులోకివస్తే మరో ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్ బెంచ్‌కే పరిమితం.లేదంటే ఛాన్స్ వస్తుంది. బౌలింగ్ విభాగంలో కుర్రాళ్లకు మరోసారి పరీక్ష. బుమ్రా, సిరీజ్, షమీ, బువీ వంటిసీనియర్లు లేకపోవడంతో అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, శివమ్ మావిలు పేస్‌బౌలింగ్ బాధ్యతలు మోస్తారు. ఈముగ్గురూ వికెట్లు తీస్తున్నా పరుగులు ఎక్కువ ఇస్తున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ తుదిజట్టులో చోటు దక్కించుకుంటాడు.కివీస్‌తో వన్డేల్లోకుల్దీప్ అదరగొట్టాడు. టీమిండియా తుదిజట్టులో ఇషాన్ కిషన్, గిల్/పృథ్వీషా, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, హార్ధిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, శివమ్‌మావి, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

# జడేజా కమింగ్ బ్యాక్!




**అహ్మదాబాద్:** మోకాలి గాయం కారణంగా ఆసియాకప్ మధ్యలోనే వైదొలిగిన భారత ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తిరిగిక్రికెట్‌లో ఆడుగుపెట్టాడు. రంజీట్రోఫీలో భాగంగాతమిళనాడుతో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర తరపున బరిలోకి దిగిన జడేజా సత్తాచాటాడు. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలోజరుగుతున్న మ్యాచ్‌లో 17.1 ఓవర్లలో 53 పరుగులిచ్చి ఏడువికెట్లుతీసాడు. దీనితో జడేజా ఈజ్‌బ్యాక్ అని అభిమానులు చెపుతున్నారు. సెప్టెంబరుతర్వాత తొలిసారి క్రికెట్‌లోకి వచ్చి, జడేజా తమిళనాడుతోజరుగుతున్న రంజీమ్యాచ్‌మొదటి ఇన్నింగ్స్‌లోపెద్ద ప్రభావం ఇవ్వలేదు. 24 ఓవర్లుబౌలింగ్‌చేసి 48 పరుగులిచ్చిన జడేజా ఒక్క వికెట్‌నే తీసాడు.

సౌరాష్ట్ర బౌలర్లలోయువరాజ్ సింహ్ దోదియా నాలుగువికెట్లు, ధర్మేంద్రసింహ్ జడేజా మూడు వికెట్లుతీస్తే చిరాగ్‌జానీ రెండు వికెట్లుతీసాడు. తమిళనాడు బ్యాటర్లలో ముగ్గురు అర్థసెంచరీలుచేయడంతో ఆజట్టు 324 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా సౌరాష్ట్ర 192 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్‌జానీ 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవగా నాలుగునెలల తర్వాత బ్యాట్‌పట్టిన జడేజా 15 పరుగులుమాత్రమేచేసి ఔట్ అయ్యాడు.

బౌలింగ్ బ్యాటింగ్‌లోను జడేజా విఫలం కావడంతో గవాస్కర్‌ట్రోఫీఆడటం కష్టమేనని అందరూ భావించారు. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా దుమ్ముదులిపాడు. ధర్మేంద్రసింహ్ జడేజాతో కలిసి తమిళనాడును 133 పరుగులకే కుప్పలకూల్చాడు. దీనితో బిసిసిఐని జడేజా మెప్పించాడనే చెప్పాలి. 266 పరుగుల లక్ష్యఛేదనలో జడేజా చెలరేగి తన జట్టును గెలిపిస్తే సౌరాష్ట్ర ఫ్యాన్స్‌తోపాటు టీమిండియా అభిమానులుకూడా ఫుల్‌ఖుషీ అవుతారనడంలో సందేహంలేదు.

# మణికట్టునొప్పితో కివీస్ టి20కి రుతురాజ్ ఔట్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు ఎంపికైన రుతురాజ్ సిరీస్ ప్రారంభానికి ముందే దూరం అవుతున్నాడు. మణికట్టునొప్పితో రుతురాజ్ ఔట్ అయినట్లు తేలింది. వన్డే సిరీస్‌కుముందు శ్రేయస్ అయ్యర్ గాయపడగా తాజాగా ఈజాబితాలో రుతురాజ్‌గైక్వాడ్ నిలిచాడు. కివీస్‌తో టి20కి ఎంపికైన రుతురాజ్ నొప్పికారణంగా వైదొలిగాడు. ఈ విషయం బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. శుక్రవారం రాంచీ వేదికగా న్యూజిలాండ్ భారత్‌మధ్య తొలి టి20 జరగనున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్ర హైదరాబాద్ జట్లమధ్య జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఆడిన తర్వాత తన మణికట్టు నొప్పిగా ఉన్న అంశాన్ని రుతురాజ్ బిసిసిఐ దృష్టికతెచ్చాడు. దీనితో ఆతడు బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహాబిలిటేషన్‌కు వెళ్లనున్నాడు. మణికట్టుసమస్య రుతురాజ్‌కు కొత్తేమీ కాదు. కుడిచేతి మణికట్టు సమస్యలతోనే గత ఏడాది శ్రీలంకతో టి20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. రుతురాజ్‌ఫిట్‌నెస్ కాపాడులేకపోతున్నాడని బిసిసిఐ అసంతృప్తితో ఉంది. కివీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 3/0 తేడాతో క్లీన్‌స్వీప్‌చేసిన భారత్‌ఐసిసి వన్డేర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరింది. కానీ వన్డేసిరీస్‌ప్రారంభానికిముందే శ్రేయస్ వెన్నుగాయంతో సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. గతసెప్టెంబరులో గాయపడిన ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ఇటీవలే కోలుకున్నాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్ర తరపున ఆడుతున్నాడు. ఫిబ్రవరి ఒకటిన జడేజా ఫిట్‌నెస్ రిపోర్టును ఎన్‌సిఎ బిసిసిఐకి నివేదిస్తుంది. వాటి ఆధారంగానే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆడించేవిషయమై బోర్డునిర్ణయిస్తుంది.

# ఐసిసి మెన్స్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా బాబర్‌ఆజమ్



**కరాచి:** పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ జాక్‌పాట్‌కొట్టాడు. ఐసిసి వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన బాబర్ ఐసిసి మెన్స్ క్రికెటర్ ఆఫది ఇయర్‌గాకూడా వచ్చాడు. 2022కిగాను సర్‌గ్యారీఫీల్డ్‌సోబర్స్ ట్రోఫీని సొంతంచేసుకున్నాడు. గత ఏడాది 44 మ్యాచ్‌లు ఆడిన బాబర్ 54.12సగటుతో2598 పరుగులు చేసాడు. 2022లో బాబర్ ఎనిమిది సెంచరీలు 15 అర్థశతకాలు చేయడం విశేషం. బాబర్ ఆజమ్ వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికకావడం వరుసగా ఇదిరెండోసారి కావడం విశేషం. ఇంతకుముందు విరాట్‌కోహ్లీమాత్రమే వరుసగా రెండేళ్లపాటు వన్డేక్రికెటర్‌ఆఫ్‌ది ఇయర్‌గా వచ్చాడు. గత ఏడాది అన్ని ఫార్మాట్లలోను కలిపి రెండువేలకుపైగా పరుగులుచేసిన ఏకైక ఆటగాడు బాబర్. చ2022లో 9 వన్డేలు ఆడిన బాబర్ 84.87 స్ట్రైక్‌రేట్‌తో 679 పరుగులుచేసాడు.

2021 జులైనుంచి ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో బాబర్ అగ్రస్థానంలోకొనసాగుతున్నాడు. ఇటీవలే పురుషుల వన్డేజట్టు 2022ను ప్రకటించిన ఐసిసి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా నియమించింది. టి20 ఫార్మాట్‌లో బాబర్ పాక్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడిన పాక్‌రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఆసియాకప్, టి20 వరల్డ్‌కప్‌ల్లోమాత్రం బాబర్ తన బ్యాట్‌సత్తా చూపించలేకపోయాడు.

# ఏప్రిల్ ఒకటిన ఐపిఎల్ షురూ!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభించేందుకు బిసిసిఐ షెడ్యూలుకు తుదిమెరుగులుపెడుతోంది. ఏప్రిల్ ఒకటవ తేదీ లీగ్‌ప్రారంభం అవుతుందన్న అంచనాలున్నాయి. అలాగేమే 28వతేదీ ఆదివారం ఫైనల్‌జరిగే ఛాన్స్ ఉందని చెపుతున్నారు. జూన్ 8న ఓవల్ వేదికగా వరల్డ్ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుండటంతో ఐపిఎల్ ఫైనల్ తేదీని బిసిసిఐ ఓవారంముందుకు జరిపింది. ఐపిఎల్‌ను 74 రోజులపాటునిర్వహించాలని బోర్డుభావించింది. కానీ మెగా లీగ్‌ప్రారంభానికి ముందు మార్చి 22వరకూ ఆస్ట్రేలియాతో నాలుగుటెస్టులుమూడు వన్డేలసిరీస్‌లో భారత్ తలపడుతుంది. దీనితో చివరకు 58 రోజులపాటు ఐపిఎల్‌నిర్వహించాలని బిసిసిఐభావిస్తోంది. ఫిబ్రవరి తొలివారంలో ఐపిఎల్ షెడ్యూలును బిసిసిఐ అధికారికంగాప్రకటించనుంది. ఐపిఎల్ షెడ్యూలుతుది దశచర్చలు కొనసాగుతున్నాయి. వచ్చేనెలతొలివారంలో విడుదలవుతుందని అంచనా. మహిళల ఐపిఎల్ జట్లను ఫైనలైజ్‌చేసాక ఐపిఎల్ కార్యవర్గం భేటీ అవుతుంది. ఈ భేటీలో ఐపిఎల్ షెడ్యూలు ఖరారుచేస్తారు. జూన్‌రెండో వారంలో డబ్ల్యుటిసి ఫైనల్ ఉండటంతో మేనెలాఖరులో ఐపిఎల్‌ను ముగించాలనుకుంటున్నామని లీగ్‌ను ఏప్రిల్‌ఒకటిన ప్రారంభించే యోచనలో ఉన్నట్లు బిసిసిఐ సీనియర్ అధికారి తెలిపారు.

# పట్టణ ప్రజల్లోనే ఎక్కువ టర్మ్ పాలసీలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** టర్మ్ ఇన్సూరెన్స్ విషయంలో మెట్రోలతో పోలిస్తే ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోని ప్రజలు వివేకాన్ని ప్రదర్శిస్తున్నారు. జైపూర్, పాట్నా, పుణె తదితర పట్టణాల్లో ఎక్కువ మంది ప్రజలు అచ్చమైన బీమా ఉత్పత్తిగా పరిగణించే టర్మ్ ప్లాన్లను తీసుకుంటున్నట్లు మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన 'ఇండియా ప్రొటెక్షన్ క్వొటెంట్ సర్వే'లో తెలిసింది. ఇక్కడ ఏజెంట్ల ద్వారా టర్మ్ ప్లాన్లను ఎక్కువ మంది తీసుకుంటుంటే, అదే సమయంలో ఆన్‌లైన్ ఛానళ్లపైనా గణనీయమైన సంఖ్యలో కొనుగోలు చేస్తున్నట్లు ఈ సర్వే నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా 25 పట్టణాల్లో 3,500 మంది ప్రజల అభిప్రాయాలను ఈ సర్వే కోసం పరిగణనలోకి తీసుకున్నారు. జీవిత బీమా ఉత్పత్తుల పట్ల



విజ్ఞానం పట్టణ ప్రజల్లో 2019లో 39గా ఉంటే, అది తాజా సర్వేలో 57కు పెరిగింది. జీవిత బీమా ఉత్పత్తులను కలిగి ఉన్న వారిలోనూ 8 శాతం వృద్ధి కనిపించింది. 73 శాతానికి చేరింది. టర్మ్ ఇన్సూరెన్స్ విలువను అర్థం చేసుకోవడం మొదలైందని, మరింత మందికి దీన్ని చేరువ చేసేందుకు జీవిత బీమా పరిశ్రమ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# నష్టాల కట్టడిపై రంగంలోకి అదానీ

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా రీసెర్చ్ సంస్థ హిండర్ బర్గ్ అదానీ గ్రూప్ కంపెనీలపై సంచలన రిపోర్ట్ విడుదల చేసిన విషయం విదితమే. ఇది భారత స్టాక్ మార్కెట్లో పెద్ద కుదుపుకు కారణమైంది. దీనివల్ల అదానీ గ్రూప్‌లోని 10కంపెనీలు దాదాపు 5.5 బిలియన్ డాలర్ల విలువను కోల్పోయాయి. తమను సంప్రది వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా అమెరికా సంస్థ రిపోర్టు విడుదల చేసిందని అదానీ గ్రూప్ వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేని



తప్పుడు ఆరోపణలను వక్రీకరిస్తూ, దురద్దేశంతో ఇచ్చిన రిపోర్టుగా కంపెనీదీనిని కొట్టిపాడేసింది. కంపెనీ తీసుకొస్తున్న రూ.20 వేల కోట్ల ఎఫ్‌పిఒను టార్గెట్ చేసి ఈ రిపోర్ట్ రిలీజ్ చేసినట్లు గ్రూప్ పేర్కొంది. అదానీ షేర్ల పతనం నుంచి హిండెన్‌బర్గ్ ప్రయోజనం పొందుతుందని అదానీ గ్రూప్ ఆరోపించింది. అందుకే ఈ రీసెర్చ్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ముందుకు సాగుతోంది. దేశీయ మార్కెట్లలో అస్థిరతను సృష్టించి షార్ట్ సెల్ చేయడం ద్వారా హిండెన్‌బర్గ్ లాభపడుతుందని అదానీ గ్రూప్ హెడ్-లీగల్ జతిన్ జలంధ్వాలా ఒకప్రకటనలో పేర్కొన్నారు. అందుకే దీనిపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నట్లు గ్రూప్ పేర్కొంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తన గేమ్ స్టార్ట్ చేసినట్లు కనిపిస్తోంది. సీజన్డ్ షార్ట్ సెల్లర్ భారత వ్యాపార దిగ్గజాల్లో ఒకటైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను టార్గెట్ చేసింది. దీనివల్ల మొదటిరోజు అంటే జనవరి 25న అదానీగ్రూప్ కంపెనీలు 1-8శాతం మధ్య నష్టపోయాయి. అమెరికా మార్కెట్లలో కూడా ఇలాంటివి చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఫోరెన్సిక్ షార్ట్ సెల్లర్లు అన్ని వేళలా సరైనవారు కాదు. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రూప్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఈ క్రమంలో మొత్తం గ్రూప్ కంపెనీలు దాదాపు రూ.97 వేల కోట్లు కోల్పోయాయి.

# వాణిజ్యం

## 4వేల ఐబిఎం ఉద్యోగులు ఇంటికి..

**వాషింగ్టన్, జనవరి 26:** పురాతన యుఎస్ టెక్ దిగ్గజం ఐబిఎం కంపెనీ వార్షిక నగదు లక్ష్యాలను చేరుకోవడంలో ఫెయిల్ అయింది. తాజాగా నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఫలితాలు తారుమారు కావడంతో ఐబిఎం కార్పొరేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన కంపెనీ 3,900 తొలగింపులను ప్రకటించింది. క్లయింట్-ఫేసింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నియామకానికి కట్టుబడి ఉన్నట్లు కంపెనీ



చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జేమ్స్ కవనాగ్ వెల్లడించారు. కంపెనీ ప్రకటన తర్వాత స్టాక్ కూడా దాదాపు రెండు శాతం మేర నష్టపోయింది. తొలగింపుల వల్ల జనవరి-మార్చి త్రైమాసికంలో సుమారు 300 మిలియన్ డాలర్ల అదనపు ఖర్చులు వస్తాయని కంపెనీ భావిస్తోంది. వాట్సన్ హెల్త్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కింద్రిల్ వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీ ఖర్చులను భారీగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బిగ్ టెక్ నుంచి వాల్‌స్ట్రీట్ బ్యాంకింగ్ మేజర్ల వరకు అమెరికా కంపెనీల రథసారధులు మాంద్యంలో మెరుగ్గా ముందుకు సాగాలని చూస్తున్నారు. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలపై మరింత జాగ్రత్తగా ఖర్చు చేయడం కూడా పెరిగింది. ఇలాంటి కారణాలతో టెక్ దిగ్గజం ఐబిఎం సాఫ్ట్‌వేర్, కన్సల్టింగ్ వ్యాపారంలో వృద్ధి నాలుగో త్రైమాసికంలో మందగించింది. అయితే క్లౌడ్ సర్వీసెస్ సెగ్మెంట్‌లో ఐబిఎం గతేడాది కంటే రెండు రెట్లు ఎక్కువ బిజినెస్ చేస్తోంది.

# ఎస్‌ఎపిలోనూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, జనవరి 26:** భారీ లేఆఫ్‌లతో ప్రపంచ వ్యాప్తంగా ఐటి ఉద్యోగులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ సహా ఎన్నో టెక్ దిగ్గజాలు భారీ సంఖ్యలో ఉద్యోగులను




తొలగించాయి. ఆర్థిక మాంద్యం ముందు కొస్తున్న తరుణంలో కఠిన నిర్ణయాలను అమలు చేస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో జర్మన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఎస్‌ఎపి కూడా చేరింది. ఈ యేడాది 3వేల వరకు ఉద్యోగులను తొలగించనున్నామని గురువారం ఆ సంస్థ ప్రకటించింది. కోర్ బిజినెస్ ఏరియాను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. ఎస్‌ఎపి తీసుకున్న ఈ నిర్ణయంతో కంపెనీలో పనిచేస్తున్న 2.5శాతం ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఎస్‌ఎపిలో ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# ఒకినావా రూ.220 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీలో ఉన్న ఒకినావా ఆటో టెక్ కొత్త మోడళ్ల, పవర్‌ట్రైన్ అభివృద్ధికి 220 కోట్ల రూపాయల పెట్టుబడి చేయనున్నట్లు ప్రక టించింది. ఇటలీలో నెల కొల్పిన పరిశోధన, అభివృద్ధి కేంద్రంలో నూతన మోడళ్లను రూపకల్పన చేయనున్నట్లు ప్రకటించింది. జెవి భాగస్వామి అయిన టాసిటాతో కలిసి ఈ ఆర్అండ్‌డి ఫెసిలిటీని కంపెనీ ఏర్పాటు చేసింది. ఇటలీ కేంద్రం నుంచి రూపుదిద్దుకున్న తొలి ఎలక్ట్రిక్ క్రూజర్ మోటార్ సైకిల్ ఈ యేడాదే భారత్‌లో అడుగుపెట్టనుంది. అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను భారత్‌కు తీసుకువచ్చేందుకే ఆర్అండ్‌డి సెంటర్ స్థాపించినట్లు తెలిపింది. గడచిన అయిదేళ్లలో 500 కోట్ల రూపాయల పెట్టుబడి చేసినట్లు ఒకినావా ఎండి జితేందర్ శర్మ వెల్లడించారు. తదుపరితరం పవర్‌ట్రైన్‌ను ఇటలీ కేంద్రంలో అభివృద్ధి చేస్తామన్నారు.



# అంచనాలను మించిన టెస్లా లాభం

**డెట్రాయిట్, జనవరి 26:** కార్ల తయారీ సంస్థ టెస్లా డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలంతో పోలిస్తే లాభాల్లో 59శాతం వృద్ధి నమోదైంది. ఇతర వాహన తయారీ కంపెనీలతో పోలిస్తే ఈ యేడాది టెస్లాకు సాఫ్ట్‌వేర్ సంబంధిత అదనపు ఆదాయాల కారణంగా భవిష్యత్తులో లాభాలు భారీగా ఉంటాయని అంచనా వేసింది. వార్షిక ప్రాతిపదికన డిసెంబరు త్రైమాసికంలో లాభాలు 59శాతం పెరిగి 3.69బిలియన్ డాలర్లకు చేరాయి. ఒక్కో షేరుపై 1.19 డాలర్ల లాభం వచ్చినట్లు కంపెనీ తెలిసింది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం 24.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. త్రైమాసిక ఫలితాలు అంచనాలను మించాయని వెల్లడించింది. కంపెనీ ఆటోమేటివ్ విభాగం స్థూల లాభాలు మాత్రం 30.6శాతం నుంచి 25.9 శాతానికి తగ్గినట్లు టెస్లా వెల్లడించింది. ప్లాంట్ల మూసివేత, విడిభాగాల సరఫరాలో సమస్యల వంటి సవాళ్లు ఎదురైన త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటిస్తున్నట్లు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. అతిపెద్ద మార్కెట్లయిన అమెరికా, చైనాలో టెస్లా కొన్ని మోడళ్ల ధరలను 20 శాతానికిపైగా తగ్గించింది. గిరాకీ తగ్గడం వల్లే ఈ నిర్ణయం తీసుకుందన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో త్రైమాసిక ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అంచనాలకు భిన్నంగా టెస్లా మెరుగైన




ఫలితాలను ప్రకటించడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చింది. గత త్రైమాసికంలో 4 లక్షల మంది వినియోగదారులకు పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందించామని టెస్లా పేర్కొంది. ఫలితంగా డిసెంబరు త్రైమాసికంలో 324మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ యేడాది 18లక్షల వాహనాలను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు ఆర్థిక అస్థిర పరిస్థితుల నేపథ్యంలో వ్యయ నియంత్రణ ప్రణాళికను మరింత వేగంగా అమలుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.